Pubilshed from Kadapa

PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కడప KADAPA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 223 Issue No : 223 | శనివారం Saturday | జూన్ 20, 2026 20 JUNE 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## నేడు పిఎం కిసాన్ 23వ విడత నిధులను చేయనున్న ప్రధాని

ప్రజాభూమి ప్రతినిధి, గాంధీనగర్ :
నేడు ప్రధాని మోడీ పిఎం కిసాన్ 23వ విడత నిధులను విడుదల చేయనున్నారు. ఈసారి ఎన్డిఎ తొలిసారి అధికారంలోకి వచ్చిన పశ్చిమ బెంగాల్ హుగ్లీ హుగ్లీ (తారకేశ్వర్) నుండి 'ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' యోజన పథకం యొక్క 23వ విడత నిధులను విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి దేశవ్యాప్తంగాఉన్న కోట్లాది మంది రైతులతో వర్చువల్ విధానంలో సంభాషించి, వారిని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. పిఎం కిసాన్ పథకం కింద మోడీ దేశవ్యాప్తంగా 9.44 కోట్లకు పైగా రైతు కుటుంబాలకు రూ. 18,880 కోట్ల కు పైగా నిధులను రేపు విడుదల చేయనున్నారు.

వివరాలు 2 లో



# ఆర్థిక నేరాల అడ్డుకట్టవేయండి..

## రుణాల మంజూరులో ఎంఎస్ఎంఈ రంగానికి ప్రాధాన్యత

- విద్యా రుణాలకు అదనంగా 4 శాతం వడ్డీ రాయితీకి నిర్ణయం
- 235వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- 2026-27 ఏపీ వార్షిక రుణ ప్రణాళిక విడుదల చేసిన ముఖ్యమంత్రి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: డిజిటల్ ఆర్థిక నేరాల నియంత్రణ దిశగా బ్యాంకులు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్యాంకర్లకు దిశానిర్దేశం చేశారు. డిజిటల్ అరెస్టులు, ఇతర సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఓ ప్రత్యేక ఎస్వోపీని రూపొందించాలని సూచించారు. సచివాలయంలో 235 రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో వివిధ రంగాలకు రూ. 8.10 లక్షల కోట్ల మేర రుణాలను మంజూరు చేయాలని నిర్ణయించారు. వ్యవసాయం సహా ప్రాధాన్యతా రంగాలకు రూ. 5.4 లక్షల కోట్లు, ఇతర రంగాలకు రూ. 2.70 లక్షల కోట్లను ఇవ్వాలని ప్రణాళిక చేశారు. ప్రత్యేకించి వ్యవసాయ రంగానికి రూ. 3.60 లక్షల కోట్లు, పంట రుణాల కింద రూ. 2 లక్షల కోట్లు ఇవ్వాలని బ్యాంకులు నిర్ణయించాయి. వ్యవసాయ యాంత్రీకరణ రూ. 10,693 కోట్ల మేర ఆర్థిక సహకారం అందించాలని రుణ ప్రణాళికలో పేర్కొన్నాయి. ఎంఎస్ఎంఈ రంగానికి రూ. 1.55 లక్షల కోట్లు, మైక్రో ఎంటర్ ప్రైజెస్ కోసం రూ. 70 వేల కోట్లు, గృహనిర్మాణానికి రూ. 11,500 కోట్లు, విద్యా రుణాలకు రూ. 2,500 కోట్లు కేటాయిస్తున్నట్టు రుణ ప్రణాళికలో వెల్లడించాయి. 2026-27 వార్షిక రుణ ప్రణాళికపై బ్యాంకర్లతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఈ రంగానికి బ్యాంకులు విరివిగా రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించాలి. కేంద్రం కూడా ఆటోపైలట్ మోడ్ లో రుణాలు ఇవ్వాలని చెబుతోంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లు, ఆవిష్కరణలు వస్తున్నాయి. అర్హులైన వారికి రుణాలు ఇవ్వటంలో బ్యాంకులు ముందుకు రావాలి. దేశానికి ప్రత్యేక యూనికార్న్ సంస్థలు

2 పేజీలో..



## మెకెదాటు డ్యామ్ నిర్మాణం కుదరదు

### కావేరి డెల్టా రైతులకు తీరని నష్టం

- కర్నాటక తీరుకు నిరసనగా తమిళ అసెంబ్లీలో తీర్మానం

చెన్నై : కర్ణాటక ప్రభుత్వం కావేరీ నదిపై మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణానికి చేస్తున్న ప్రయత్నాలను తమిళనాడు ప్రభుత్వం వ్యతిరేకించింది. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. డ్యామ్ నిర్మాణంతో కావేరి డెల్టా రైతులకు తీవ్రనష్టం కలుగుతుందని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తోంది. గత నెలలో తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన సందర్భంగా మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణాన్ని అడ్డుకోవాలని వినతి పత్రం సమర్పించారు. కావేరి నిర్వాహక మండలిలో సభ్యులుగా ఉన్న రాష్ట్రాల ఆమోదం లేకుండా మేకెదాటు ప్రాజెక్టును చేపట్టడానికి వీలులేదని, ఈ విషయమై కేంద్ర జలశక్తి శాఖకు, కేంద్ర నీటి వనరులకు శాఖకు ఆదేశాలివ్వాలని మోదీని కోరారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య వివాదానికి దారి తీసిన మేకెదాటు ప్రాజెక్ట్‌పై తమిళనాడు అసెంబ్లీలో కీలక తీర్మానం జరిగింది.

- మిగతా 2లో..

## శాంతి ఒప్పందం కుదిరే వేళ..

### లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులు

- 16 మంది మృతి



జెరూసలెం : గత కొన్ని నెలులుగా జరుగుతున్న యుద్ధం నేటి(జూన్ 19)తో ముగియనుంది. యుద్ధానికి ముగింపు పలుకుతూ అమెరికా-ఇరాన్‌లు నేడు స్విట్జర్లాండ్‌లో శాంతి ఒప్పందంపై సంతకం చేయనున్నాయి. ఈ ఒప్పందంలో ఇజ్రాయిల్ లెబనాన్‌పై దాడులు ఆపాలని కూడా ఇరాన్ ప్రతిపాదించింది. దానికి అమెరికా కూడా ఒప్పుకున్నట్లు వార్తలొచ్చాయి.ఈ నేపథ్యంలో ఎంతో కీలకమైన ఈ శాంతి ఒప్పందం కుదిరే తరుణంలో ఇజ్రాయిల్ పక్కా ప్రణాళికతో లెబనాన్‌పై దాడులకు తెగబడింది. గురువారం అర్ధరాత్రి దక్షిణ లెబనాన్‌పై వైమానిక దాడి, ఫిరంగులతో దాడులకు పాల్పడినట్లు శుక్రవారం ఇజ్రాయిల్ సైన్యం వెల్లడించింది. ఈ దాడుల్లో 16 మంది మృతి చెందారు. పలువురు గాయాలపాలయ్యారు అని లెబనాన్ జాతీయ వార్తా సంస్థ (ఎన్ఎన్ఎ) పేర్కొంది.



## కారులోయలో పడి దగ్ధమై ఐదుగురు మృతి

చంపావత్ : ఉత్తరాఖండ్ చంపావత్ లో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు లోయలో పడి మంటలు చెలరేగి.. పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఐదుగురు మృతి చెందారు. మరో ముగ్గురికి గాయాల య్యాయి. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే..

2 పేజీలో..




## నల్లగొండ జిల్లాలో ఘోర ప్రమాదం

పరసస్రం ఢీకొన్న రెండు కార్లు..ముగ్గురు మృతి

మృతుల్లో తండ్రీ కొడుకులు

ప్రజాభూమి ప్రతినిధి, నల్లగొం డ : నల్లగొండ జిల్లాలోని పెద్ద వూర మండలం రామన్నగూడెం వద్ద శు క్రవారం జరిగిన రోడ్డు ప్రమాదం లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు.

2 పేజీలో..

## బలమైన రాష్ట్రాలే బలమైన దేశాన్ని నిర్మిస్తాయి.. మాకు ఇగోలు లేవు

- కోల్‌కతాలో నారా లోకేశ్
- కోల్‌కతాలో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సదస్సులో లోకేశ్ కీలక ప్రసంగం
- స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ అనే మూడు సూత్రాలతో ఏపీ ముందుకు వెళ్తోందని వెల్లడి
- రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పెట్టుబడిదారులకు ఆహ్వానం
- సంస్కరణల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముందంజలో ఉందని వివరణ



కోల్‌కతా : బలమైన రాష్ట్రాలే బలమైన దేశాన్ని నిర్మించగలవని, రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు.

2 పేజీలో..

## అన్నదాతల ఖాతాల్లోకి సుఖీభవ నిధులు

- 2026-27 ఆర్థిక సంవత్సరంలో తొలివిడత నిధులు జమ చేయనున్న ప్రభుత్వం
- అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ ద్వారా ఈ ఏడాది తొలి విడతగా రూ.3,125 కోట్ల పంపిణీ
- 46.85 లక్షల రైతు కుటుంబాలకు కలగనున్న లబ్ది
- చిలకలూరిపేట నియోజకవర్గం లింగంగుంట్ల నుంచి నిధులు విడుదల చేయనున్న సీఎం



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్ పథకం కింద 2026--27 సంవత్సరానికి సంబంధించిన తొలివిడత సాయాన్ని ప్రభుత్వం శనివారం విడుదల చేయనుంది. రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామం నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. వీరిలో 45,69,817 మంది భూ యజమాని రైతులు కాగా, 1,16,021 మంది అటవీ హక్కుల చట్టం కింద సాగు చేస్తోన్న =శీఖీ= రైతు కుటుంబాలు ఉన్నాయి.

2 పేజీలో..

## జాయింట్ డైరెక్టర్‌గా ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్ బాధ్యతల స్వీకరణ





ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: సమాచార పౌర సంబంధాల శాఖ విజయవాడ కమిషనరేట్ లో శుక్రవారం ఉదయం జాయింట్ డైరెక్టర్ గా ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వెలగపూడి సచివాలయంలో సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ను మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అం దజేశారు. ఈ సందర్భంగా సంచాల కులు కె.ఎస్. విశ్వనాథన్ ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, నూతన బాధ్య తలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ సమాచార పౌర సం బంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, సంచాలకులు కె.ఎస్. విశ్వనా థన్ మార్గనిర్దేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి,

2 పేజీలో..



## పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

- నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు
- తెలంగాణలో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు
- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి
- విద్యార్థులకు యంగ్ ఇండియా స్కూల్ కిట్స్ అందచేత
- విద్యామంత్రిగా తానే నిరంతర పర్యవేక్షణ
- సఎల్బీ స్టేడియం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

- మిగతా 2లో..

## సాయికృష్ణ, క్రాంతికుమార్ మరణాలపై సీబీఐ విచారణ జరపాలి



### మాజీ మంత్రి అంబటి రాంబాబు డిమాండ్

- సాయికృష్ణ ఇంటికి జగన్ వెళ్లేంత వరకు ప్రభుత్వం ఎందుకు స్పందించలేదన్న అంబటి
- జగన్ వెళితే తప్ప సీఐ మీద కేసు నమోదు చేయరా అని ప్రశ్న
- మరణాల వెనుక సీఐతో పాటు ఉన్నతాధికారుల హస్తం ఉందని ఆరోపణ

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన విజయవాడ సాయికృష్ణ మిస్సింగ్ వ్యవహారం, అలాగే క్రాంతికుమార్ అనుమానాస్పద మృతి కేసులపై సీబీఐ చేత సమగ్ర విచారణ జరిపించాలని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో సాగుతున్న పోలీసుల దుర్మార్గాలపై తమ పోరాటం ఆగే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సాయికృష్ణ ఇంటికి వైసీపీ అధినేత జగన్ వెళ్లి పరామర్శించే వరకు ఈ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ఆయన నిలదీశారు."గత నెల 28వ తేదీనే అడ్వకేట్ కనకదుర్గ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు.

- మిగతా 2లో..

# ఆర్థిక నేరాల అడ్డుకట్టవేయండి..

అవసరం అవుతాయి. వయబిలిటీ- సస్టెయినబిలిటీ అనేది వ్యాపార సంస్థలకు అత్యంత కీలకం. బ్యాంకులకు పూర్తి సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రుణ వితరణ, ఎన్పీఏలపై బ్యాంకర్లు- అధికారులతో ఓ కమిటీ ఏర్పాటు చేయాలి. కేంద్ర ప్రాయోజిత పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటాం. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున వ్యాపార వేత్తలను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అక్వా రంగానికి కూడా బ్యాంకులు ప్రోత్సాహకం ఇవ్వాలి. వీటి ద్వారా సంపద సృష్టించేందుకు అస్కారం ఉంటుంది. సబ్సీడీపై 200 మెకనైజ్డ్ బోట్ల కొనుగోలుకు సంబంధించి కూడా బ్యాంకులకు ప్రతిపాదనలు ఇచ్చాం. డిజిటల్ ఆర్థిక నేరాల్లో బాధితులు సొమ్ము కోల్పోకుండా బ్యాంకులు తక్షణం స్పందించాలి. నేరస్తులను పట్టుకోవటం ఆలస్యం అవుతోంది. బ్యాంకులు సెంట్రల్ ట్రాన్సాక్షన్ మోనిటరింగ్ సెల్స్‌ను ఏర్పాటు చేసి ఫైనాన్షియల్ ఫ్రాడ్స్‌ను నియంత్రించాలి. డిజిటల్ అరెస్టు పేరిట చదువుకున్నవారు కూడా పెద్ద మొత్తంలో నగదు కోల్పోతున్నారు. ఏపీలో గడచిన మూడు నెలల్లో పెద్ద ఎత్తున ప్రజలు ఈ డిజిటల్ ఫ్రాడ్ లో నగదు కోల్పోయారు. ఈ నేరాలను విశ్లేషించి తగిన ఎస్వోపీని చేపట్టాలి. ఈ నేరాలపై ప్రజలను చైతన్య పరిచేలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాలి. "అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**విద్యా రుణాల వడ్డీపై 4 శాతం అదనంగా రాయితీ**

"విద్య రుణాలపై వడ్డీలో 4 శాతం రాయితీ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పీఎం విద్యానిధి స్కీమ్ కు అనుబంధంగా ఈ కార్యక్రమం చేపట్టాలని ఆలోచన చేస్తున్నాం. దేశ, విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులకు వెసులుబాటు కల్పించేలా ఈ నిర్ణయం తీసుకున్నాం. పునరుత్పాదక ఇంధనానికి కూడా రుణ మంజూరీ బాగా పెంచాల్సిన అవసరం ఉంది. పీఎం సూర్యఘర్ కింద 10 లక్షల కుటుంబాలకు పథకాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పీఎం విశ్వకర్మ లాంటి కేంద్ర పథకాలకు బ్యాంకులు పూర్తిగా సహకారాన్ని అందించాలి. బ్యాంకర్లు- ప్రభుత్వ విభాగాల మధ్య మెరుగైన సమన్వయం ఉండాలి. ప్రైవేటు బ్యాంకులు కూడా స్టాండప్ ఇండియా లాంటి పథకాలను అమలు చేసేలా లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయాలి. బ్యాంకులు సామాజిక బాధ్యతగా లబ్దిదారులను ఆదుకోవాల్సిందే. డైరీ, ఆక్వా కల్చర్, కోల్డ్ చైన్ లాంటి వివిధ రంగాలు వృద్ధి చెందేలా రాష్ట్ర స్థూల ఉత్పత్తి సాధనలో బ్యాంకర్లు సహకారం అందించాలి. జిల్లా కలెక్టర్లు కూడా స్థానిక అవకాశాలను లబ్దిదారులు అందిపుచ్చుకునేలా బ్యాంకర్లతో మాట్లాడాలి. ఎస్సీ,ఎస్టీ, బీసీ లాంటి వెనుకబడిన వర్గాల లబ్దిదారులకు పూర్తి ఆర్థిక చేయూత ఇవ్వాలి. బ్యాంకులకు లాభాపేక్ష మాత్రమే కాదు సామాజిక బాధ్యత, సమాజం పట్ల కమిట్‌మెంట్ ఉండాలి. హౌసింగ్ లబ్దిదారులకు కూడా రుణాలు మంజూరులో జాప్యం చేయవద్దు." అని సీఎం స్పష్టం చేశారు.

**అమరావతి బ్యాంక్ స్ట్రీట్ లో ఐకానిక్ బ్యాంకు భవనాలు**

"అమరావతి రాజధానిలో భూములు తీసుకున్న బ్యాంకులు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో ఉన్న బ్యాంక్స్ స్ట్రీట్ లో త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలి. ప్రతీ బ్యాంకూ తమకు ఓ ఐకానిక్ భవనం ఉండేలా చూసుకోవాలి. రిజర్వు బ్యాంక్ కూడా ఏపీలో తమ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలి. ఎంఎస్ఎంఈలకు రుణ సహకారం అందిస్తే పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు బాగా పెరుగుతాయి. మహిళలు, యువతకు డైరీ, అక్వా రంగాల్లో సంపదకు ఆస్కారం ఉంటుంది. ఈ ఏడాది 15 శాతం వృద్ధిరేటు సాధించేలా ప్రయత్నాలు చేస్తున్నాం. దానికి అనుగుణంగా ఆయా రంగాలకు బ్యాంకులు ఆర్థిక ఊతం ఇవ్వాలి." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమావేశంలో యూనియన్ బ్యాంకు సీఎండీ, సీఈఓ ఆశీష్ పాండేతో కలిసి 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఏపీ వార్షిక రుణ ప్రణాళికలను ముఖ్యమంత్రి విడుదల చేశారు. ఈ సమావేశానికి సీఎస్ సాయి ప్రసాద్, కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ డైరెక్టర్ నీలమ్ అగ్రవాల్, ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ ఏఓ బషీర్, నాబార్డు జీఎం కేవీఎస్ ప్రసాద్, నేషనల్ ఎస్టీ కమిషన్ సునీల్ కుమార్ బాబుతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## సంపాదకీయం

### సమగ్ర పంటల విధానమే మేలు !

దేశంలో పంటల విధానంపై సమగ్రత లోపించింది. రైతులు తమకు తోచిన పంటలు వేస్తున్నారు. ధరల కోసం దేబిరిస్తున్నారు. ప్రభుత్వాలు వీలైనంత మేరకు కొంటున్నాయి. వీలుకాకపోతే చేతుతెత్తేస్తున్నాయి.

ముఖ్యంగా వరి, జొన్న, మక్కజొన్నలనే పండించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికే దేశంలో ధాన్యం బాగా పోగయ్యింది. డిమాండ్ ఉన్న పంటలు వేయడం, సేంద్రియం వైపు మళ్లడంలో రైతులు ఇప్పటికీ వెనకడుగు వేస్తున్నారు. దీంతో సంప్రదాయ వరి పండిస్తూ చేతులు కాల్చుకుంటున్నారు. ఈ విధానం ముందుగా పోవాలి. ప్రభుత్వాలు కూడా రైతులను చైతన్యం చేయడం లేదా, ఫలానా పంటలు వేయండి అని చెప్పడం లేదు. తెలంగాణ రైతుల పరిస్థితి తీసుకుంటే ఇదే అర్థం అవుతోంది. సన్నాలు పండించిన వారికి గిట్టుబాటు ధరలు వస్తున్నాయి. మద్దతు ధరలను మించి కొంటున్నారు. తాజాగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మార్కెట్ యార్డులో సన్న వడ్లకు డిమాండ్ పెరిగింది. వరుసగా రెండ్రోజుల నుంచి 3వేలకు పైగానే మద్దతు ధరలు దక్కుతున్నాయి. ప్రభుత్వం కూడా సన్నాలు పండించాలని, ఏడు రకాలను తాజాగా గుర్తించింది. కానీ మండలాల వారిగా రైతులతో మాట్లాడి వారిని ఒప్పించి, రైతుల పంటల విధానంలో మార్పులు తీసుకుని రావాల్సి ఉంది. ఇవన్నీ ఒక ఎత్తయితే కేంద్రం కూడా ధాన్యం మొత్తాన్ని కొనడానికి ముందుకు రావడం లేదు. టార్గెట్లు విధించి, ఆమేరకు ధాన్యం సేకరణకు రాష్ట్ర ప్రభుత్వాలకు చెబుతోంది. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగా ఇలాగే జరిగింది. ఢిల్లీలో కూడా బిఆర్ఎస్ అధినేత, ఆనాటి సిఎం కెసిఆర్ ధర్నాకు దిగారు. అయినా నేటికీ మార్పు రాలేదు. అందువల్ల రాష్ట్రాలు తమకుతాముగా సమగ్ర పంటల విధానం అమలు చేయాలి. కేవలం ఉచిత విద్యుత్, రైతుభరోసా డబ్బులు వేస్తే సరిపోదు. ఏ పంటలు వేయాలో, వాటికి మార్కెటింగ్ ఎలా ఉంటుందో తెలియచేయాలి. ప్రభుత్వాల జోక్యం లేకుండానే రైతులు పంటలు అమ్ముకునే పరిస్థితిని తీసుకుని రావాలి.ఇక విషయానికి వస్తే ఖరీఫ్ ముంచుకొస్తున్న వేళ రబీ పంటల కొనుగోళ్లు ఇంకా సాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో పంటల కొనుగోళ్లపై కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసింది. రైతులు పండించిన చివరి గింజ వరకు కొంటామంటూ చెబుతూ వచ్చిన మంత్రులు, ఇప్పుడు ఊహించని రీతిలో ప్రకటన చేశారు. ధాన్యం, మక్కజొన్న, జొన్న, కందులు, పెసర్లు.. ఇలా పంట ఏదైనా సరే ఇక రాష్ట్ర ప్రభుత్వం తరపున పంటలు కొనుగోలు చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. కేంద్ర ప్రభుత్వం ఎంత కొనాలని చెబితే అంతే కొంటామని, అంతకుమించి గింజ కూడా ఎక్కువ కొనేది లేదని స్పష్టంచేసింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఇన్‌ఫార్మల్ క్యాబినెట్ సమావేశంలో పంటల కొనుగోళ్లపై సంచలన నిర్ణయం తీసుకున్నది. ధాన్యం, మక్కలు, జొన్నలు, కందులు, పెసర్లు ఇలా పంటల కొనుగోళ్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపైకి నెట్టేసింది. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ఏ పంటనైనా సరే కేంద్రం నిర్దేశించిన కోటా మేరకే కొనుగోలు చేస్తామని మంత్రి ఉత్తమ్ మీడియాకు చెప్పారు. పంటలకు మద్దతు ధరను కేంద్రమే నిర్ణయిస్తుంది కాబట్టి.. పంటల కొనుగోలు బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. మంత్రి వ్యాఖ్యల నేపథ్యంలో ఇకపై రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయబోదనేది సుస్పష్టం. కేంద్రం కొనుగోలు చేస్తామని చెప్పిన పంటలను,

కేంద్రం ఇచ్చిన కోటా మేరకే ఇక్కడ కేంద్రం ఇచ్చిన డబ్బులతో రైతుల నుంచి సేకరించి కేంద్రానికి అందిస్తుంది. అంతేగానీ ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కోటాకు మించి పంటలు ఉత్పత్తి అయితే ఆ పంటలను రాష్ట్ర ప్రభుత్వం తన సొంత నిధులతో కొనుగోలు చేయబోదు. పంటల కొనుగోళ్లలో కేంద్రం కోటా పూర్తికాగానే ఆ కేంద్రాలను మూసివేస్తుంది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంతో పాటు ఇతర పంటలు ఉన్నా ఇక నుంచి ప్రభుత్వం పట్టించుకోదు. మొత్తంగా ఇదే విషయం అర్థం అవుతోంది. ఇలాంటి సమయంలో ఏం చేయాలన్నది కూడా ప్రభుత్వం ప్రకటించాలి. ఎంతమేరకు వరి వేయాలో, అదికూడా ఏ రకం వేయాలో రైతులకు చెప్పాలి. ఏయే జిల్లాల్లో వరి వేయాలో, వేయకూడదో కూడా నిర్ణయించాలి. నిజానికి ధాన్యం సేకరణ బాధ్యత కేంద్రానిదే. కేంద్రం ఆదేశాల మేరకే రాష్ట్రాలు ధాన్యం సేకరణ చేసి, ఎఫ్‌సిఐకి అప్పగిస్తుంది. ఈ క్రమంలో ఃరాష్ట్రంలోని వివిధ పంటలను కేంద్ర ప్రభుత్వం కొంత మేరకే కొనుగోలు చేస్తుంది. ఉత్పత్తి అయిన ధాన్యంలో మూడో వంతు మాత్రమే కొంటుంది. ఇక పెసర్లు, కందులు, జొన్నలు, సన్‌ఫ్లవర్, సోయాబీన్ వంటి పంటలను మొత్తం ఉత్పత్తిలో 25శాతం మాత్రమే కొనుగోలు చేస్తుంది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వానికి అవసరముండి, పంట ఎక్కువగా ఉంటే మరో 5-10శాతం వరకు కొనుగోలుకు అనుమతి ఇస్తుంది. ఒత్తిడి తెచ్చినర రాష్ట్రాలకే ఈ వెసులుబాటు ఉంటుంది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం.. మక్కలను మాత్రం అసలే కొనుగోలు చేయదు. ఎంత ఉత్పత్తి అయినా సరే ఒక్క గింజ కూడా కొనుగోలు చేయదు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం తన కోటా కింద కొనుగోలు చేయగా మిగిలిన పంటలను కొనుగోలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. కేంద్రం తన కోటా మేరకు కొనుగోలు చేసిన తర్వాత మిగిలిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు నిరాకరిస్తే రైతులు ఏం కావాలన్నది ఆలోచన చేయాలి. అందువల్ల పంటల విధానం అమల్లోకి రావాలి. ఏయే పంటలు వేయాలో, ఎంత విస్తీర్ణంలో వేయాలో ప్రభుత్వం నిర్ణయించాలి. అందుకు తగ్గట్లుగా ఎరువుల,విత్తనాలు సరఫరాచేసి, ఆయా పంటలనే ప్రోత్సహించడం ద్వారా సంక్షోభాన్ని అధిగమించవచ్చు.

# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ :

దేశ బవిష్యత్ పాఠశాలల్లోనే ఉందని గ్రహించి, అందుకు అనుగుణంగా తెలంగాణ విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నామని అన్నారు. పేదలు ఆత్మన్యూన తకు లోనుకకాకుండా వారి పిల్లలకు కూడా ప్రైవేట్ తరహా విద్యను అందిస్తున్నామని అన్నారు. అందుకోసం విద్యార్థులు ఆత్మగౌరవంతో పాఠశాలకు వెళ్లేందుకు ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. అందుకోసం విద్యాశాఖను తానే స్వయంగా నిర్వహిస్తున్నానని చెప్పారు. నగరంలోని ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీని గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం ప్రారంభించారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు 22 వస్తువులతో కిట్లు అందించారు. వసతి గృహ విద్యార్థులకు 10, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ భాషా ప్రయుక్తరాష్ట్రంగానో, పాలనా సౌలభ్యం కోసమో ఏర్పడింది కాదని ఈసందర్భంగా అన్నారు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, విద్యార్థుల ఆత్మబలిదానాలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది. తెలంగాణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, ఉపాధి కోసం ఎంతోమంది త్యాగాలు చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉంది.. వాటిని పునరుద్ధరించాలన్నదే తన సంకల్పమని అన్నారు. విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారు. గత పాలకుల అరాచకంతో రాష్ట్రానికి పదేళ్ల నష్టం జరిగింది. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపొందించి ప్రక్షాళన చేపట్టాం అని వివరించారు. విధ్వంసమైన విద్యాశాఖను వికాసం వైపు నడిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం బడ్జెట్‌లో 8.5 శాతం నిధులు కేటాయించాం. వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం రూ.26,600 కోట్లు ఖర్చు చేస్తున్నాం. వీటిని భావితరాల భవిష్యత్తును నిర్ణయించే పెట్టుబడులుగా భావిస్తున్నాం. ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇలా బోర్డు పెట్టే పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. ఉద్యోగులకు జీతాల మాదిరిగానే ప్రతినెలా ఒకటో తేదీన విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో హాస్టల్ విద్యార్థులకు ఈ ఛార్జీలు పెంచలేదని, తాము అధికారంలోకి వచ్చాక పెంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్‌తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# బలమైన రాష్ట్రాలే బలమైన దేశాన్ని నిర్మిస్తాయి..మాకు ఇగోలు లేవు

స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ అనే మూడు ప్రధాన సూత్రాలను ప్రత్యేకతలుగా చేసుకుని ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోందని, ఈ అభివృద్ధి ప్రయాణంలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

కోల్‌కతాలోని ఐటీసీ సోనార్ హోటల్‌లో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) నిర్వహించిన ప్లీనరీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 'ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలు' అనే అంశంపై జరిగిన ఈ సదస్సులో లోకేశ్ తన ప్రసంగంతో పెట్టుబడిదారులను ఆకట్టుకున్నారు.

**బెంగాల్ స్ఫూర్తి.. రాష్ట్రాల మధ్య పోటీ అవసరం :** ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "ఈ రోజు బెంగాల్ ఏది ఆలోచిస్తుందో, రేపు భారత్ అదే ఆలోచిస్తుందని చిన్నప్పటి నుంచి వింటూ పెరిగాను. భారతదేశ మేధో, సాంస్కృతిక, ఆర్థిక ప్రయాణానికి కోల్‌కతాయే రాజధానిగా నేను భావిస్తాను. బలమైన బెంగాల్ అంటే బలమైన భారతదేశం అని నేను గట్టిగా నమ్ముతున్నాను" అని అన్నారు.

అంతకుముందు రోజు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రితో సమావేశమైన విషయాన్ని గుర్తుచేసుకుంటూ, అభివృద్ధి పట్ల ఆమె అంకితభావం తనకు స్ఫూర్తినిచ్చిందన్నారు. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉంటేనే దేశం పురోగమిస్తుందని, అదే సమయంలో రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుని తమ బలాలను పెంచుకోవాలని అభిప్రాయపడ్డారు. భూమి అనేది భారతీయులకు భావోద్వేగంతో కూడిన అంశమైనప్పటికీ, అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ద్వారా రైతులను ఎలా ఒప్పించగలిగామో పశ్చిమబెంగాల్ సీఎంకు వివరించినట్లు తెలిపారు.

**ఏపీ పెట్టుబడుల గమ్యస్థానం.. మూడు 'ఎస్' ల మంత్రం :** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం స్థిరత్వంతో ముందుకు సాగుతోందని, ఆయన అమలు చేస్తున్న సంస్కరణలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉందని లోకేశ్ స్పష్టం చేశారు. దేశానికి వస్తున్న మొత్తం పెట్టుబడులలో 25 శాతం ఏపీకే వస్తున్నాయని గుర్తుచేశారు. పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ విజయానికి మూడు 'ఎస్'లే (రూూ) కారణమని వివరించారు. మొదటిది 'స్పీడ్' (వేగం) అని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దశను దాటి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అమలు చేస్తున్నామని తెలిపారు. 13 నెలల్లోనే గూగుల్ వంటి అతిపెద్ద విదేశీ పెట్టుబడిని సాధించడం, ఒకే జూమ్ కాల్‌తో ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టును ఖరారు చేయడం, పుట్టపర్తిలో 37 రోజుల్లో 600 ఎకరాలు సేకరించి శంకుస్థాపన చేయడం తమ వేగానికి నిదర్శనమన్నారు.రెండోది 'స్టెబిలిటీ' (స్థిరత్వం) అని, విధానాల్లో స్థిరత్వాన్ని కొనసాగిస్తూ పారిశ్రామికవేత్తలకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. మూడోది 'సర్వీస్' (సేవ) అని, ప్రభుత్వాలను నియంత్రణ సంస్థలుగా కాకుండా సేవలందించే భాగస్వాములుగా తాము భావిస్తామన్నారు. "కస్టమర్ ఈజ్ గాడ్ అనే మార్వాడీల స్ఫూర్తితో మీకు సేవ చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. మీరు మా కస్టమర్లు" అని పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి అన్నారు.

**మాకు ఎలాంటి ఇగోలు లేవు :** 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని లోకేశ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న ట్రాక్ రికార్డు, ఆయన దార్శనికతతో ఇది సాధ్యమవుతుందన్నారు. జులైలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నామని, మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ నిర్మిస్తామని ప్రకటించారు. ఏపీలో యువశక్తితో కూడిన కొత్త కేబినెట్ ఉందని, తామంతా ఎలాంటి ఇగోలు లేకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం కసితో పనిచేస్తున్నామని అన్నారు. "నేను మీకు కేవలం ఒక వాట్సాప్ దూరంలోనే ఉన్నాను. మీ ప్రాజెక్టును మా ప్రాజెక్టుగా భావించి పూర్తిచేస్తాం. మనమంతా కలిసి పనిచేసి, బలమైన రాష్ట్రాల ద్వారా బలమైన భారతదేశాన్ని నిర్మిద్దాం" అని లోకేశ్ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఐసీసీ ప్రెసిడెంట్ బ్రిజ్ భూషణ్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు కేశవ్ భజంక, ఇతర ప్రముఖ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## జాయింట్ డైరెక్టర్ గా ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్ బాధ్యతల స్వీకరణ

సంక్షేమ కార్యక్రమాలు మరియు ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా చేరవేసేందుకు వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా సమర్థవంతమైన ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్ 1987 జూన్ 2 న సమాచార పౌర సంబంధాల శాఖ లో చేరారు. గత 39 సంవత్సరాలుగా శాఖలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తూ కడప, చిత్తూరు, అనంతపురం, ఖమ్మం, ప్రకాశం, నెల్లూరు, విజయవాడ, కృష్ణ జిల్లాల్లో సేవలందించారు. ఆయా జిల్లాల్లో విధులు నిర్వహించిన సమయంలో జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకొని సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందారు.

# అన్నదాతల ఖాతాల్లోకి సుఖీభవ నిధులు

రూ.3,125.47 కోట్లను రేపు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2,342.92 కోట్లు కాగా... కేంద్ర ప్రభుత్వ వాటా రూ.782.55 కోట్లుగా ఉంది. గతేడాది ఈ పథకానికి రూ.8,985.41 కోట్లు ప్రభుత్వం పంపిణీ చేసింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.6,560.18 కోట్లు కాగా, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2425.23 కోట్లు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అమలవుతోన్న ఈ పథకంతో అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తోంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద రూ.6 వేలు సమకూరుస్తోంది. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జమ చేస్తున్నారు. ఈ ఏడాది తొలి విడతలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, పీఎం కిసాన్ కింద కేంద్రం రూ.2 వేలు కలిపి ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేలు జమ చేయనున్నాయి.

**ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఇలా..** అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో పర్యటించనున్నారు.నేటి ఉదయం 11.55 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12.15 గంటలకు చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 12.30 గంటలకు లింగంగుంట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి సౌకర్యాలను పరిశీలిస్తారు. అనంతరం 12.50 గంటల నుంచి 1.20 గంటల వరకు రైతులతో ముఖాముఖి అవుతారు. 2.15 గంటల నుంచి 3.45 గంటల వరకు పార్టీ కార్యకర్తలతో సమావేశం అవుతారు. సాయంత్రం 3.50 గంటలకు ప్రజావేదిక సభలో ప్రసంగిస్తారు. సాయంత్రం 6 గంటలకు లింగంగుంట్ల నుంచి బయలుదేరి రాత్రి 6.20 గంటలకు క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు.

## మెకెదాటు డ్యామ్ నిర్మాణం కుదరదు

మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ శు క్రవారం ఉదయం ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కర్ణాటక ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్ట్ కావేరి నదీ జలాల వివాదాల ట్రిబ్యునల్ తుది అవార్డుతో పాటు.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పూర్తిగా ఉల్లంఘిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పర్యావరణ, సాంకేతిక అనుమతులు సహా ప్రాజెక్టుకు సంబంధించిన ఎలాంటి అనుమతులూ ఇవ్వొద్దని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి కాంగ్రెస్, వీసీకే, ఇతర పార్టీలు మద్దతు తెలిపాయి.



## నల్లగొండ జిల్లాలో ఘోర ప్రమాదం

రెండు కార్లు పరస్పరం ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో తండ్రీకొడుకులతో పాటు మరొకరు ఉన్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అలాగే గాయపడిన వారిని చికిత్స నిమిత్తం నాగార్జునసాగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతిచెందిన తండ్రీకొడుకులు పల్నాడు జిల్లా ముప్పల్ మండలం కాకర్లపాలెం గ్రామానికి చెందిన కాకర్ల థామస్య(51), ప్రకాష్ రావు (35)గా గుర్తించారు. మరోవ్యక్తి వరంగల్ ఎస్ఎల్‌బీసీ సైట్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న సాయికుమార్(20)గా పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురి మృతితో వారి కుటుంబాల్లో విషాదఛాయలు అలముకున్నాయి.

## కారు లోయలో పడి దగ్ధమై ఐదుగురు మృతి

ఉత్తరాఖండ్ చంపావత్ బారాకోట్ ప్రాంతంలో బాప్రు-బంటోలి రోడ్డు సమీపంలో 200 మీటర్ల లోతైన లోయలో కారు పడి మంటలు చెలరేగాయని అధికారులు తెలిపారు.

ఈ ఘటనకు సంబంధించి జిల్లా కంట్రోల్ నుండి సమాచారం అందిన వెంటనే రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్ డి ఆర్ఎఫ్) అక్కడికి చేరుకుంది. చంపావత్‌కు చెందినఎస్ డి ఆర్ఎఫ్ బృందం, సబ్-ఇన్‌స్పెక్టర్ దుంగర్ సింగ్ నేతృత్వంలో అవసరమైన సహాయక చర్యల పరికరాలతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకుంది. ఆ బృందానికి, లోతైన లోయలో వాహనం మంటల్లో చిక్కుకుని పడి ఉండటం కనిపించింది. ఈ ప్రమాదంలో ముగ్గురిని నీతు దేవి, అక్షిత, ఆరవ్‌లను రెస్క్యూ బృందం సురక్షితంగా రక్షించింది. గాయాలైన వీరిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించింది. మృతులను అంజెడ డిడిహాట్‌కు చెందిన డ్రైవర్ రాజేంద్ర కుమార్ (47), నాంకోడి నివాసి బల్దేవ్ కుమార్ (34), మరో ముగ్గురి మృతదేహాలు ఎవరివనేది పోలీసులు పరిశీలిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి పోలీసులు తరలించారు.



# సాయికృష్ణ, క్రాంతికుమార్ మరణాలపై సీబీఐ విచారణ జరపాలి

అయినా సరే బాధ్యులైన పోలీసులపై ఎందుకు కేసు నమోదు చేయలేదు? జగన్ ఆ కుటుంబానికి అండగా నిలబడేందుకు వెళ్తే తప్ప సీఐ మీద కేసు నమోదు చేయరా? అంటే రాష్ట్రంలో లాకప్ డెత్ జరిగిందని ప్రభుత్వం పరోక్షంగా అంగీకరించినట్లే కదా" అని ప్రశ్నించారు.

సాయికృష్ణ పిన్ని కనకదుర్గ హైకోర్టులో పిల్ దాఖలు చేసిన తర్వాతే అసలు కథ ప్రారంభమైందని, కేవలం సీఐ నాగరాజును సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని మండిపడ్డారు. పేరిపోగు క్రాంతికుమార్ కూడా సదరు సీఐ పెట్టిన థర్డ్ డిగ్రీ టార్చర్ భరించలేకే ఆత్మహత్య చేసుకున్నాడని, ఈ రెండు మరణాల వెనుక సీఐతో పాటు ఇంకా చాలా మంది ఉన్నతాధికారుల హస్తం ఉందని, వారందరినీ ఈ కేసులో నిందితులుగా చేర్చాలని డిమాండ్ చేశారు.సాయికృష్ణ మృతదేహానికి సంబంధించిన ఫొటోలు, కాళ్లపై ఉన్న గాయాల దృశ్యాలు ఫేక్ అంటూ జనసేన



ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేస్తున్న ప్రచారాన్ని అంబటి రాంబాబు తీవ్రంగా తప్పుపట్టారు. "అవి ఫేక్ ఫొటోలు అయితే సాయికృష్ణను బతికుండగా చూపించండి. ఒకవేళ నేను చూపించిన ఆధారాలు తప్పు అయితే నాపై లీగల్‌గా కేసు పెట్టుకోండి. చనిపోయిన సాయికృష్ణ కుటుంబం తాము జనసేన పార్టీ వారమని స్వయంగా చెబుతున్నా.. కూటమి నాయకులు ఆ ఇంటికెళ్లి పరామర్శించకపోగా, కేసును రాజీ చేయాలని చూడటం సిగ్గుచేటు. కనీసం ఆ తల్లి అడుగుతున్న సాయికృష్ణ అస్థికలను కూడా ఇవ్వకుండా మాయం చేశారు. జనసేన నాయకులుగా ఉండి సొంత క్యాడర్‌కు న్యాయం చేయలేనప్పుడు ఏం ప్రయోజనం?" అంటూ దుయ్యబట్టారు. విపక్షంగా బాధితులకు న్యాయం చేయాలని తాము చూస్తుంటే కూటమి ప్రభుత్వం తమపై బురద జల్లడం దుర్మార్గమన్నారు. సాయికృష్ణ కేసులో తెరవెనుక ఉన్న పాత్రధారులంతా బయటకు రావాలని, అలాగే దళిత యువకుడు క్రాంతికుమార్ కుటుంబానికి కూడా ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార బలంతో సాయికృష్ణ కుటుంబాన్ని మాయ చేసి ఉండొచ్చు కానీ... నిర్వీర్యమైన పోలీస్ వ్యవస్థ పనితీరుపై, ప్రభుత్వ అరాచక పోకడలపై వైసీపీ చట్టపరమైన, రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తుందని అంబటి రాంబాబు హెచ్చరించారు.

## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న మంత్రి కందుల దుర్గేష్



విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి

ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ విజయవాడ కనక దుర్గ అమ్మవారిని, దుర్గా మల్లేశ్వర స్వామిని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణ కుంభంతో, మంగళవాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి దుర్గేష్ అమ్మవారిని దర్శించుకుని, దేవేరి కృపాకటాక్షాల కోసం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వ హించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు అమ్మవారి శేషవస్త్రం, చిత్రపటం, తీర్థప్రసాదాలను అందించి, వేదాశీర్వచనం పలికారు.



జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా మంత్రి ప్రార్థించారు. పూజా కార్యక్రమాల అనంతరం, ఇంద్రకీలాద్రిపై భక్తుల సౌకర్యార్థం జరుగుతున్న వివిధ ఆధ్యాత్మిక, మౌలిక వసతుల అభివృద్ధి పనుల గురించి ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

## నీట్ (యూజీ) రీ-ఎగ్జామినేషన్-2026 నిర్వహణకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

నీట్ (యూజీ) రీ-ఎగ్జామినేషన్-2026ను పురస్కరించుకుని కృష్ణా జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజి ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు నీట్ (యూజీ) రీ-ఎగ్జామినేషన్-2026 పరీక్ష ఈ నెల 21వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు జిల్లాలోని రెండు పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్నారు.పరీక్షల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ కోసం జూన్ 20, 21 తేదీల్లో కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్‌కు 08672-252399 ఫోన్ నంబర్‌ను కేటాయించారు.జూన్ 20న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, జూన్ 21న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది.నీట్ రీ-ఎగ్జామినేషన్‌కు సంబంధించి ఏవైనా సమాచారం, సమస్యలు లేదా అత్యవసర పరిస్థితులు ఉంటే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## జేఎన్‌టియూకే పరీక్ష విధానాల్లో ఏకరూపత, నాణ్యమైన విద్యకు ప్రశంసనీయమైన ముందడుగు

మచిలీపట్నం/ రూరల్ ప్రజాభూమి ప్రతినిధి




ఇంజినీరింగ్ కళాశాలలు విస్తృతంగా పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో నాణ్యమైన విద్యను అందించడం ఒక పెద్ద సవాలుగా మారింది. ప్రశ్నపత్రాల ప్రమాణాలను కాపాడడం, ఫలితాధారిత విద్య (Outcome Based Education), మరి యు బ్లూమ్స్ టాక్సానమీ (Bloom's Taxonomy) ఆధారంగా ప్రశ్నలను రూపొందించడం నాణ్యతకు ముఖ్యమైన ప్రమాణాలు. ఈ విషయంలో జేఎన్ టియూ కాకినాడ (JNTUK) విశిష్టమైన పాత్ర పోషిస్తోంది. ఈ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న కళాశాలలు విద్యార్థుల అవగాహన, విశ్లేషణా సామ ర్థ్యాన్ని పరీక్షించడమే కాకుండా, సగటు విద్యార్థి కూడా మంచి మార్కులు సా ధించేలా సహాయపడుతున్నాయి.ఈ నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రుల అవగాహన కోసం మచిలీపట్నం వై.జె.ఆర్. డి.ఎమ్.ఎస్. కాలేజ్ ఆఫ్ ఇంజి నీరింగ్, ఎగ్జామ్స్ సెల్ ఇంచార్జి, ప్రొఫెసర్ Md. నజీబ్ అహ్మద్ అందిస్తున్న ప్రత్యేక విశ్లేషణ...

**స్వయంప్రతిపత్తి, అనుబంధ కళాశాలల మధ్య వ్యత్యాసాల తొలగింపు:** గత సంవత్సరం వరకు స్వయంప్రతిపత్తి (Autonomous), అనుబంధ (Affiliated) కళాశాలల మధ్య పాఠ్యాంశాలు, మూల్యాంకన విధానాల్లో గణనీయమైన వ్యత్యాసం ఉండేది. అయితే ప్రస్తుతం జేఎన్‌టియూ కాకినాడ ఈ వ్యత్యాసాలను తొలగిస్తూ ఏకరీతి విధానాన్ని అమలు చేసింది.

**ఒకే పాఠ్యప్రణాళిక (Common Syllabus):** ఇకపై స్వయంప్రతిపత్తి అయినా, అనుబంధమైనా అన్ని కళాశాలల్లో ఒకే పాఠ్యప్రణాళిక అమలులో ఉంటుంది.

**ఒకే ప్రశ్నపత్రం (Single Question Paper) :** గతంలో నాలుగు సెట్ల ప్రశ్నపత్రాల స్థానంలో ఇప్పుడు ఒకే ప్రశ్నపత్రం ద్వారా పరీక్షలు నిర్వహించబడతాయి. ఒక సబ్జెక్టుకు ప్రతి విద్యార్థికి ఒకే ప్రశ్నపత్రం ఇవ్వబడుతుంది. ఈ విధానం ముఖ్యంగా సగటు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యమైన ప్రశ్నలను గుర్తించి పరీక్షలకు సన్నద్ధం కావడానికి ఇది సహాయపడుతుంది. విద్యార్థి సమాజం ఈ నిర్ణయాన్ని హర్షిస్తోంది.

**నూతన మూల్యాంకన (Valuation) విధానాలు :** జేఎన్‌టియూకే విడుదల చేసిన తాజా నిబంధనల ప్రకారం, రీవాల్యుయేషన్ ప్రక్రియ కూడా అన్ని కళాశాలలకు ఒకే విధంగా ఉంటుంది. రీవాల్యుయేషన్ మార్కులు: రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసిన విద్యార్థుల విషయంలో మొదటి, రెండవ మూల్యాంకనాల సగటు (Average) మార్కులనే తుది మార్కులుగా పరిగణిస్తారు. ఇంతకు ముందు ఉన్నట్లుగా రెండింటిలో ఎక్కువ మార్కులను పరిగణించరు.

**ఛాలెంజ్ వాల్యుయేషన్ Challenge Valuation :** ఈ ప్రక్రియను కూడా విశ్వవిద్యాలయమే నేరుగా అన్ని స్వయంప్రతిపత్తి, అనుబంధ కళాశాలల కోసం నిర్వహిస్తుంది.

- ప్రొఫెసర్ Md. నజీబ్ అహ్మద్,
M.Tech., M.I.E
(బోధనా అనుభవం: 25 సంవత్సరాలు)పరీక్షల ఇన్చార్జ్,
వైజేఆర్ డీఎంఎస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, మచిలీపట్నం.



**జంబ్లింగ్ విధానంపై స్పష్టత :** అనుబంధ కళాశాలల విద్యార్థులు, తల్లిదండ్రుల మధ్య తరచుగా చర్చకు వచ్చే అంశం పరీక్ష కేంద్రాల జంబ్లింగ్ విధానం. అయితే ఇది పెద్ద సమస్య కాదు. సరైన రవాణా సౌకర్యం ఉంటే విద్యార్థులు ఎక్కడైనా మూడు గంటల పరీక్షను సమర్థవంతంగా రాయగలరు. అంతేకాకుండా, ఈ విధానం ఏకాధిపత్యాన్ని తొలగిస్తుంది. పదో తరగతి, ఇంటర్మీడియట్ బోర్డులు కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నాయి. మా కళాశాల యాజమాన్యం విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు బస్సు సౌకర్యాన్ని కల్పించడం అభినందనీయం.

**వైజేఆర్ డీఎంఎస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యా ప్రమాణాలు :** మా కళాశాల విషయానికి వస్తే, అధ్యాపకులు విద్యార్థులను కేవలం ఉత్తీర్ణులుగా చేయడమే కాకుండా, బ్లూమ్స్ టాక్సానమీ ఆధారంగా అసైన్‌మెంట్లు ఇవ్వడం ద్వారా వారి మేధో సామర్థ్యాన్ని పెంపొందించడానికి కృషి చేస్తున్నారు. జేఎన్‌టియూకే రూపొందించిన ఆన్‌లైన్ క్విజ్ పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థులు పోటీ పరీక్షల స్థాయిలో సన్నద్ధం కావడానికి అవకాశం కల్పిస్తున్నారు.

**నిరంతర పర్యవేక్షణ:** మెంటర్లు ప్రతి విద్యార్థి పనితీరును నిరంతరం పరిశీలిస్తూ, వారిని క్రమశిక్షణతో విజయపథంలో నడిపించేందుకు ప్రోత్సహిస్తుంటారు. ఏడాది పొడవునా సెమినార్లు, వర్క్‌షాప్‌లు నిర్వహిస్తూ విద్యార్థుల నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నారు.

**అద్భుతమైన వాతావరణం :** మా కళాశాల వాతావరణం ప్రశాంతంగా ఉండి విజ్ఞానాన్ని సంపాదించడానికి ఎంతో అనుకూలంగా ఉంటుంది. గ్రంథాలయాలలోని ప్రశాంతమైన పఠన గది (reading room), విస్తారమైన క్రీడా మైదానాలు విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. కళాశాల ప్రాంగణం భద్రతా సిబ్బందితో సురక్షితంగా ఉండటమే కాకుండా, అన్ని ప్రాంతాలకు రవాణా సౌకర్యాలతో అనుసంధానించబడి ఉంది.

**క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ :** విద్యార్థులకు క్యాంపస్ నియామకాలు సాధించేందుకు అవసరమైన శిక్షణను అందించడంలో 'SEEDS' సంస్థ సహకారంతో ప్లేస్‌మెంట్ సెల్ సమర్థవంతంగా పనిచేస్తోంది.

**సమర్థవంతమైన నాయకత్వంలో పురోగతి :** చైర్మన్ సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) నాయకత్వంలో, ప్రెసిడెంట్ పి.వి. రావు దూరదృష్టితో, మానేజ్మెంట్ సభ్యులు వీరమాచనేని కిరణ్ చురుకైన కృషితో, ప్రిన్సిపాల్ డాక్టర్ టి. రవి కుమార్ క్రమశిక్షణతో కూడిన పర్యవేక్షణ లో, మా కళాశాల నూతన శిఖరాలను అధిరోహించే దిశగా వేగంగా ముందుకు సాగుతోంది.

## యోగాతోనే మానసిక, ఆధ్యాత్మిక ప్రశాంతత

**వ్యాధుల నియంత్రణకు సహజ సిద్ధమైన మార్గం**
**ఉత్సాహంగా సాగిన యోగా బైక్ ర్యాలీ**
**ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ సి.హెచ్.బాపిరాజు, కలెక్టర్ తండ్రి కృష్ణయ్య శెట్టి**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

ప్రతి ఒక్కరూ నిత్యం యోగ సాధన చేయడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ సి.హెచ్.బాపిరాజు పిలుపునిచ్చారు. అంతర్జా తీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం గాంధీ నగర్‌లోని వాకర్స్ అసోసియేషన్ హాల్ నుంచి 'ఏపి యోగ సభ' ఆధ్వర్యంలో భారీ యోగా బైక్ ర్యాలీ నిర్వ హించారు. ఈ ర్యాలీని కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ తండ్రి కృష్ణయ్య శెట్టితో కలిసి కమిషనర్ బాపిరాజు పచ్చజెండా ఊపి ఉత్సా హంగా ప్రారంభిం చారు. పురవీధుల్లో యో గా చైతన్యంఈ బైక్ ర్యాలీ గాంధీనగర్ నుంచి ప్రారంభమై పట్టణ పురవీధులైన లక్ష్మీ టాకీస్ సెంటర్, బస్టాండ్, కోనేరు సెంటర్ మీదుగా గొడుగుపేటలోని శంకర మఠం యోగాశ్రమానికి చేరు కుంది. అక్కడ నుంచి చింతకుంటపాలెంలోని దివ్య యోగ మందిరం వరకు ర్యాలీ కొనసాగింది. సుమారు 100 మంది యోగా సాధకులు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొని, యోగా విశిష్టతను చాటి చెప్పే నినాదాలతో ప్రజల్లో అవగా హన కల్పించారు.ఖర్చు లేకుండా వ్యాధులకు చెక్: కమిషనర్ బాపిరాజుఈ సంద ర్భంగా మున్సిపల్ కమిషనర్ బాపిరాజు మాట్లాడుతూ.. యోగా ద్వారా మానసిక, ఆధ్యాత్మిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు.ఎటువంటి ఖర్చు లేకుండా మధుమేహం (షుగర్), అధిక రక్తపోటు (బీపీ), కీళ్ల నొప్పులు, ఆస్తమా వంటి దీర్ఘకాలిక వ్యాధులను యోగాతో సహజ సిద్ధంగా నియంత్రించుకోవచ్చు— సి.హెచ్.బాపిరాజు, మున్సిపల్ కమిషనర్మచిలీపట్నంలో 'ఏపి యోగ సభ' ఆధ్వర్యంలో 5 కేంద్రాలలో ప్రతిరోజూ ఉదయం 5:30 గంటల నుంచి 7:00 గంటల వరకు ఉచితంగా యోగా శిక్షణ ఇస్తున్నారని, పట్టణ ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.నా గ్యాస్ట్రిక్, వర్టిగో సమస్యలు మాయమయ్యాయి: కృష్ణయ్య శెట్టికలెక్టర్ డి.కె. బాలాజీ తండ్రి కృష్ణయ్య శెట్టి మాట్లాడు తూ.. యోగా వల్ల తనకు కలిగిన అద్భుత ప్రయోజనాలను పంచుకున్నారు.



ని త్యం యోగా చేయడం వల్లే తనను దీర్ఘ కాలంగా వేధిస్తున్న గ్యాస్ట్రిక్ సమస్య పూర్తి గా తొలగిపోయిందని, అలాగే వర్టిగో (తలతిరుగుడు) సమస్య కూడా చాలా వరకు తగ్గిపోయిందని ఆయ న ఆనందం వ్యక్తం చేశా రు. ప్రజలంతా యో గాను జీవనశైలిగా మార్చుకుని సంపూర్ణ ఆరో గ్యంతో జీవించాలని హితవు పలికారు. పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో యోగా నిర్వాహకులు, ప్రముఖులు పల్లపోతు కృష్ణ, ఘంటసాల గురునాధబాబు, మహాలక్ష్మి, మద్దాల చింతయ్య, శీలం రమేష్, వడ్డి శ్రీనివాస్, మిరియాల సురేష్, తమ్మన సూర్యనారాయణ, మాటూరి విజయభాస్కర్, మృత్యుంజయుడు, రేఖా రంజిత, రాజకుమారి, గిరి కుమారి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రైనేజీలలో చెత్త వేస్తే.. రహదారులు జలమయం

**పచ్చదనం, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత**
**'ఆపరేషన్ క్లీన్ స్వీప్'లో స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ భూపతిన శ్రీనివాసు**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

పరిశుభ్రతను పాటిద్దాం.. వ్యాధులను తరిమేద్దాం" అని స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ భూపతిన శ్రీనివాసు పిలుపునిచ్చారు. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మేజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో పేరుకు పోయిన చెత్తను బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, 45వ డివిజన్ సచివాలయ మరియు శానిటేషన్ సిబ్బందితో కలిసి వారు స్వయంగా ఊడ్చి శుభ్రపరిచారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మేజిస్ట్రేట్ భూపతిన శ్రీనివాసు మాట్లాడుతూ నగర ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు.డ్రైనేజీలు మూసుకుపోతే కష్టాలు తప్పవు!నగర ప్రజలు డ్రైనేజీలలో ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, గృహ వ్యర్థాలను వేయడం వల్ల వర్షపు నీటి పారుదల వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటోందని మేజిస్ట్రేట్ ఆందోళన వ్యక్తం చేశారు.వ్యర్థాలు అడ్డుపడటం వల్ల వర్షం వచ్చినప్పుడు నీరు సక్రమంగా ప్రవహించక రహదారులపైకి చేరుతోంది.

దీనివల్ల రోడ్లన్నీ జలమయమై ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తోంది.ప్రజలు ఈ విషయాన్ని గ్రహించి, డ్రైనేజీలలో ఎలాంటి వ్యర్థాలను వేయకూడదని కోరారు.నిల్వ నీటితో పొంచి ఉన్న వ్యాధుల ముప్పు"డ్రైనేజీలలో నీరు నిలిచిపోవడం వల్ల దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకర వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. నిల్వ నీరు, మూసుకుపోయిన కాలువలే దోమల ఉత్పత్తికి ప్రధాన కారణాలు."— భూపతిన శ్రీనివాసు, మేజిస్ట్రేట్కాలువల్లో చెత్త పేరుకుపోవడం వల్ల దుర్వాసన రావడంతో పాటు, పారిశుధ్య సమస్యలు, పర్యావరణ కాలుష్యం పెరుగుతాయని ఆయన హెచ్చరించారు. మున్సిపల్ వాహనాలకే చెత్తను అందించండిప్రతి పౌరుడు తమ ఇంట్లో వచ్చే ప్లాస్టిక్, ఇతర గృహ వ్యర్థాలను డ్రైనేజీలలో లేదా ఖాళీ స్థలాలలో పడేయకుండా, నగరపాలక సంస్థకు చెందిన చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందజేయాలని సూచించారు. మన నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:ఈ పారిశుధ్య కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్, 45వ డివిజన్ సచివాలయ శానిటేషన్ సెక్రెటరీ మాచవరపు మానస, మరియు సచివాలయ, శానిటేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## జీవో 673ను తక్షణమే రద్దు చేయాలి సీపీఎం డిమాండ్

**పట్టణాల ప్రైవేటీకరణతో ప్రజలపై మోయలేని భారాలు బూర సుబ్రహ్మణ్యం హెచ్చరిక**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రమాదకరమైన జీవో 673ను వెంటనే ఉపసంహరించుకోవాలని, పట్టణాల ప్రైవేటీకరణను ఆపాలని సీపీఎం మచిలీపట్నం నగర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సీపీఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన లేవనెత్తిన ముఖ్యమైన అంశాలుప్రజా హ క్కుల హరింపు మున్సిపాలిటీల్లో నీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాలు, ఇతర మౌలిక సదుపాయాలు ప్రజల ప్రాథమిక హక్కులు. జీవో 673 ద్వారా ఈ సేవలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం ప్రజా ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగి స్తుం ది. ఆర్థిక భారం: ఇప్పటికే ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు ఈ సేవలను ప్రైవేటీకరిస్తే, కార్పొరేట్ సంస్థలు సేవల పేరుతో అధిక చార్జీలు వసూలు చేసి ప్రజలపై మోయలేని ఆర్థిక భారం మోపుతాయి.నిధుల కేటాయింపు: ప్రైవేటు సంస్థలకు అప్పగించడం మానేసి, పట్టణ స్థానిక సంస్థలకు (మున్సిపాలిటీలకు) ప్రభుత్వం తగిన నిధులు, సిబ్బందిని కేటాయించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి.విస్తృత ఉద్యమాలకు పిలుపు:ప్రభుత్వం ఈ ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోకపోతే... ప్రజలు, కార్మికులు, ప్రజాసంఘాలను కలుపు కొని రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ఉద్యమాలు నిర్వహిస్తామని సీపీఎం హెచ్చరించింది. ఈ విలేకరుల సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చౌటపల్లి రాజేష్, సీనియర్ నాయకులు కొడాలి శర్మ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ : కాగిత కృష్ణ ప్రసాద్

ప్రజాభూమి పెడన

పెడన నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తోటమాల తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించిన పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ .నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించరు ప్రజ ల సమస్యలను అడిగి తెలుసుకుని, అందిన అర్జీలను వెంటనే పరిశీలించారు అనంతరం ఆయా శాఖ ల అధికారులతో మాట్లాడి, సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసారు.

## కేంద్ర సంక్షేమ పథకాల ఫోటో గ్యాలరీని ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర నేత పంతం గజేంద్రరావు

**మచిలీపట్నం రైల్వే స్టేషన్ వద్ద యువమోర్చా ఆధ్వర్యంలో ప్రదర్శన 19, 20, 21 తేదీల్లో ప్రజలు, యువత సందర్శించాలి: నేతల పిలుపు**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నమ్మకం, అభివృద్ధి, పేదల సంక్షేమ పాలనకు నిదర్శనంగా భారతీయ జనతా పార్టీ కృష్ణాజిల్లా యువమోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీ శిబిరం శుక్రవారం మచిలీపట్నం ప్రధాన రైల్వే స్టేషన్ వద్ద ఘ న ంగా ప్రారంభమైంది. బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం, కృష్ణాజిల్లా యువమోర్చా అధ్యక్షులు యిర్రింకి నాగ శ్రీనువాసు నాయుడు గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిబిరాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్రరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.మోడీ గారు దేశ చరిత్రను తిరగరాసిన మహనీయుడు: పంతం గజేంద్రరావుఈ సందర్భంగా పంతం వెంకట గజేంద్రరావు గారు మాట్లాడుతూ.. భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ గారు దేశ చరిత్రలోనే ఒక నూతన అధ్యాయాన్ని లిఖించారని కొనియాడారు. అవినీతి, అక్రమాలు, ఉగ్రవాదం, నక్సలిజం వంటి దేశద్రోహ శక్తులను ఉక్కుపాదంతో అణచివేసిన ఘనత మోడీ గారికే దక్కుతుందన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా దేశ భద్రత, అభివృద్ధే ఏకైక లక్ష్యంగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా రాత్రింబగళ్లు శ్రమిస్తున్న మహా నాయకుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు. భారతదేశాన్ని ప్రపంచ దేశాల సరసన అగ్రగామిగా నిలిపిన మోడీ గారికి ఆయన అభినందనలు తెలియజేశారు. మూడు రోజుల పాటు ప్రదర్శనకేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిం చే ఈ ఫోటో గ్యాలరీ శిబిరం ఈనెల 19, 20, 21 (మూడు రోజుల పాటు) మచిలీపట్నం ప్రధాన రైల్వే స్టేషన్ వద్దే అందుబాటులో ఉంటుందని గజేంద్రరావు తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ శిబిరాన్ని సందర్శించి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు:ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధా న కార్యదర్శులు డాక్టర్ కురుమద్దాలి ఫణి కుమార్, పుప్పాల రామాంజనేయులు, మరియు ఆలపా టి లక్ష్మీనారాయణ, కోనపరెడ్డి శ్రీనివాస్, నాగలింగం అయోధ్య రాము, యువమోర్చా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నారాయణ స్వామి, యువమోర్చా ట్రెజరర్ నాగరాజు, గాజుల సిద్ధార్థ, నడకుదుటి గాయత్రి, వన్యంరెడ్డి ప్రసన్న కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**2029లో రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం: కాంగ్రెస్ నాయకులు**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం 'పట్టాభి భవన్' నందు ఉదయం 10:30 గంటలకు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు అందే శ్రీరామమూర్తి సూచనలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ముఖ్య నాయకులు రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కొనియాడారు.నాయకుల ప్రసంగాలు కొడమంచలి చంద్రశేఖర్: దేశ ప్రజలంతా రాహుల్ గాంధీని కాబోయే భారత ప్రధానిగా చూడాలని కోరుకుంటున్నారు.



చిలుకోటి ప్రసాద్: దేశ ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి దేశవ్యాప్తంగా 'భారత్ జోడో యాత్ర' నిర్వహించిన పోరాట యోధుడు రాహుల్ గాంధీ."అమ్మాజీ: రాహుల్ గాంధీ దేశ ప్రజల ఆశాజ్యోతి.నల్లబోలు కుమారి (పీసీసీ డెలికేట్): 2029లో రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిగా చేయడమే మా ధ్యేయం. అందుకోసం మేమంతా సైనికుల్లా పనిచేస్తాం.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు నల్లబోలు సామ్యూల్, అత్తరు ముక్కు శ్రీను, వెంకటేశ్వరరావు, మోడీ మోహన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

-ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్, ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏలూరు నగర పాలక సంస్థ 5వ సర్కిల్ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన సమావేశంలో యూనియన్ ఏలూరు నగర సమితి గౌరవాధ్యక్షులు ఉప్పులూరి హేమ శంకర్, జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజారోగ్యం కోసం నిరంతరం సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.కార్మికులకు భద్రతా చర్యలు కల్పించాలని, 12వ పీఆర్సీ అమలు చేయాలని, కనీస వేతనం రూ.35 వేలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే ఈ నెల 20న మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

-రెడ్డి అప్పలనాయుడు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించి, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలకు సూచించారు.శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లా డుతూ, జూన్ 15 నుంచి జూలై 14 వరకు జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్య క్రమంలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలని అన్నారు. 18 ఏళ్లు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేయడంతో పాటు, మరణించిన వారు లేదా ఇతర ప్రాం తాలకు వెళ్లిపోయిన వారి పేర్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.బూత్ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఓటర్ల వివరాలను పరిశీలించాలని, ఓటర్ల జాబితా సవరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రెడ్డి అప్పలనాయుడు పిలుపునిచ్చారు.

## యోగాంధ్ర-2026లో ఉత్సాహంగా పాల్గొన్న జలవనరుల శాఖ ఉద్యోగులు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

డి ఆర్ డి ఎ ఆధ్వర్యంలోని టీటీడీసీ ప్రాంగణంలో నిర్వహించిన యోగాంధ్ర-2026 కార్యక్రమంలో జలవనరుల శాఖ ఏలూరు ఇరిగేషన్ సర్కిల్, పోలవరం కుడి ప్రధాన కాల్వ సర్కిల్‌కు చెందిన ఇంజినీర్లు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.సూపరింటెండింగ్ ఇంజినీర్ చిలకపాటి దేవప్రకాశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యోగా గురువు ప్రవీణ్ చెన్నారెడ్డి సూచనల మేరకు యోగాసనాలు, ప్రాణాయామం నిర్వహించారు.కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు, ఇరిగేషన్ డివిజన్ సూపరింటెండెంట్ చోడగిరి శ్రీనివాస్, నీరు-ప్రగతి ఎస్ఈ టి. వెంకటస్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు కె. జగదీశ్వరరావు, కలిగిత రాజు, పుట్టా ధనుంజయ్, డీఈఈలు, జూనియర్ ఇంజినీర్లు, జలవనరుల శాఖ మంత్రి సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా చోడగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2014లో ప్రపంచ యోగా దినోత్సవానికి శ్రీకారం చుట్టారని, ఎన్ . చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఏడాది యోగా దినోత్సవాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రజలు మరియు ఉద్యోగులు యోగా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ద

## కారుమూరు సునిల్ అరెస్టు రాజకీయ కక్ష సాధింపే

-కొఠారు అబ్బయ్య చౌదరి

ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు



మాజీ ఎమ్మెల్యే, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త కొఠారు అబ్బయ్య చౌదరి కారుమూరు సునిల్ కుమార్ అరెస్టును తీవ్రంగా ఖండించారు.మద్యం రవాణా అక్రమాలకు సంబంధించి లేని కేసును సృష్టించి ఆయనను అరెస్టు చేయడం పూర్తిగా రాజకీయ కక్షసాధింపు చర్యేనని పేర్కొన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధిని పక్కనపెట్టి ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మద్యం సరఫరా, విక్రయాలు పారదర్శకంగా జరిగాయని, అక్రమ మద్యాన్ని నియం త్రించామని అన్నారు.గతంలో జరిగిన అక్రమాలకు సంబంధించిన అనేక కేసులు పెండింగ్‌లో ఉండగా, వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఇలాంటి అక్రమ అరెస్టులతో వైఎస్సార్‌సీపీ నాయకులను భయపెట్టలేరని, ప్రభు త్వం తన వైఖరిని మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు.లేకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు.

## ఆడ పిల్లల చదువు సమాజ అభివృద్ధి కి పునాది

-వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



ఆడపిల్ల చదువు కుటుంబానికే కాకుండా సమాజాభివృద్ధికి దోహదం చేస్తుందని వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు అన్నారు.తన ప్రతిభతో కార్పొరేట్ కళాశాలలో ఉచిత ప్రవేశం పొందిన విద్యార్థిని తూము లక్ష్మీ శైలజకు పది వేల రూపాయల విలువైన ఐ ఐ టి మెటీరియల్ ను అందించడం తో పాటు ప్రభుత్వ హాస్టల్ లో ప్రవేశం పొందిన ఇద్దరు పేద విద్యార్థినులు నాజర్ బీ, నసీమా లకు వారు అడిగిన 5 వేల రూపాయల సామాగ్రిని క్లబ్ తరపున సభ్యులతో కలిసి కొత్త కుళాయి చెరువు వద్ద అందించిన సందర్భంగా ఆయన అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, సభ్యులు జవ్వాజి కల్యాణ్,సోమంచి శ్రీనివాస శాస్త్రి,కాపా చిరంజీవి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

### 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన

# "యోగాంధ్ర" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర" కార్యక్రమంలో భాగంగా పోలవరం మండలం పట్టిసీమ గ్రామంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక వికాసానికి దోహదపడే భారతీయ ప్రాచీన జీవన విధానమని పేర్కొన్నారు. నేటి వేగవంతమైన



జీవనశైలిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా ఎంతో అవసరమని అన్నారు. యోగా సాధన ద్వారా ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత పెరిగి, ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని తెలిపారు.కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు యోగాంధ్ర వంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, ఆర్డీఓ రమణ, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ కే. స్లీవ్ జోజి, కూటమి నాయకులు కరిబండి నాగరాజు, బొరగం వెంకటలక్ష్మి, ఏఎంసీ డైరెక్టర్ మామిడిపల్లి స్వాతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కరిబండి గణిరాజు, కాకి అయ్యప్ప, చీకట్ల సాయి, సిద్ధన రామకృష్ణ, సొసైటీ నులకాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# యోగాస్ఫూర్తితో వికసించిన ప్రముఖ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం పట్టిసీమ.

- గోదావరితీరం చల్లటి వాతావరణంలో సందడిగా జరిగిన యోగాంధ్ర కార్యక్రమాలు.
- జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన పోలవరం మండలం పట్టిసం యోగా స్ఫూర్తితో వికసించి, గోదావరి తీరంలో నిర్వహించిన కార్యక్రమం చల్లటి వాతావరణంలో ఉత్సాహ భరితంగా సాగింది. శ్రీ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయం, మధ్యలో గోదావరి ప్రశాంత వాతావరణంలో శుక్రవారం ఉదయం గోదావరి సాక్షిగా, సూర్యోదయ ఉషస్సులు మధ్య శరీరం, మనస్సు, శ్వాసలు ఏకమైన పవిత్ర క్షణాలలో పులకించన వేళ 8 మంది మాస్టర్ ట్రైనర్స్ తో 700 మంది అభ్యాసకులతో పాల్గొని, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ యోగాసనాలు నిర్వహించారు. ముందుగా జ్యోతిప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా జాయింటు కలెక్టరుతో పాటు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఏపి ట్రైకార్ అధ్యక్షులు బోరగం శ్రీనివాసులు, ఆర్డీవో యం.వి.రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరి దైనందిన జీవితంలో యోగా ఒక భాగం కావాలని పేర్కొన్నారు. జిల్లా అంతటా యోగాంధ్ర అవగాహన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గౌరవ ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా అంతటా యోగాంధ్ర అవగాహన కార్యక్రమాలు నిర్వహించు కుంటున్నామన్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయి వరకు యోగా ప్రాముఖ్యతను గురించి ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ రోజు నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో



ఉత్సాహంగా పాల్గొన్న ప్రతీ ఒక్కరికి జిల్లా జాయింటు కలెక్టరు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు జిల్లా అంతటా పండుగ వాతావరణంలో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. 21వ తేదీ జిల్లాస్థాయిలో జరుగుచున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని అన్నారు.పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ యోగా చెయ్యడం వలన మానవ శరీరంలోని అన్ని అవయవాలు ఆరోగ్యవంతంగా పనిచేస్తాయని అన్నారు. నిత్యం యోగా చేసేవారు ఆరోగ్యంగా దృఢత్వంగా ఉంటారన్నారు. మానసిక ఒత్తిడిని జయించేలా ప్రతీ ఒక్కరూ యోగాను ప్రతిరోజు క్రమం తప్పకుండా చెయ్యాలని సూచించారు.ఏపి ట్రైకార్ అధ్యక్షులు బోరగం శ్రీనివాసులు మాట్లాడుతూ రోజువారీ దైనందిన జీవితంలో ప్రతీ ఒక్కరూ ఎంతో కొంత మానసిక ఒత్తిడికి గురి అవుతారని, దాని నుండి బయట పడడానికి యోగాసాధన మంచి మార్గమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం.వి.రమణ, జిల్లా స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు అధికారి జి.వెంకట నాయుడు, టూరిజం జిల్లామేనేజరు యస్.పట్టాభిరామన్న, ఆయుష్ రీజనల్ డిడి డా.పి.కృష్ణవేణి, డివిజనల్ పంచాయతీ అధికారి. ఏ.వి.సుబ్బరాయన్, తహశీల్దారు కె.స్లీవజోజి, యంపిడివో సి.హెచ్. శ్రీనివాసరావు, మండల వివిధ శాఖలు అధికారులు, ఉద్యోగులు, పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు పట్టణంలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.

- వాహనాలపై ఎల్ఈడి లైట్లు, సౌండ్ బాక్సుల కలిగి ఉంటే కేసులు తప్పవు.
- ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు పట్టణంలో తిరిగే వాహనాలు నియమ నిబంధనలు పాటించాలని ఏలూరు ట్రాఫిక్ సిఐ లక్ష్మణరావు అన్నారు. పట్టణంలో తిరిగే ట్రాన్స్పోర్ట్ వాహనాలకు అనుమతులు లేకుండా అమర్చిన ఎల్ఈడి లైట్లు తొలగించారు. ఈ సందర్భంగా సీఐ లక్ష్మణరావు వాహన డ్రైవర్లకు సూచనలు చేశారు.రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు, రాత్రి వేళల్లో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు, ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిశోర్, ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ యొక్క ఆదేశాలపై ఏలూరు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్' చేపట్టామన్నారు. వాహనాల తయారీ సంస్థ అందించిన ఒరిజినల్ లైట్లను మాత్రమే వాడాలి. అదనంగా అమర్చిన ఎల్ఈడి లైట్లు, ఫ్లాష్ లైట్లు కలిగి ఉండరాదని తెలియజేశారు.అక్రమంగా అమర్చిన అధిక కాంతి గల ఎల్ఈడి లైట్ల వల్ల ఎదురుగా వచ్చే వాహనదారులకు కళ్లు మెరిసి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. దీనిని నివారించేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు .



వాహనాలకు అమర్చిన అక్రమ సౌండ్ బాక్సులు, సైలెన్సర్లు, శబ్ద కాలుష్యానికి కారణమయ్యే పరికరాలను పోలీసులు తొలగించినట్లు తెలిపారు. ఆటోలు, కార్లు, మోటార్ సైకిళ్లపై నిబంధనలకు విరుద్ధంగా మార్పులు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనదారులు తమ వాహనాలపై ఎటువంటి మార్పులు చేయకూడదని, కంపెనీ వారు ఇచ్చిన ప్రమాణాల ప్రకారమే వాహనాలను నడపాలని తెలియజేశారునిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా లైట్లు , సౌండ్ బాక్సులు అమర్చుకున్న వాహనాలను తనిఖీ చేసి, వాటిని సీజ్ చేయడంతో పాటు భారీగా జరిమానాలు విధిస్తామని ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు హెచ్చరించారు. వాహనదారులు పోలీసులకు సహకరించి, రోడ్డు భద్రతా నియమాలను పాటించి అందరికీ సురక్షితమైన ప్రయాణాన్ని అందించాలని సూచించారు.

### రిఫర్ సంస్కృతికి చెక్ పెట్టాలి

# ఏలూరు సర్వజన ఆసుపత్రిపై ప్రజల్లో మరింత నమ్మకం పెంచాలి

### వైద్య అధికారులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచన

ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ జి. శ్యామల శుక్రవారం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఎన్నో ఏళ్లుగా పేద, మధ్య తరగతి ప్రజలకు నమ్మకమైన వైద్య సేవల కేంద్రంగా నిలిచిందన్నారు.అయితే జిల్లా



ఆసుపత్రి మెడికల్ కళాశాలగా రూపాంతరం చెందిన తర్వాత, రోగులకు స్థానికంగా చికిత్స అందించకుండా విజయవాడ, గుంటూరు వంటి ప్రాంతాలకు తరచుగా రిఫర్ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ పరిస్థితిని ఒక సవాలుగా స్వీకరించి, అవసరమైన వైద్య సదుపాయాలు, నిపుణుల సేవలను మరింత బలోపేతం చేసి, సాధ్యమైనంత వరకు రోగులకు ఏలూరులోనే మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల్లో ఆసుపత్రిపై విశ్వాసం మరింత పెరిగేలా, అత్యవసర వైద్య సేవలు సత్వరంగా అందుబాటులో ఉండేలా కృషి చేయాలని డాక్టర్ శ్యామలకి ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఆసుపత్రి యంత్రాంగం పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రజల అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టరు కె. వెట్రిసెల్వి

ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా

ప్రజల నుండి ప్రతీ అర్జీకి నిర్దేశించిన సమయంలోగా తప్పనిసరిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. నిడమర్రు తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన "ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు పర్యటనలు" నాల్గవ విడత కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ తో కలిసి జిల్లా కలెక్టరు కె. వెట్రిసెల్వి పాల్గొన్నారు. . ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు "ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు పర్యటనలు" కార్యక్రమం ఒక చక్కని వేదికన్నారు. ప్రజల సమస్యలను నిర్దేశించిన సమయం లోగా పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో ప్రజల సంతృప్తి స్థాయిని పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నిడమర్రులో "ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా 4 విడతలుగా నిర్వహించిన మొదటి మూడు విడతలలో 424 అర్జీలు అందాయని, 4 విడతలో 42 అర్జీలు ప్రజల నుండి అందాయన్నారు. వాటిలో మొదటి మూడు విడతలలో అందిన అర్జీలలో నిబంధనల మేరకు ఉన్న అర్జీలు పరిష్కరించడం జరిగిందన్నారు. నిబంధనల మేరకు లేని దరఖాస్తులను తిరస్కరిస్తూ అందుకు గల కారణాలను తెలియజేయడం జరిగిందన్నారు.



ఈ సందర్భంగా ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ వివిధ శాఖల్లో వచ్చిన ధరఖాస్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, ప్రజలు నుంచి అందిన అర్జీలను పారదర్శకంగా, అర్జీదారులకు సంతృప్తి స్థాయిని పెంచేలా పరిష్కరించాలన్నారు. ఇప్పటివరకు జరిగిన మూడు గ్రామ సభలలో వచ్చిన ఫిర్యాదులు నూరు శాతం పరిష్కారం చూపేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజాసమస్యలను పారదర్శకంగా పరిష్కరించి ప్రజలకు మరింత చేరువ కావాలనే ప్రభుత్వ లక్ష్యసాధనకు అధికారులు బాసటగా నిలిచి సమస్యలు పరిష్కారానికి కృషిచెయ్యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.లక్ష్మిప్రసన్న, డిపిఓ మల్లికార్జునరావు, పంచాయతీ రాజ్, ట్రాన్స్కో ఎస్ఈ లు రమేష్ బాబు, బి.ఎం. అంబేద్కర్ , డిఎంహెచ్ఓ డా. శోభ, జిల్లా సహకార శాఖాధికారి ఆరిమిల్లి శ్రీనివాస్, కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్, గృహనిర్మాణ శాఖ పిడి సత్యనారాయణ, డిఈఓ వెంకటలక్ష్మమ్మ, డ్వామా పీడీ సుబ్బారావు, తహశీల్దారు గద్దె శ్రీధరుబాబు, యంపిడివో జి.విజయ కుమారి, ఆర్టీసీ ఆర్ఎం షబ్నం, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బంగారు భవితకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుంది



ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

పెదపాడులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి, ఇటీవల ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 1000 కి 985 మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచి, అమరావతిలోని "విట్" కళాశాలలో ఉచితంగా ఇంజనీరింగ్ సీటు సాధించిన పెదపాడు మండలం సత్యవోలు గ్రామానికి చెందిన దేవనమైన. ముత్తయ్య అనే విద్యార్థిని శుక్రవారం దుగ్గిరాల్లో క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయంతో సరిపెట్టుకోకుండా భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేలా ముత్తయ్య జీవితంలో ముందుకు సాగాలని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీల అధ్యక్షులు ఈదృగంటి అనిల్, నంబూరీ నాగరాజు, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లావేటి శ్రీనివాస్, కూటమి నాయకులు మంచినేని శ్రీనివాస్, కమ్మ శివరామకృష్ణ, బొడ్డేటి మోహన్, విద్యార్థి తండ్రి దేవరమైన భద్రాచలం, పెదపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది సిహెచ్ పుల్లయ్య, డి వెంకట్రావు, బి పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ మినీ క్లస్టర్ ప్రాజెక్టును రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలి

## ఏపీ బీసీ కార్పొరేషన్ ఎండీ, జీఎంలకు ప్రతిపాదనలు సమర్పించిన-శివశ్రీ.

ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.

విశ్వకర్మ (విశ్వబ్రాహ్మణ) సంప్రదాయ వృత్తుల అభివృద్ధి, ఆధునీకరణ, ఉపాధి కల్పన లక్ష్యంగా రూపొందించిన "విశ్వకర్మ మినీ క్లస్టర్ ప్రాజెక్టు" ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, జనరల్ మేనేజర్‌లకు సమర్పించినట్లు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం ప్రధాన సంచాలకులు ఏలూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్,ఎ. శివకేశవరావు (శివశ్రీ) తెలిపారు. శనివారం విజయవాడ బి.సికార్పొరేషన్ కార్యాలయంలో జిఎం,ఎండి లను కలశి విశ్వబ్రాహ్మణ పంచ వృత్తుల అభివృద్ధికి చేపట్టవలశిన చర్యలపై పలుసూచనలు చేశారు




రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండల కేంద్రాలలో విశ్వకర్మ సంప్రదాయ వృత్తులైన స్వర్ణకారులు, రజతకారులు, వడ్రంగులు, కమ్మరుల అభివృద్ధి కోసం ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు ఆయన వెల్లడించారు.ప్రతిపాదనలో భాగంగా ప్రతి మండల కేంద్రం లేదా పట్టణంలో 50 నుండి 200 మంది వృత్తి పని వారికి ఉపాధి కల్పించే విధంగా మినీ క్లస్టర్లు ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిపారు. స్వర్ణకారులు, రజతకారుల కోసం పట్టణ ప్రాంతాల్లో అద్దె భవనాలలో వర్క్‌షాపులు, కామన్ ఫెసిలిటీ సెంటర్లు, డిజైన్ యూనిట్లు, మార్కెటింగ్ షోరూమ్‌లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు.అలాగే కార్పెంటర్, ఫ్యాబ్రికేషన్ మరియు కమ్మరి వృత్తులకు సంబంధించి గ్రామాలు, పట్టణాల సమీప ప్రాంతాల్లో భూమి కేటాయించి ఆధునిక యంత్రాలతో కూడిన ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ క్లస్టర్ల ద్వారా ఆధునిక యంత్రాల వినియోగం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఉత్పత్తి ప్రమాణీకరణ, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం ద్వారా సంప్రదాయ వృత్తులను పునరుజ్జీవింపజేయవచ్చని వివరించారు.ప్రతి క్లస్టర్‌కు 1 కోటి నుండి 5 కోట్ల వరకు వ్యయంతో అమలు చేయగల ఈ పథకం ద్వారా ప్రత్యక్షంగా 50 నుండి 200 మందికి, పరోక్షంగా 100 నుండి 300 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘాల భాగస్వామ్యంతో సహకార సంఘాల ద్వారా క్లస్టర్ల నిర్వహణ చేపట్టాలని కూడా ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బీసీ కార్పొరేషన్ అధికారులు ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించి, వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలు( డిపిఆర్ఎస్) సమర్పించాలని కోరినట్లు తెలిపారు.విశ్వకర్మ సంప్రదాయ వృత్తుల పరిరక్షణ, ఆధునీకరణ, యువతకు ఉపాధి కల్పన దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎ. శివకేశవరావు (శివశ్రీ) విజ్ఞప్తి చేశారు.

### రూ 3 కోట్లతో అగ్నికుల క్షత్రియుల

# స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి నిమ్మల

## 10 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణించిన మంత్రి నిమ్మల

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

బీసీలకు ద్రోహం చేసింది గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్ అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రినిమ్మలరామానాయుడు అన్నారు. యలమంచిలి మండలం కట్టుపాలెం గ్రామంలో రూ.3 కోట్లతో కోపనాటి కృష్ణమ్మ అగ్నికుల క్షత్రియుల స్కిల్ డెవలప్మెంట్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పాలకొల్లు లోని ఇంటి నుంచి కట్టు పాలెం వరకు పది కిలోమీటర్లు సైకిల్ పై వెళ్లారు. మార్గ మధ్యలో ప్రజలను పలకరిస్తూ.... సమస్యలు ఆలకిస్తూ అందరితో మమేకమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా బీసీలకు స్థానిక సంస్థల్లో 34శాతం రిజర్వేషన్ కల్పించింది టిడిపి అని అన్నారు. అటువంటి రిజర్వేషన్ను నాటి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు వరకు ఏ ముఖ్యమంత్రి రిజర్వేషన్ తగ్గించలేదని స్పష్టం చేశారు. గత వైసిపి ప్రభుత్వం లో రిజర్వేషన్ 24 శాతానికి తగ్గించి బీసీలకు జగన్ ద్రోహం చేశాడు అన్నారు. రిజర్వేషన్ తగ్గించడం వలన 16 వేల విలువైన పోస్టులను బీసీలు కోల్పోయారన్నారు. వరదల సమయంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు గోదావరి ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అగ్నికుల క్షత్రియుల కష్టాల్లో భాగస్వామ్యం అయ్యారు.

అగ్నికుల క్షత్రియుల జీవితాల్లో మార్పు తీసుకురావాలని అప్పట్లో ఇచ్చిన హామీని నేడు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ రూపంలో అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని ప్రధాన అజెండాగా తీసుకుని బీసీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం



చేశారు.బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన పార్టీ టిడిపి అని, బీసీలు అంటేనే టిడిపి, టిడిపి అంటేనే బీసీ అంటూ అనుబంధం విడదీయలేనిదని వ్యాఖ్యానించారు. సామాన్యులు, బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించిన మహానేత ఎన్టీఆర్ వారసత్వాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గంలోనూ బీసీలకు పెద్దపీట వేస్తూ అటు అభివృద్ధి సంక్షేమాన్ని అందిస్తున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. అందులో భాగంగా పాలకొల్లులో గౌడ శెట్టిబలిజ కళ్యాణ మండపానికి గత టిడిపి ప్రభుత్వంలో కోటి 50 లక్షలు, నేడు కూటమి ప్రభుత్వంలో మరో మూడు కోట్లు నిధులతో నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ప్రతి గ్రామంలోనూ గౌడ శెట్టిబలిజ సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్నిర్మాణాలకు నిదులిచ్చినట్లు చెప్పారు . మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేలా అహర్నిశలు పనిచేస్తున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు.అయన వెంట మామిడి శెట్టి పెద్ది రాజు,అరిమిల్లి శ్రీనివాస్,పీతల శ్రీనివాస్,డీ ఈ కే దుర్గా రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కాపు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### -కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

రాష్ట్రంలోని కాపు సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరఫున కృషి చేస్తామని కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు తెలిపారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలోని గోపాలపురంలో టీడీపీ సీనియర్ నాయకుడు, కాపు ఉద్యమ నేత ఆకుల రామకృష్ణను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాపు జేఏసీ నాయకులతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కాపు కార్పొరేషన్ ద్వారా కాపు, తెలగ, బలిజ వర్గాలకు అందాల్సిన రుణాలు, కాపు రిజర్వేషన్లు, రాష్ట్రవ్యాప్తంగా కాపు సామాజిక వర్గం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంలో కాపు, తెలగ, బలిజ వర్గాల పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాపు కార్పొరేషన్ రుణాల మంజూరుకు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పటికీ, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని గాడిలో పెట్టే దిశగా చర్యలు చేపడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా ముందుకు సాగుతోందని, కాపు కార్పొరేషన్ రుణాల పంపిణీలో ఏర్పడిన జాప్యాన్ని అధిగమించి త్వరలోనే అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్రంలోని కాపు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ ఆకుల రామకృష్ణ, జేఏసీ నాయకులతో కలిసి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాపు జేఏసీ నాయకులు, టీడీపీ నాయకులు, కాపు సంఘ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆశాజ్యోతి పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీలక్ష్మి.

ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు



రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యన్. శ్రీలక్ష్మి ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పనవీడు, తాళ్లమూడిలోని ఆశాజ్యోతి విభిన్న ప్రతిభావంతుల వసతి గృహాన్ని సందర్శించారు ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్ శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ మానసిక విభిన్న ప్రతిభా వంతులను గుర్తించి వసతి గృహాలకు చేర్పించాల్సిన బాధ్యత ప్రతి పౌరుల పైన ఉందని, వారికి పునరావాసం నాణ్యమైన వైద్య ఆహారం మొదలైన వసతులను అందించే అవకాశం ఉంటుందని,కావున ప్రతి ఒక్కరూ అనాథలైన విభిన్న ప్రతిభా వంతులను గుర్తించి, దగ్గర్లోని స్వచ్ఛంద సంస్థలకు లేదా వసతి గృహాలనందు చేర్పించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం ప్రతి రైల్వే స్టేషన్, పోలీస్ స్టేషన్లో విభిన్న ప్రతిభావం తల హక్కులన, ప్రతి పౌరులు వారితో నడుచుకోవాల్సిన ఇది విధానాల యొక్క వివరాలను పొందుపరచాల్సిన ఆవశ్యకత ఉందని తెలియజేశారు. అవసరమైన అర్హత కలిగిన విన్న ప్రతిభావంతులకు ఆధార కార్డు పెన్షన్ మొదలైన సౌకర్యాలు కల్పించడంలో న్యాయ సేవాధికార సంస్థ సహాయపడుతుందని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ ఎమ్ మాధవి లత, ఏలూరి డిస్టిక్ బాలిక సంరక్షణ అధికారిని సిహెచ్ సూర్య చక్రవేణి, ఇన్చార్జి చైర్పర్సన్ చైర్పర్సన్ పీ.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## కారుమూరి సునీల్ కుమార్ అరెస్టుపై వైసీపీ ఆగ్రహం




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు పార్లమెంట్ ఇంచార్జీ కారుమూరి సునీల్ కుమార్ అరెస్టును ఖండిస్తూ ఏలూరు జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైసీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు, ఏలూరు నియోజకవర్గ ఇంచార్జీ మామిళ్ళపల్లి జయప్రకాష్, ఉంగుటూరు నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, చింతలపూడి నియోజకవర్గ ఇంచార్జీ కంభం విజయ రాజు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నాయకులు, కార్యకర్తలపై కక్షపూరిత ధోరణితో అక్రమ కేసులు నమోదు చేస్తూ వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు.రాష్ట్రవ్యాప్తంగా బెల్ట్ షాపులు పెరిగాయని, మద్యం దుకాణాల్లో అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నాయని, వాటిని ప్రశ్నిస్తున్న వారిపై కేసులు పెట్టి అణచివేతకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కారుమూరి సునీల్ కుమార్ అరెస్టు కూడా రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని పేర్కొంటూ, ప్రభుత్వం వెంటనే ఇటువంటి చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

## మందేశ్వర స్వామి ఆలయానికి రూ.3 లక్షల విరాళం

### -స్టీల్ క్యూలైన్స్ ఏర్పాటుకు దాతల ఉదార సహాయం.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

మందపల్లి శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి వారి దేవస్థానంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు స్టీల్ క్యూలైన్స్ ఏర్పాటు కోసం రూ.3 లక్షల విరాళాన్ని దాతలు గ్రంధి రాజేష్, రమా దంపతులు, ఎం/ఎస్ ఇషి స్టీల్ రిసోర్సెస్ ఎల్ఎల్పీ సంస్థ తరఫున అందజేశారు. ఈ విరాళాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమక్షంలో ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భక్తుల సౌకర్యార్థం చేపట్టనున్న స్టీల్ క్యూలైన్స్ ఏర్పాటుకు ఈ విరాళం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. దేవస్థానం అభివృద్ధికి దాతల సహకారం ప్రశంసనీయమని అన్నారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి దాతృత్వం ప్రదర్శించిన గ్రంధి రాజేష్, రమా దంపతులు, ఇషి స్టీల్ రిసోర్సెస్ ఎల్ఎల్పీ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలిచి, ఆలయ అభివృద్ధికి తోడ్పాటునందించాలని ఆకాంక్షించారు.

### అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని

# ఘనంగా నిర్వహించిన ఎన్ఆర్ఐ విశ్వవిద్యాలయం

## యోగాభ్యాసంతో ఆరోగ్య పరిరక్షణపై అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి సమీపంలోని డాక్టర్ ఆర్.వి.ఆర్. ఎన్ఆర్ఐ సాంకేతిక విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత ప్రమాణాల సంస్థ విజయవాడ శాఖ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఛాన్సలర్ ఆర్. వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'యోగాంధ్ర' కార్యక్రమంలో భాగంగా యోగా ప్రాధాన్యాన్ని విద్యార్థులకు చేరవేసే



ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వైస్ ఛాన్సలర్ కె.ఆర్.యస్. సాంబశివరావు మాట్లాడుతూ యోగాభ్యాసం మానసిక ప్రశాంతతను పెంపొందించి ఒత్తిడి నియంత్రణకు దోహదపడుతుందని పేర్కొన్నారు.




భారత ప్రమాణాల సంస్థకు చెందిన ప్రేమ్ సజని పాట్నాల, వివేక్ వర్ధన్ రెడ్డి విద్యార్థుల్లో చురుకుదనం, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో యోగా కీలకమని వివరించారు. మంతెన సత్యనారాయణరాజు ఆరోగ్యాలయం వైద్య బృందం ఆధ్వర్యంలో యోగాసనాలు నిర్వహించగా, వివిధ విభాగాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వాడపల్లి ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### పనుల పురోగతిని పరిశీలించిన దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆలయాన్ని సందర్శించిన ఆయన ఆలయ ప్రాంగణంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వకులామాత అన్నదాన భవన నిర్మాణ పనులు, కోనేరు అభివృద్ధి కార్యక్రమాలు, రథశాల నిర్మాణం, శ్రీనివాస భవన నిర్మాణం, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లు, కార్ పార్కింగ్ ప్రాంతం తదితర పనుల పురోగతిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని కమిషనర్ రామచంద్ర మోహన్ పేర్కొన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, ధర్మకర్తల మం డలి సభ్యులు, ఆలయ సలహాదారు ఎస్. సు బ్బారావు, ఈఈ టి. దుర్గేష్ కుమార్, డీఈ ఉదయ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టికి విద్యారంగ సమస్యలు

## ఆదివాసి టీచర్స్ అసోసియేషన్

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

మండలంలో పర్యటించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డికి నియోజకవర్గంలోని విద్యారంగ సమస్యలపై ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ వినతి పత్రం అందించినట్లు అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తెల్లం రాములు తెలిపారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డి శుక్రవారం బుట్టాయగూడెం మండలంలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ విద్యారంగ సమస్యలపై ఇచ్చిన వినతి పత్రంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల రేషనలైజేషన్, స్టాండర్డైజేషన్ కొరకు జారీ చేసిన మెమోను



ఉపసంహరించాలని, ఆశ్రమ పాఠశాలల్లో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు యధావిధిగా కొనసాగించాలని కోరారు. గురుకుల పాఠశాలల విధులను గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు ఆపాదించరాదని, అదనపు విధులు అయిన నైట్ స్టడీ, నైట్ స్టే మరియు ప్రభుత్వ సెలవు దినాల్లో నిర్వహిస్తున్న విధులను రద్దు చేయాలని విన్నవించారు. .గత ఐూజలో షెడ్యూల్డ్ ప్రాంత అభ్యర్థులకు దక్కవలసిన సుమారు 3వేల ఉపాధ్యాయ పోస్టులు కోల్పోయినందున ఆర్టికల్ 244(1), 5వ షెడ్యూల్ ప్రకారం షెడ్యూల్డ్ ఉద్యోగ నియామకాల చట్టం రూపకల్పనకు కృషి చేసి, రాబోవు ఐూజలో షెడ్యూల్డ్ ప్రాంత అభ్యర్థులకు మరోమారు అన్యాయం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా రమేష్, బుట్టాయిగూడెం మండల కార్యదర్శి కోర్స నాగేశ్వరరావు, సి.ఆర్.టి.అసోసియేషన్ నాయకులు పోలోజు పోసిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### బాబోయ్ వరదలు.....

# నేటికీ వరద సమీక్షా సమావేశం లేదు..

- వరద బాధితులకు పురాణవాసం ఎక్కడ ఏర్పాటు చేశారు.
- వరదలను ఎలా ఎదుర్కోవాలి..
- వరద బాధితులకు నిత్యవసర వస్తువులైన స్టాక్ ని ఎంత నిలువ చేశారు.



ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

మండలంలో జూన్ మొదలైంది అంటే ప్రజల్లో భయం మొదలవుతుంది అది ఏమిటి అంటే మహా గోదావరి పొంగినప్పుడు దానికి ఉపనదిగా ఉన్న శబరి కూడా పొంగుతుంది ఈ రెండు నదులు పొంగడంతో ముందుగా 100 కి 100% ముంపుకు గురయ్యే ప్రాంతం కూనవరం మండలం అలాగే దాని పక్క మండలాలైన వీఆర్ పురం ఎటపాకా చింతూరు కానీ నేటికీ వరదలు వాటిపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాల్సిన అధికారులు నేటికీ కనీసం రానున్న ప్రమాదం గుర్తించి ప్రజలు ఎలా ఎదుర్కోవాలి ఆ సమస్యలను ఎలా సరి చేయాలి అనే సమావేశాన్ని ఏర్పాటు చేయాలి కానీ ప్రతి సంవత్సరం మే నెల చివరి వారంలో లేదా జూన్ మొదటి వారంలో ఒక సమావేశం ఏర్పాటు చేసి వరదబాధితుల సమస్యలు వాటి పరిష్కారం గురించి తెలుసుకొని ఉన్నత అధికారులకు నివేదిక పంపించడం జరుగుతుంది, నేటికీ కూడా జూన్ నెల పూర్తి కావస్తున్న రానున్న వరదలకు ఏమి సహాయక సిబ్బందిని ఏర్పాటు చేశారు ఎంత నిత్యవసర( బఫర్ స్టాక్) సరుకులు నిలువ చేశారు వరద బాధితులకు పునరావాసం ఎక్కడ కేటాయించారు ఎలా తరలిస్తారు అనే దానిపై ప్రజల్లో ఎవరికీ కూడా తెలియకపోవడంతో ప్రజలందరూ భయాందోళనకు గురవుతున్నారు తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం ప్రజల నుండి సమస్యలను తెలుసుకొని నివారణ చర్యలు ఎలా చేపట్టాలో వారికి తెలియజేశారని ఈ విషయంపై వరద సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.. ఈ విషయం పై తాసిల్దార్ వివరణ కోరగా కలెక్టర్ ఆదేశాల అనుసారం రానున్న రెండు మూడు రోజుల్లో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శనివారం 20 జూన్ 2026


## ప్రభుత్వ వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించాలి

### -అద్దె భవనాలకు పక్కా భవనాలు నిర్మించాలి

### -ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

### -ఎ.ఎస్.డబ్ల్యుకు పిడిఎస్ యూ వినతి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం డివిజనల్ సంక్షేమ వసతి గృహాల అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ బాబావలి మాట్లాడుతూ, హిందూపురం డివిజన్ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇవ్వాల్సిన బెడ్ షీట్లు, ప్లేట్లు, యూనిఫామ్, నోటు పుస్తకాలను వెంటనే పంపిణీ చేయాలని కోరారు. ముఖ్యంగా అద్దె భవనాలలో నడుపుతున్న ప్రభుత్వ వసతి గృహాలకు పక్కా భవనాలను ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ హాస్టల్ వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని, హాస్టల్ విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలన్నారు. అదే విధంగా నిత్యావసర ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థుల సమస్యను పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు నాగేంద్ర, మహేష్, జనార్ధన్, హరికృష్ణ, నరసింహ, సురేష్, నందీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్టీమ్ ఇంజిన్ రైలులో ప్రయాణించే అవకాశం దక్కడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది: ఎంపీ అంబిక



ప్రజాభూమి ప్రతినిధి అనంతపురం

హిమాలయ పర్వతాల రాణిగా పేరుగాంచిన డార్జిలింగ్లో ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో (7,407 అడుగుల ఎత్తున) నిర్మించబడిన చారిత్రాత్మక రైల్వే మార్గంలో నేటికీ పరుగులు తీస్తున్న స్టీమ్ ఇంజిన్ రైలులో ప్రయాణించే అవకాశం దక్కడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మరపురాని అనుభూతిని కలిగించిందన్నారు. ఎంపీ దంపతులు శుక్రవారం అద్భుతమైన ప్రకృతి సోయగాల మధ్య జీవిస్తున్న ఇక్కడి ప్రజల జీవన విధానం ఎంతో స్ఫూర్తిదాయకంగా అనిపించిందన్నారు. క్లిష్టమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూ, ప్రధానంగా టీ తోటలు మరియు పర్యాటక రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారి కష్టజీవితం మనసును తాకుతుందన్నారు. అన్ని కష్టాలను ధైర్యంగా ఎదుర్కొంటూ, ప్రకృతిని ప్రేమిస్తూ, ఇక్కడికి వచ్చే ప్రతి యాత్రికుడిని ఆత్మీయంగా ఆహ్వానిస్తూ చిరునవ్వుతో సేవలందించే వారి ఆతిథ్య భావం నిజంగా అభినందనీయం అన్నారు. డార్జిలింగ్ అందాలు మాత్రమే కాదు, ఇక్కడి ప్రజల ఆత్మీయత కూడా నా మనసులో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.

## ఓటరు నమోదు పట్ల అప్రమత్తంగా ఉండాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఓటరు నమోదు పట్ల వైకాపా శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి సూచించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఓటర్ల నమోదుపై పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గుడ్డంపల్లి వేణురెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక ఓటర్ల నమోదులో భాగంగా మండల, పట్టణ కన్వీనర్లు, బూత్ పరిశీలకులు, పట్టణ, మండల బూత్ కన్వీనర్లు ప్రతిరోజు పోలింగ్ బూత్ బిఎల్ఓలతో కలిసి బిఎల్ఏ లు ఎన్యుమరేషన్ ఫారాలను ప్రతి ఒక్కరికి అందించి ఓటు హక్కును కాపాడే విధంగా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల అధ్యక్షులు, నాయకులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం రచయితల సంఘం ప్రధానకార్యదర్శిగా ఉమర్ ఫారూఖ్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర ముస్లిం రచయితల సంఘం కార్యవర్గ సమావేశంలో కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ను ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముస్లిం రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు ప్రముఖ కవి కరీముల్లా అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధ్యక్షులుగా గుంటూరుకు చెందిన అబ్దుల్ హకీం, ప్రధాన కార్యదర్శిగా నంద్యాలకు చెందిన అబ్దుల్ సమద్, ఉపాధ్యక్షులుగా మండపేటకు చెందిన ముహమ్మద్ షరీఫ్, సహాయం కార్యదర్శిగా ఈవేమనా రఫీ, కోశాధికారిగా బషీర్ అహ మ్మద్, మహిళా కార్యదర్శులుగా బషీరున్నిసా బేగం, ఖుర్షీద్ బేగం, నసీమా బేగం, కార్యదర్శులుగా యస్. యం. సుభానిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ, ముస్లిం విద్యాభివృద్ధికి, సామాజిక చైతన్యానికి, మత సామరస్యానికి, లౌకిక విలువల పరిరక్షణకు, తెలుగు భాషాభివృద్ధికి, రాజ్యాంగ విలువలకు కట్టుబడి ముస్లిం రచయితల సంఘం పని చేస్తుందని తెలిపారు. ఇప్పటికే పలు జిల్లాల్లో జిల్లా శాఖలు ఉన్నాయని, లేని చోట జిల్లా కన్వీనర్లు, కార్యవర్గ ఎన్నిక నిర్వహించనున్నట్లు ప్రకటించారు. వివిధ సందర్భాలను బట్టి కవిసమ్మేళనాలు, కవిత్వం, కథ, వ్యాసాల, శిక్షణ తరగతులు, సెమినార్లు నిర్వహిస్తామని తెలిపారు. త్వరలో రాష్ట్ర మహాసభలు నిర్వ హించనున్నట్లు తెలిపారు త్వరలో జాతీయ అధ్యక్షులు కరీముల్లా, అధ్యక్షులు అబ్దుల్ హాకీం, ప్రధాన కార్యదర్శులు అన్ని జిల్లాలో పర్యటించనున్నట్లు తెలిపారు.

## అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య.



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలం లోనిమడుగు పల్లి గ్రామానికి చెందిన కామిశెట్టి చంద్రమోహన్ వయసు 40 సంవత్సరాలు తండ్రి పెద్ద వెంకటస్వామి బలిజ కులం అను అతను అతని పొలంలో బోర్లు వేయడానికి మరియు అరటి పంట కొరకు గ్రామంలో అధిగా అప్పులు చేసి, అప్పులు బాధ తట్టుకోలేక, జీవితంపై విరక్తి చెంది తనంతట తానుగా గురువారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో ఇంటి వద్ద అరటికాయలు మాగ పెట్టడానికి వాడు పురుగుల మందు తాగి అపస్మారస్థితిలోకి వెళ్ళగా అది గమనించిన అతని భార్య మరియు బంధుమిత్రులు అతనిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా 19వ తేదీ తెల్లవారుజామున 05:20 గంటలకు చికిత్స పొందుతూ మరణించడం జరిగిందని అతని భార్య కామిశెట్టి శాంతి, వయసు 38 సంవత్సరాలు, ఆమె ఇవ్వబడిన ఫిర్యాదు మేరకు పుట్లూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడమైనది ఎస్సై తెలిపారు. ప్రస్తుతం కేసు విచారణలో ఉందని ఎస్ఐ సురేంద్రబాబు తెలిపారు.

# అనంతపురంలో ఘనంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ సభ..

### - : ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ఉమ్మడి కర్నూలు జిల్లా వరకు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు

### - : ఇచ్చిన ప్రతి మాటని నిలుపుకునే ప్రయత్నం చేస్తున్నాం.. - ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తాం..

### - : రూ.40 వేల కోట్లతో రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద, హార్టికల్చర్ హబ్ మీద రాబోయే మూడేళ్లలో ఖర్చు పెట్టబోతున్నాం..- : తుంగభద్ర డ్యాం మొత్తం గేట్లన్నీ కూడా ఒకే సీజన్ లో నాలుగు నెలల్లో మార్చాం





ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి దిగ్విజయంగా రెండేళ్ల పాలన పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం రాష్ట్రంలో 2 ఏళ్ల నమ్మకం.. అభివృద్ధి.. సంక్షేమం పేరుతో అనంతపురం జిల్లా కేంద్రంలో జాతీయ రహదారిలోని కక్కలపల్లి రోడ్డులో ఉన్న నీలం రాజశేఖరరెడ్డి కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి జిల్లా ఇంచార్జి మంత్రి టి.జీ భరత్, రాష్ట్ర ఆర్థిక ఉ ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన పీఎం సూర్యఘర్, జలధార, స్కిల్ డెవలప్మెంట్, హెచ్ఎన్ఎస్ఎస్, మైక్రో ఇరిగేషన్, హార్టికల్చర్, అన్నా క్యాంటీన్, దీపం-2, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మెగా డీఎస్సీ, పెన్షన్స్, స్త్రీశక్తి, తదితర పథకాలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రులు, ఎమ్మెల్యేలు పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి జిల్లా ఇంచార్జి మంత్రి టి.జీ భరత్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ఉమ్మడి కర్నూలు జిల్లా వరకు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. డిఫెన్స్, ఆటోమోటివ్, సోలార్ కి సంబంధించిన మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు వచ్చేదానికి అవకాశం ఉందన్నారు. అనంతపురం జిల్లాలో సరళ ఏవియేషన్ దాదాపు 330 కోట్లతో ఏర్పాటు చేసే పరిశ్రమకు ఎస్.ఐ.పి.బి లో క్లియర్ చేయడం జరిగిందని, కళ్యాణదుర్గం పరిధిలోని తిమ్మసముద్రంలో అది రావడం జరుగుతోందన్నారు. పుట్టపర్తిలో అంకా ప్రాజెక్ట్ దాదాపు కొన్ని ఏళ్ళలో లక్ష కోట్లు పైన పెట్టుబడులు వస్తుందని, వేలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. ఈనెల 25వ తేదీ నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు రెండేళ్ల కార్యక్రమాలు ప్రతి ఇంటికి తట్టి ఒక ఐదు నిమిషాలన్నా కేటాయించి వారికి వివరించాలన్నారు. ఇందులో ప్రతి ఒక్క నాయకులు పాల్గొనాలన్నారు. ఎస్.ఐ.ఆర్ కూడా ఎంతో ముఖ్యమని, ఇందులో డూప్లికేట్స్, డెత్ లు ఇవన్నీ కూడా గుర్తించి దొంగ ఓట్లు ఉన్నవన్నీ తీయడం అనేది మన బాధ్యత అన్నారు. వెస్ట్ బెంగాల్ లో దాదాపు 75 లక్షల ఓట్లు తీసేయడం జరిగిందని, అవన్నీ కూడా దొంగ ఓట్లు తీసేసిన తర్వాతే కరెక్ట్ ఓట్లు పెట్టిన తర్వాతనే అక్కడ బిజెపి రావడం జరిగిందన్నారు. దేశానికి నరేంద్ర మోడీ ప్రధానిగా ఉండడం చాలా అదృష్టం అని, ఇరాన్ యుద్ధం జరుగుతోందని, ఆ నేపథ్యంలో పలు దేశాల్లో చాలా రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఇక్కడ ప్రధాని మోడీ గారు ఉండడంతో అవన్నీ సమస్యలు లేకుండా ప్రశాంతంగా ఉందన్నారు. తమ ప్రభుత్వం 20 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా సాధనగా మంత్రి లోకేష్ కూడా చాలా కష్టపడుతున్నారన్నారు. మన రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకుపోవాలని, వన్ ఆఫ్ ది టాప్ స్టేట్స్ ఉండాలని, కుప్పం నియోజకవర్గం బాగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో మేము రాజకీయాల్లో వచ్చామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కూటమి ప్రభుత్వానికి గత ఎన్నికల్లో మాదిరిగా ఘన విజయాన్ని వచ్చేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఐదేళ్లు పోరాడితే ఇవాళ రెండేళ్ల నమ్మకాన్ని సాధించుకున్నామని, మరో పదేళ్ల పాటు ఈ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. పల్లె పల్లెల్లోనూ యుద్ధం జరిగితే ఐదేళ్ల పాటు ఈరోజు ఈ వేదిక మీద ఉన్న వాళ్లందరం కూడా ఎమ్మెల్యేలుగా ఉన్నామన్నారు. జిల్లాలో తాను 30 ఏళ్ల రాజకీయాన్ని చూశానని, నన్ను నిలబెట్టినటువంటి నాయకత్వం గ్రామ స్థాయిలో ఉంది అనేటటువంటిది గుర్తుచేస్తా ఉన్నానని, ఇది ప్రతి ఒక్కరు కూడా గుర్తు పెట్టుకోవాల్సినటువంటి అవసరం ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కొన్ని ప్రలోభాలు వస్తాయి, వాటికి దూరంగా ఉండాల్సినటువంటి అవసరం ఉందన్నారు. ప్రజలు మనకు ఓట్లు వేశారని, అందరికీ పని చేయాలని, కానీ ముందు కష్టపడి పనిచేసిన వారు అయిన తర్వాతే మిగిలిన వాళ్ళకి పనులు చేద్దామన్నారు. క్షేత్ర స్థాయికి ఎంత దగ్గరగా ఉంటే మనం అంత బలంగా ఉంటామని, ఈనెల 25 నుంచి 45 రోజుల పాటు క్షేత్ర స్థాయిలో పల్లె పల్లెకీ, గడప ఇంటింటి తలుపుని తట్టి ప్రతి గుండెని పలకరించే రకంగా కార్యక్రమాన్ని మంత్రి లోకేష్ రూపొందించారన్నారు. తొందరలోనే ఆ ఊరికేం చేశాం, మండలానికి ఏం చేశాం, జిల్లాకి ఏం చేశాం అనేటటువంటి కరపత్రాలు తీసుకొని ప్రతి ఒక్కరిని పలకరించాల్సినటువంటి బాధ్యత మన మీద ఉందన్నారు. క్షేత్రస్థాయికి వెళ్తేనే సమస్యలు తెలుస్తాయని, సమస్య ఉందని ఎప్పుడూ దూరం పోవద్దు, సమస్యకి ఎదురు పోదాం, ఆ సమస్యని పరిష్కారం చేద్దాం అని, ఆ చేసే దమ్ము, ధైర్యం మనకు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని, రాయలసీమను మళ్లీ రాళ్ల సీమగా మార్చేశారని, ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టులో ఒక్క గంప మట్టి తీయలేదు, ఒక్క మీటరు కాలువ తవ్వలేదన్నారు. రాయలసీమ లిఫ్ట్ వల్ల అనంతపురం జిల్లాకు ఎన్ని వేల ఎకరాలకు నీళ్లు వస్తాయో, ఏ తాలూకాకు వస్తాయో చెప్పండి అని ప్రతిపక్షాన్ని ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్ గత ప్రభుత్వంలో ఆగిపోయిందని, గొడ్డలి పార్టీ సమాజానికి హానికరం అని అన్నారు. కూటమి వన్స్ ఎగైన్, కూటమి అగైన్ అండ్ అగైన్ అని అన్నారు. జిల్లా రుణం తీర్చుకునేటటువంటి ప్రయత్నం చేస్తా ఉన్నామని, నేను మంత్రిగా జిల్లాలో అడుగుపెట్టిన రోజున, ఈ జిల్లాకు కూలీగా పనిచేస్తానని చెప్పానని, ఈరోజు కూడా ఒక కూలీలాగానే పనిచేస్తానన్నారు. గతంలో రాష్ట్రంలో ఖర్చుపెట్టినటువంటి సొమ్ముని ఒక్క హంద్రీ-నీవా ప్రాజెక్ట్ మీద సంవత్సరంలో ఖర్చుపెట్టామని, పనిని దాదాపు రెట్టింపు చేశాం అని, ఆరు మోటార్లు నడిచే దగ్గర 12 మోటార్లు నడిచేలాగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చేసిందన్నారు. రెండో సంవత్సరం కూడా అంతే స్థాయిలో ధనాన్ని, నిధులను కేటాయించామన్నారు. ఖచ్చితంగా వచ్చే ఎన్నికల లోపల ఈ జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్టును కూడా పూర్తి చేసి చూపిస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటో నాకు తెలుసు అని, వచ్చే ఆదాయం మొత్తం కూడా జీతాలకే సరిపోతా ఉందని, కేంద్రం నుంచి వచ్చే డబ్బులు మొత్తం గత ప్రభుత్వం చేసినటువంటి అప్పులకో, అప్పుల వడ్డీలకో కట్టడానికి సరిపోతూ ఇంకా రెండు వేల కోట్లు తక్కువ వచ్చేటువంటి పరిస్థితులు ఉన్నాయని, సూపర్ సిక్స్ హామీలని అమలు చేసేందుకు, ఇరిగేషన్ ప్రాజెక్టులని, రోడ్లని, స్కూళ్లని, హాస్పిటళ్లని అభివృద్ధి చేసేందుకు దేశ ప్రధాని మోదీ మా వెనక నిలబడి సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన నమ్మకం ముందుకు నడిపిస్తోందన్నారు. ఒక కుటుంబంలో ఐదు మంది ఉంటే ఐదు మంది పిల్లలకు తల్లికి వందనం ఇచ్చామని, రేపు సాయంత్రం ఐదు గంటలకి మళ్ళీ అన్నదాత సుఖీభవ ఇవ్వబోతున్నామన్నారు. మాటకి కట్టుబడేటువంటి ప్రభుత్వం ఇది అన్నారు. ఎంత కష్టమైనా సరే, తల తాకట్టు పెట్టైనా సరే, ఈ రోజు ఇచ్చినటువంటి ప్రతి మాటని నిలుపుకునేటువంటి ప్రయత్నం చేస్తామన్నారు. రాయలసీమలో 40 వేల కోట్లతో రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద, హార్టికల్చర్ హబ్ మీద రాబోయేటువంటి మూడేళ్లలో ఖర్చు పెట్టబోతా ఉన్నామన్నారు. ఖచ్చితంగా పోలవరాన్ని పూర్తి చేసి తీరుతామని, రాయలసీమలో ఉన్నటువంటి ప్రాజెక్టుల అన్నింటికీ కూడా కేంద్రం ఇప్పటికే సానుకూలంగా స్పందించిందని, హార్టికల్చర్ హబ్ పేరుతో 40 వేల కోట్ల ప్రాజెక్టుకి కేంద్ర సహకారంతో మనం మంజూరు చేసుకుని వస్తున్నామన్నారు. అవకాశం ఉన్న ప్రతి ఎకరాకు డ్రిప్ ఇరిగేషన్ ఇవ్వబోతున్నామన్నారు. ఇబ్బందులన్నింటినీ అధిగమించబోతున్నామని, సీఎం చంద్రబాబు వచ్చారు కాబట్టే ఇవాళ రాష్ట్రం గాడిన పడిందన్నారు. దేశానికి వంద కోట్లు పెట్టుబడులు వస్తే, అందులో 25 కోట్లు ఆంధ్రప్రదేశ్కు వస్తోందన్నారు. అత్యంత ఆధునికమైనటువంటి ఫైటర్ జెట్ని పుట్టపర్తిలో తయారు చేయబోతా ఉన్నామన్నారు. ఇది ఎంత గొప్ప చరిత్ర అని అంటే, దేశం మొత్తం మీద కూడా 70, 80 సంవత్సరాలలో ఒకే సీజన్ లో ఇట్లాంటి మార్పు జరగలేదని తెలుసుకున్నటువంటి కేంద్ర జలవనరుల శాఖ మంత్రి ఆయనే స్వయంగా "నేను ఆ ప్రాజెక్టుకు వస్తాను, దాన్ని ప్రారంభించడానికి" అని చెప్పారని, ఈ నెల 25వ తేదీన కేంద్ర జలవనరుల శాఖ మంత్రి, ఇతర ముఖ్యమంత్రుల సమక్షంలో ప్రారంభిస్తున్నారని, రాయలసీమ ప్రాజెక్టులకు ఇచ్చేటువంటి ప్రాధాన్యతకు ఇంతకన్నా మరేం సాక్ష్యం కావాలన్నారు. ఇవాళ గర్వంగా మీరు ఊర్లో కాలర్ ఎగరేసుకుని పనిచేసేలా, పనిచేయడానికి చంద్రబాబు నాయుడు టీమ్ పనిచేస్తుందన్నారు. వచ్చే జూలై నెలలో మళ్ళీ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏ రోజు పెడితే దానికి ఒకరోజు ముందుగానే తల్లికి వందనాన్ని కూడా పూర్తిగా విడుదల చేస్తామన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో, మత్స్యకార భరోసా ఏ కార్యక్రమాన్ని కూడా ఆపమని, రాయలసీమ ప్రాజెక్టులని నిలబెడతామన్నారు. ఈ కార్యక్రమంలో అహుడా చైర్మన్ టిసి.వరుణ్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, ఏపీ వికలాంగుల కార్పొరేషన్ సంస్థ చైర్మన్ గడిపూటి నారాయణస్వామి, ఏపీ వీర శైవ లింగాయత్ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఛైర్మన్ స్వప్న, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్, ఆరె కటిక వెల్ఫేర్ చైర్మన్ హరికృష్ణరావు, అనంతపురం మార్కెట్ యార్డు ఛైర్ పర్సన్ బల్లాపల్లవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జునరెడ్డి, ఇంచార్జి ఆర్డీఓ రామ్మోహన్, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మేలైన పద్ధతులు పాటిస్తే లాభసాటిగా వ్యవసాయం

### -వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కృష్ణయ్య



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రైతులు వ్యవసాయంలో మేలైన పద్ధతులను పాటించడం ద్వారా లాభసాటిగా మార్చుకోవచ్చని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కృష్ణయ్య పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం హిందూపురం మండలం చలివెందల రైతు సేవా కేంద్రం పరిధిలో రైతు గోపీనాథ్ 2 ఎకరాల పొలంలో పిఎండిఎస్ పద్ధతిలో విత్తనశుద్ధి, విత్తు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎల్నినో వాతావరణ పరిస్థితులకు పెల్లిటైజ్డ్ పిఎండిఎస్ పద్ధతి ద్వారా పరిష్కారాన్ని రైతులకు వివరించారు. ఈ సందర్భంగా 25 రకాల విత్తనాలు కంది, అలసంద, గోరుచిక్కుడు, అనుములు, సజ్జలు, ఆకుకూర విత్తనాలు, కూరగాయ విత్తనాలు మొదలైన వాటికి ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, బంక మట్టి, బూడిద కలిపి విత్తన శుద్ధి చేసి విత్తారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ, పిఎండిఎస్ పద్ధతి పాటించడం వల్ల భూమి సారవంతం కావడమే కాకుండా రైతులకు నిరంతర ఆదాయం, భూమి మెరుగుపరచడం, 365 రోజులు పంట ఉండటం, మెరుగైన మొలకెత్తడం, కలుపు నివారణ, కరువు తట్టుకునే శక్తి రైతులకు ఉంటుందని తెలిపారు. ఈ పద్ధతి ద్వారా విత్తనం వేసుకోవడం వల్ల రైతులు నిరంతరంగా ఆదాయం లభించడమే కాకుండా ఆరోగ్యంగా, ఆర్థికంగానూ మెరుగు పడటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దామోదరమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ శివానంద నాయక్, ఈఓఆర్ డి శివకుమార్ , చలివెందుల పంచాయతీ ప్రత్యేక అధికారి సుధీంద్ర కుమార్, ఎపిసిఎన్ఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ రవి, ఉద్యాన శాఖ అధికారి మహేష్ , పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఆదిశేషులు, ఎపిఓ లలిత, పశు వైద్యాధికారి రాధిక, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను అన్ని విధాలా ఆదరించాలి

### -ఉపకరణాల పంపిణీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగులను అన్ని విధాలా ఆదరించాలని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని భవిత కేంద్రంలో హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు, పరిగి మండలాల విభిన్న ప్రతిభావంతులకు ఎంఈఓలు గంగప్ప, ప్రకాష్, ఐఈడి కోఆర్డినేటర్ పుల్లన్నలతో కలిసి అవసరమైన ఉపకరణాలను 142 మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ, దివ్యాంగులు ధైర్యంగా ఉండాలని సూచించారు. స్టీఫెన్ హాకింగ్ లాంటి గొప్ప వ్యక్తులు కూర్చుని విశ్వం గురించి తెలిపారని వివరించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్ మాట్లాడుతూ, దివ్యాంగ పిల్లలను మీకు ఇవ్వడం ఒక వరమని, ఓపికను పరీక్షించడానికి దేవుడు ఇచ్చాడని, తప్పకుండా వాళ్లకు మంచి భవిష్యత్తు వస్తుందని తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ, నికిఉజీసిక్, వస్టీఫెన్ హాకింగ్, మనప్రాంతపు సేవా మందిరం రమేష్, డాక్టర్ సంజీవరాయ శర్మ ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఐఈడి కోఆర్డినేటర్ పుల్లన్న మాట్లాడుతూ, జాతీయస్థాయి రాష్ట్రస్థాయిలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. ఈ దివ్యంగా ఉపకారణాలు వాడుకొని పిల్లల అభివృద్ధి బాగా సాధించవచ్చునని తెలిపారు. ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు కూడా ఇది ఇవి ఉపయోగపడతాయని తెలిపారు. ఉపకరణాలు పంపిణీ తర్వాత 200 మంది విద్యార్థులు, తల్లిదండ్రులకు పాంచజన్య శ్రీనివాసులు భోజనం సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో దీక్ష కోఆర్డినేటర్ బాబాఖాన్, భవిత లలిత, నందిని, నరసమ్మ సమగ్ర శిక్ష సిబ్బంది లక్ష్మన్న, మంజునాథుడు, గంగమ్మ, నరసింహులు పాల్గొన్నారు.

## ఫాదర్ స్ఫూర్తిగా చంద్రశేఖర్ కు తెలుగు వెలుగు సత్కారం




ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 17వ వర్ధంతి తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక లెక్చరర్స్ కాలనీలోని శుక్రవారం తెలుగు వెలుగు కార్యాలయంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ మానవతావాది రక్తదాతల కన్వీనర్ తరిమెల అమరనాథరెడ్డి , కవులు సామాజిక కార్యకర్తలు అయన ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్ఫూర్తితో ఒక మానవతావాదిగా నిత్యం అన్నదానం వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న చంద్రయాన్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మోచి చంద్రశేఖర్ కు తెలుగు వెలుగు సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు అమర్నాథ రెడ్డి, ఉమర్ అలీషా సాహిత్య సమితి నాయకులు షేక్ రియాజుద్దీన్, ద్విభాషా కవి డాక్టర్ జూటూరు షరీఫ్, టీవీ రెడ్డి మాట్లాడుతూ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ తన జీవిత మంతా పేద ప్రజల అభివృద్ధి కోసం ఏ విధంగా పాటుపడ్డారో అదే స్ఫూర్తితో కొందరైన మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలకు చేయడం, మానవసేవే మాధవసేవ అంటూ చంద్రశేఖర్ గత అనేక సంవత్సరాలుగా నిత్యం అన్నదానము, మైనార్టీల కోసం పండుగలకు నిత్యవసర సరుకులు పంపిణి, మెడికల్ క్యాంపులు వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అటువంటి సేవా తత్పరులను ప్రముఖుల వర్ధంతి జయంతుల సందర్భంగా సత్కరించి ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో, సంస్కృత అధ్యాపకులు ఆశావాది సుధామ వంశీ,బాలకృష్ణ, సత్యం, తెలుగు వెలుగు కార్యదర్శులు జ్యోతి, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

వైయస్ఆర్ కడప, శ్రీ అన్నమయ్య 7

శనివారం 20 జూన్ 2026

# ఈపంట నమోదు,ఎరువుల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలి

## వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలి -వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి.

ప్రజాభూమి,పులివెందుల



వ్యవసాయశాఖ సిబ్బంది రైతులకుఅందుబాటులో ఉంటూ ఈ పంట నమోదు ఎరువుల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని రోడ్డు, భవనాల శాఖ అతిథి గృహం సమావేశ మందిరంలో రైతు సేవా కేంద్రాల సిబ్బందికి ఈ పంట నమోదు మరియు పారదర్శక ఎరువుల పంపిణీ కొరకై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ ఈ పంట నమోదు, ఎరువులు పంపిణీ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఎటువంటి తప్పిదాలకు అవకాశం లేకుండా సిబ్బంది అందరూ అందుబాటు లో ఉండాలని, అదేవిధంగా రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచి రైతులు పండించే పంటలను ఎప్పటికప్పుడు ఈ పంటలో నమోదు అయ్యేలాగా చర్యలు తీసుకోవా లని తెలియజేశారు. జిల్లా రిసోర్స్ పర్సన్ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ పంట నమోదు, పారదర్శక ఎరువుల పంపిణీ కొరకై ఆన్లైన్ విధానాన్ని సిబ్బందికి క్లుప్తంగా వివరించి తద్వారా రైతులకు ఎరువులు పంపిణీ కార్యక్రమాన్ని సక్రమంగా జరిగేలాగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు అదేవిధంగా చక్రాయపేట, వేంపల్లి, వేముల ,పులివెందుల, లింగాల మండలాలకు సంబంధించిన అధికారులు రైతు సేవ కేంద్రాల సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు అందజే శారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు చెన్నారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బాలగంగా ధర్ రెడ్డి ,ఓబులేసు, రమేష్ టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారులు రాఘవేంద్ర రెడ్డి, దీప తదితరులు పాల్గొన్నారు.

# సిద్దవటం తహసీల్దారు ను ఘనంగా సత్కరించిన జనసేన నాయకులు

## - ఓటర్ల జాబితా వెరిఫికేషన్ పారదర్శకంగా నిర్వహించాలని వినతి



ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రమైన సిద్ధవటంలో తహసీల్దార్ విజయ్ కుమార్‌ను జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి క్రిష్ణ ఆదేశాల మేరకు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో జనసేన నాయకులు ఘనంగా సత్కరించారు. శాలువ కప్పి సన్మానించి తిరుమల వెంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. రైతులకు సంబంధించిన భూ సమస్యలు, రెవెన్యూ సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం జనసేన నాయకులు దేరంగుల శ్రీకాంత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో జరుగుతున్న ఓటర్ల జాబితా వెరిఫికేషన్ (సర్) కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. గ్రామాల్లో మరణించిన ఓటర్లు, ఇతర ప్రాంతాలకు తరలిపోయిన కుటుంబాలు, వివాహం అనంతరం ఇతర ప్రాంతాలకు వెళ్లిన యువతులు, డబుల్ ఎంట్రీలు వంటి అంశాలను బీఎల్ఓలు ఇంటింటి పరిశీలన ద్వారా గుర్తించి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన నూతన ఓటర్లను చేర్చడంతో పాటు, ఏ బూత్ పరిధిలో నివాసం ఉంటున్నారో అదే ప్రాంతంలో ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దొంగ ఓట్లకు తావులేకుండా ఓటర్ల జాబితా శుద్ధి జరిగేలా బీఎల్ఓలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని తహసీల్దార్‌ను కోరారు. దీనిపై తహసీల్దార్ విజయ్ కుమార్ స్పందిస్తూ సర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని ఇప్పటికే బీఎల్ఓలకు ఆదేశాలు ఇచ్చామని, మరోసారి స్పష్టమైన సూచనలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీలేఖ భర్త, జనసేన నాయకుడు దేరంగుల శ్రీకాంత్, రాష్ట్ర జనసేన పార్టీ చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా (బాబీ), జనసేన సీనియర్ నేత అతికారి చిన్న వెంకటయ్య, టీడీపీ తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా సుధీర్ రాయల్, ప్రముఖ జ్యోతిష్య పండితులు అనుమల చంద్రశేఖర్ స్వామి, నరేష్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా పోలీస్ సిబ్బంది డ్రైవర్లకు పలు సూచనలు

## వాహనాలు,డ్రైవర్ల ఫిట్ నెస్ తోనే సురక్షిత ప్రయాణం సాధ్యం - ట్రాఫిక్ సీఐ ప్రసాద్ రావు





ప్రజాభూమి,పులివెందుల

మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ ప్రసాద్ రావు హెచ్చరించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్ సూచనలతో పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లకు ట్రాఫిక్ సీఐ ప్రసాద్ రావు విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకు ని రోడ్డు భద్రతా నియమాలను తప్పకుండా పాటించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులను బస్సుల్లో ఎక్కించే సమయంలో, అలాగే దింపే సమయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిం చాలని సూచించారు. అదేవిధంగా ప్రతి పాఠశాల బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఎమర్జెన్సీ డోర్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. వాహనాలకు సంబంధించిన ఫిట్‌నెస్ సర్టిఫికేట్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్‌సీ), డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని డ్రైవర్లకు సూచించారు.ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ ప్రసాద్ రావు హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశ, రాష్ట్ర ప్రయోజనాలకు అవసరం

## - ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

## - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశ, రాష్ట్ర ప్రయోజనాలకు అవసరమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాల్సిన చారిత్రక అవసరం ప్రస్తుతం ఎంతైనా ఉందన్నారు. రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలను శుక్రవారం స్థానిక పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ విలక్షణమైన నాయకుడని, ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసిన త్యాగశీలి అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్, దుగరాజపట్నం ఓడరేవు వంటి అంశాలు నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నాయకత్వం వహిస్తున్నారని అన్నారు. దేశంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి సమస్యలు పెరుగుతున్నాయని విమర్శించారు. దేశ, రాష్ట్ర శ్రేయస్సు కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని, ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లక్ష్య సాధనకు కృషి చేయాలని తులసిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి సిద్ధేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం..

## - బోర్డు సమావేశంలో చర్చించి నిధుల ఏర్పాటుకు చర్యలు:

## శ్రీశైలం బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల అభివృద్ధికి సహకారం అందించాలని కోరుతూ.. నాయకులు శుక్రవారం రాజంపేటలో శ్రీశైలం బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడును కలిసి వినతిపత్రం అందించారు. సిద్ధవటం బీజేపీ మండల అధ్యక్షుడు మంగేరి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో జ్యోతి గ్రామంలోని సిద్ధేశ్వర ఆలయ అభివృద్ధి, అలాగే సిద్ధవటం పెన్నా నది ఒడ్డున ఉన్న శివాలయ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా జ్యోతి సిద్ధేశ్వర ఆలయ ప్రాంగణంలో ప్రహరీ గోడ నిర్మాణం, ఆలయ గోపురం అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరగా, బోర్డు సమావేశంలో చర్చించి దేవాలయాల అభివృద్ధికి సహకరిస్తామని పోతుగుంట రమేష్ నాయుడు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కాకర్ల భాస్కర్ రెడ్డి, జ్యోతి రాజారెడ్డి, మాధవరం ఆనంద్ మోహన్ రావు, రాజేంద్ర ప్రసాద్, జంగాలపల్లి ముసలి బాలకృష్ణ రెడ్డి, బత్తల శ్రీధర్, కమ్మపాలెం కాశి, దిగువపేట శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధవటం సీహెచ్‌సీని తనిఖీ చేసిన జిల్లా అధికారి

## - రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచనలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రమైన సిద్ధవటం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను శుక్రవారం కడప జిల్లా కమ్యూనిటీ హెల్త్ సూపరింటెండెంట్ అధికారి హిమదేవి తనిఖీ చేశారు. వైద్యశాలలోని అన్ని విభాగాల గదులను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రి ఆవరణంలో పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రోగులకు వైద్య సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని, పోస్టుమార్టం గది నిర్మాణానికి త్వరలో చర్యలు తీసుకుని అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ చిరంజీవిరెడ్డి, డాక్టర్ ప్రకాష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మనసు ప్రశాంతతకు.. శరీర దృఢత్వానికి యోగా ఎంతో అవసరం

## - యోగా ఆరోగ్యకరమైన జీవన విధానానికి మార్గం- ప్రిన్సిపాల్ డా. ఉషశ్రీ

ప్రజాభూమి, వేంపల్లె



మనసు ప్రశాంతతకు, శరీర దృఢత్వానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉషశ్రీ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఉషశ్రీ మాట్లాడుతూ యోగా అనేది కేవలం ఒకరోజు చేసే వ్యాయామం కాదని, అది ఆరోగ్యకరమైన జీవన విధానమని తెలిపారు. యోగా ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాల పీడీ తేజేంద్ర విద్యార్థులకు వివిధ యోగాసనాలను అభ్యాసం చేయించి, వాటి ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-2 పీఓ డా. మల్లీశ్వరమ్మ, డా. ఎల్. నాగలక్ష్మిదేవి, కిరణ్మయి, డా. మాధవరావు, డా. సుధాకర్, డా. గంగాధర్, డా. సతీష్, టీవీ అరవింద్, రాజారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఎల్ఓ లు అడిగిన పత్రాలను ఓటర్లు వారికి ఇవ్వాలి

## -ఇంటింటికి వెళ్లి ఓట్ల సర్వే

ప్రజాభూమి,సింహాద్రిపురం



బిఎల్వోలు అడిగిన పత్రాలను వెంటనే వారికి ఇవ్వాలని వైకాపా జిల్లా చేనేత ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య అన్నారు . సింహాద్రిపురం మండలం చవ్వారిపల్లె గ్రామంలో నీ వీఆర్ఏ, టిడిపి నాయకుడు సురేష్ రెడ్డి లు శుక్రవారం జరిగిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) కార్యక్రమంలో వారు పాల్గొని ఓటర్లకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఓటరు వజ్రాయుధమన్నారు. ఓటర్ లిస్టులో ఓట్లు కచ్చితంగా ఉన్నాయా లేవో చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బి ఎల్ వో లు అడిగిన పత్రాలన్నింటినీ ఓటర్లు వారికి అందించి జాబితాలో పేర్లు ఉండేలా చూసుకోవాలన్నారు. జూలై నాటికి 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు కూడా ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొని కొత్తగా ఓటు హక్కు కోసం బి ఎల్ ఓ లకు దరఖాస్తులు అందించాలని వారు తెలిపారు. బి ఎల్ వో లకు కొత్త ఫోటోలను అందజేయాలన్నారు. 13 రకాల ఆధారాలలో ఏదో ఒకటి వారికి అందించాలన్నారు. ఓటర్లకు ఎర్మినేషన్ ఫారాన్ని అందజేశారు.

# ప్రణాళిక తో చదువుదాం - మంచి ఫలితాలను సాధిద్దాం

ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని పార్వతీపురం గ్రామంలోని ఎస్పీ బీవీడీ సభ ఎలిమెంటరీ అండ్ హై స్కూల్‌లో శుక్రవారం విద్యా ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి-1 ఎస్. నాగరత్నమ్మ గణపతి, సరస్వతి దేవతా విగ్రహాలకు పుష్పాలు, తులసి, మామిడి, మారేడు పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా పాఠశాలలో చేరిన 6వ తరగతి విద్యార్థులతో భగవద్గీత శ్లోకాలు పఠింపజేసి బోధనా తరగతులను ప్రారంభించారు. విద్యార్థులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, హెచ్ఎం ఎం.డి. మధుసూదన్ మాట్లాడుతూ 2025-26 పదో తరగతి పబ్లిక్ పరీక్షల కోసం ఎంఈఓ నాగరత్నమ్మ సూచనలు, సలహాలు పాటించడం వల్ల సిద్ధవటం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తమ పాఠశాల అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తరపున నాగరత్నమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# పోలియో చుక్కలపై ప్రజలకు అవగాహన కల్పించాలి: డాక్టర్ మురళీమోహన్

ప్రజాభూమి, సిద్ధవటం: పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పి.కొత్తపల్లి వైద్యాధికారి డాక్టర్ మురళీమోహన్ తెలిపారు. సిద్ధవటం బీసీ బాలుర వసతి గృహంలో మండలంలోని 25 పోలియో కేంద్రాల సభ్యులకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26న ఆదివారం అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, బస్టాండ్ కూడళ్లలో పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం వైద్య సిబ్బంది బ్రాహ్మణ వీధి నుంచి బస్టాండ్ కూడలి, పోలీస్ లైన్ క్రాస్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ లక్ష్మీనరసమ్మ, హెల్త్ సూపర్వైజర్లు మౌలాలి, శారదాదేవి, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయుడు ఓబయ్య, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# సిద్ధవటం కోట కందకంలోని చెట్ల తొలగింపు వేలం వాయిదా

## - పాటాదారులు రాకపోవడంతో నిర్ణయం తీసుకున్న పురావస్తు శాఖ అధికారులు

ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రమైన సిద్ధవటం పురావస్తు శాఖ కోట చుట్టూ ఉన్న కందకంలోని చెట్లను తొలగించేందుకు శుక్రవారం నిర్వహించాల్సిన వేలం పాటను వాయిదా వేసినట్లు పురావస్తు శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆర్కియాలజిస్ట్ సూర్యప్రకాష్, జిల్లా పురావస్తు శాఖ అధికారి డాక్టర్ కా.రెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా కందకంలోని చెట్ల తొలగింపునకు సంబంధించి దండోరా ద్వారా ప్రచారం నిర్వహించినప్పటికీ పాటాదారులు ఎవరూ హాజరు కాలేదన్నారు. దీంతో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల వరకు వేచి చూసి వేలం పాటను వాయిదా వేసినట్లు తెలిపారు. తదుపరి వేలం నిర్వహణకు త్వరలో తేదీని నిర్ణయిస్తామని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంటీఎస్ స్వరూప్ రావు , పాల్గొన్నారు.



# పంటలు సాగు చేసే రైతులకే యూరియా పంపిణీ

## - రైతులు అపోహలు వీడి రైతు సేవా కేంద్రాలను వినియోగించుకోవాలి: జేడీఏ సుబ్రహ్మణ్యేశ్వరరావు



ప్రజాభూమి, సిద్ధవటం: రైతుల పంట పొలాలకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, ప్రతి రైతు పంటలు సాగు చేస్తేనే యూరియా పంపిణీ చేస్తామని వ్యవసాయ శాఖ జేడీఏ సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. సిద్ధవటం వ్యవసాయ శాఖ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం సిద్ధవటం, జంగాలపల్లి, వెలుగుపల్లి, కమ్మపాలెం గ్రామాల రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు కేటాయించిన యూరియాను మూడు విడతలుగా అందజేస్తామని తెలిపారు. యూరియా కొరతపై రైతులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, రైతు సేవా కేంద్రాల్లో అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ప్రతి రైతు తమ చరవాణికి ఆధార్ లింక్ చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించేందుకు రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్‌రెడ్డి, కడప వ్యవసాయ శాఖ అధికారి సుమంత్‌రెడ్డి, ఏఈఓ ప్రభాకర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# దూర విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉంది- కోఆర్డినేటర్ డా. గంగాధర్



ప్రజాభూమి, వేంపల్లె

దూర విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డా. గంగాధర్ తెలిపారు. స్థానిక పట్టణంలోని డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ డా. గంగాధర్ మాట్లాడుతూ దూర విద్య ఇతర విద్యా విధానాలకు ఏమాత్రం తక్కువ కాదన్నారు. పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు, రెగ్యులర్ డిగ్రీ చదివే అవకాశం లేక మధ్యలో చదువు నిలిచిపోయిన వారు దూర విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్య ద్వారా భవిష్యత్తును మెరుగుపరుచుకోవచ్చని, ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, రాజారెడ్డి, ప్రసాద్, తేజేంద్ర, రేష్మా, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బస్సులపై ప్రత్యేక తనిఖీలు - 15 బస్సులపై కేసుల నమోదు

## విద్యార్థుల భద్రతే ప్రధాన లక్ష్యం : జిల్లా రవాణాశాఖ

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి

తిరుపతి జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీ కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థలు మరియు కళాశాలలకు చెందిన బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా రవాణాశాఖ అధికారులు తెలిపారు. విద్యార్థుల రవాణా భద్రతను మరింత పటిష్టం చేయడం, మోటారు వాహనాల చట్టం నిబంధనల అమలును నిర్ధారించడం, అలాగే పాఠశాల మరియు కళాశాల బస్సులు నిర్దేశిత భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా నడుస్తున్నాయా అనే అంశాలను పరిశీలించడం ఈ ప్రత్యేక తనిఖీల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక తనిఖీలు శ్రీకాళహస్తి, పుత్తూరు, సూళ్లూరుపేట ప్రాంతాలతో పాటు తిరుపతి నగరంలోని అలిపిరి రోడ్డు, చంద్రగిరి రోడ్డు మరియు రేణిగుంట రోడ్డు ప్రాంతాల్లో నిర్వహించబడ్డాయి. మోటారు వాహన తనిఖీ అధికారులు విద్యాసంస్థలకు చెందిన బస్సుల పత్రాలు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, పన్నుల చెల్లింపులు, అత్యవసర భద్రతా పరికరాలు, ఫస్ట్ ఎయిడ్




బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, స్పీడ్ గవర్నర్ తదితర భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. తనిఖీల సందర్భంగా త్రైమాసిక పన్నులు చెల్లించకుండా నడుపుతున్న మూడు విద్యాసంస్థల వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

అగ్నిమాపక నియంత్రణ పరికరం, సెల్ ఫోన్ డ్రైవింగ్ మరియు రాంగ్ డైరెక్షన్ సంబంధిత మోటర్ వాహన నియమ నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి 12 వాహనాలపై






కేసులు నమోదు చేశారు సంబంధిత వాహన యజమానులపై మోటారు వాహనాల చట్టం ప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. అన్ని వాహనాలపై లక్ష రూపాయల జరిమానా విధించడం జరిగింది. అదేవిధంగా, విద్యాసంస్థల బస్సుల డ్రైవర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వాహనాలను నిర్ణీత వేగ పరిమితుల్లోనే నడపాలని, విద్యార్థుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వాహనాల నిర్వహణ విషయంలో యాజమాన్యాలు నిరంతరం శ్రద్ధ వహించాలని, అవసరమైన అన్ని భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. విద్యార్థుల ప్రాణ భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, నిబంధనలను ఉల్లంఘించే విద్యాసంస్థల వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీ కొర్రపాటి మురళీమోహన్ హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా జిల్లావ్యాప్తంగా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ తనిఖీలలో మోటారు వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసరావు, అతికనాజ్, వెంకటరమణ నాయక్, ఆంజనేయ ప్రసాద్ మరియు సుమలత పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా అడిషనల్ ఎస్.పి ఆపరేషన్స్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీమతి ఎస్. షాను.

ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు



ఇటీవల రాష్ట్రంలో జరిగిన అడిషనల్ ఎస్పీల సాధారణ బదిలిలో భాగంగా రాష్ట్ర డి.జి.పి కార్యాలయము నుండి చిత్తూరు జిల్లా కు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ గా బదిలీపై వచ్చి ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయములో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తరువాత జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐ.పి.యస్ ని ఎస్.పి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. శ్రీమతి ఎస్. షాను 2007వ సం.లో బి.టెక్ పూర్తి చేసి 2018 బ్యాచ్ కు చెందిన డి.ఎస్పీ గా పోలీసుశాఖలో చేరారు. తన విధి నిర్వహణలో భాగంగా నార్త్ విజయవాడ ఏసీపీగా, తిరుపతి రైల్వే డీఎస్పీగా వివిధ కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. 2026 సం.లో డి.ఎస్పీ నుండి అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొంది చిత్తూరు జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ గా శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టడం జరిగింది.

# పల్స్ పోలియో పై సిబ్బందికి శిక్షణా కార్యక్రమం

**చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో సిబ్బందికి ముమ్మర శిక్షణ 28న జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: వైద్యాధికారి డాక్టర్ ఎం. జ్యోతి**

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



స్థానిక చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఎం. జ్యోతి గారి అధ్యక్షతన శుక్రవారం పల్స్ పోలియో బూత్ సభ్యులు మరియు రూట్ సూపర్‌వైజర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జూన్ 28, 2026న జరగబోయే ఉధృత పల్స్ పోలియో జాతీయ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సిబ్బందికి ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఎం. జ్యోతి మాట్లాడుతూ, ప్రతి ఒక్క లబ్ధిదారుడికి పోలియో చుక్కలు అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి సిబ్బందికి కింది ముఖ్య అంశాలపై క్షుణ్ణంగా వివరించారు: ముందస్తు సర్వే గ్రామాల వారీగా ముందస్తు సర్వే నిర్వహించి, ఐదేళ్ల లోపు పిల్లల ఖచ్చితమైన జాబితాను సిద్ధం చేసుకోవాలి. కోల్డ్ చైన్ మేనేజ్‌మెంట్ వ్యాక్సిన్ల నాణ్యత దెబ్బతినకుండా నిర్దేశిత ఉష్ణోగ్రతలను ఎలా నిర్వహించాలో వివరించారు.

పల్స్ పోలియో యాప్ : డిజిటల్ విధానంలో డేటాను నమోదు చేసే యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఇంటింటి సర్వే బూత్ లతో పాటు, తర్వాతి రోజుల్లో నిర్వహించే ఇంటింటి సర్వే ద్వారా ఏ ఒక్క మారుమూల ప్రాంత పిల్లవాడు కూడా మిస్ అవ్వకుండా చూడాలని దిశానిర్దేశం చేశారు.

పాల్గొన్న ముఖ్య సిబ్బంది: ఈ శిక్షణా కార్యక్రమంలో వైద్యాధికారితో పాటు సి.హెచ్.ఓ సంపూర్ణమ్మ, ఎం.పి.హెచ్.ఇ.ఓ ( వరప్రసాద్, ఎం.పి.హెచ్.ఎస్ (పురుషులు) నల్లిబోయిన మస్తానయ్య, ఎం.పి.హెచ్.ఎస్ (స్త్రీలు) ఐ. ఉమ, ఎన్. అరుణ, హెల్త్ అసిస్టెంట్ గడ్డం నాగేశ్వరరెడ్డి, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు ), ఆశా కార్యకర్తలు , బూత్ సభ్యులు మరియు రూట్ సూపర్‌వైజర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చందనాలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వెంకటేశ్వర స్వామి

**కల్లూరు కొత్తపాలెంలో ఘనంగా మండలాభిషేక ప్రత్యేక పూజలు**

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



వాకాడు మండల పరిధిలోని కల్లూరు కొత్తపాలెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మండలాభిషేక ప్రత్యేక పూజలు అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించారు. స్వామివారి విగ్రహ ప్రతిష్ఠాపనకు 41 రోజులు పూర్తికావడంతో ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని చందనాలంకారంలో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. చందనాలంకారంలో స్వామివారు ఎంతో దివ్యంగా, శోభాయమానంగా కనిపించి భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తారు. వేద పండితులు మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త, టిడిపి నాయకుడు దువ్వూరు జనార్దన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దువ్వూరు జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. మొత్తం కార్యక్రమం భక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# సరైన ప్రణాళికతో సుస్థిర అభివృద్ధి సాధ్యం

## -ఏపీఎం. మునెయ్య

ప్రజా భూమి ప్రతినిధి
బుచ్చినాయుడు కండ్రిగ




తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని వెలుగు కార్యాలయం లో మండల సమాఖ్య కార్యనిర్వాహక కమిటీ సభ్యులకు వార్షిక కార్యాచరణ ప్రణాళిక ఏఏపీ,పై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏపీఎం మునెయ్య మాట్లాడుతూ వ్యక్తిగత కల కుటుంబ కల గ్రామ కలలను నిర్దేశించుకుని వాటి సాధనకు అవసరమైన మార్పులు సూచికలను గుర్తించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు గత శిక్షణలో గ్రామ స్థాయిలో రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలను ఈ కార్యక్రమంలో గ్రామ సంఘాల వారీగా సమీక్షించి, వీఓల వారీగా చర్చించి, సీసీ క్లస్టర్ల వారీగా క్రోడీకరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. రెండో రోజు మండల స్థాయిలో అన్ని క్లస్టర్ల ప్రణాళికలను సమగ్రంగా క్రోడీకరించి మండల సమాఖ్య సొంత కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు వెల్లడించారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ఆస్తుల సృష్టి, సుస్థిర జీవనోపాధులు, సామాజిక భద్రత, సామర్థ్యాల పెంపు, ప్రవర్తనా మార్పు వంటి కీలక అంశాల్లో రాబోయే సంవత్సరానికి చేపట్టాల్సిన కార్యక్రమాలను ఈ ప్రణాళికలో పొందుపరుస్తామని తెలిపారు. సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర అభివృద్ధిని సాధించవచ్చని ఆయన అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వీఓ నాయకులతో పాటు సీసీలు కె. వెంకటరత్నం, ఎస్. పయని, కె. జీవ, అకౌంటెంట్లు హిమగిరిజ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఆడిశంకర డీమ్డ్ టు బి యూనివర్సిటీలో "ఇంజనీరింగ్ యువర్ ఫ్యూచర్ - ఎర్లీ కెరీర్ ప్లానింగ్ అండ్ గేట్ సక్సెస్" కార్యక్రమం విజయవంతం

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు, , 2026: గూడూరు లోనిఆడిశంకర డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రథమ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ఇంజనీరింగ్ యువర్ ఫీచర్ ఎర్లీ కెరీర్ ప్లానింగ్ అండ్ గేట్ సక్సెస్"" అనే అంశంపై కెరీర్ మార్గదర్శక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థులకు కెరీర్ ప్రణాళిక, గేట్ పరీక్ష ప్రాధాన్యత, ఉన్నత విద్య అవకాశాలు మరియు కోర్ ఇంజనీరింగ్ రంగాలలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీమతి మొహమ్మద్ ఉన్నిస్సా బేగం, అమెరికాలోని మసాచుసెట్స్ రాష్ట్రం, విల్మింగ్టన్‌లో ఉన్న అనలాగ్ డివైసెస్ సంస్థలో సీనియర్ అనలాగ్ డిజైన్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ప్రముఖ పూర్వ విద్యార్థిని పాల్గొన్నారు. ఆమె 2014లో ఆడిశంకర సంస్థలో ఈసీఈ విభాగం






నుండి పట్టభద్రులయ్యారు. ఈ సందర్భంగా ఆమె తన విద్యా, ఉద్యోగ ప్రయాణాన్ని విద్యార్థులతో పంచుకుంటూ, ఇంజనీరింగ్ ప్రారంభ దశ నుంచే కెరీర్ లక్ష్యాలను నిర్దేశించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. గేట్ పరీక్షకు సమర్థవంతంగా సిద్ధమయ్యే విధానం, ఉన్నత విద్య అవకాశాలు, పరిశోధన రంగంలో ఉన్న అవకాశాలు, అలాగే సెమీకండక్టర్ మరియు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల్లో కెరీర్ అభివృద్ధి గురించి విలువైన సూచనలు అందించారు. స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డీన్ డా. కె. ధనుంజయ మాట్లాడుతూ, శ్రీమతి మొహమ్మద్ ఉన్నిస్సా బేగం సాధించిన విజయాలను అభినందించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకుని తమ కెరీర్‌ను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే గేట్ సిలబస్‌ను అధ్యయనం చేసి, దానిని తమ పాఠ్యాంశాలతో అనుసంధానం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ఆడిశంకర డీమ్డ్ టు బి యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. ఎం. రాజయ్య మాట్లాడుతూ, జీవితంలో విజయాన్ని సాధించాలంటే స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తున్న పూర్వ విద్యార్థుల సేవలను అభినందిస్తూ, సంస్థ అభివృద్ధిలో వారి పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తమ విద్యా కాలంలో అత్యుత్తమ గేట్ స్కోర్ సాధించాలనే లక్ష్యంతో కృషి చేయాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కెరీర్ ప్రణాళిక, ఉన్నత విద్య, పరిశోధన అవకాశాలు మరియు పరిశ్రమల అవసరాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు విద్యా , వృత్తి జీవితంలో విజయవంతంగా ముందుకు సాగేందుకు దిశానిర్దేశం చేసింది. ఈ కార్యక్రమంలో హెచ్‌ఓడీ డా. వై. హరినాథ్, ప్రొఫెసర్ జె. సురేష్, డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ జె. రామయ్య వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ల అధ్యయనం, వినతుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మెన్ డెడికేటెడ్ కమిషన్ : రాజీవ్ రంజన్ మిశ్రా రిటైర్డ్ ఐఏఎస్

**జిల్లాలో అందిన బీసీ సంఘానికి సంబంధించిన వినతులు, సూచనలు సమగ్రంగా పరిశీలించి నివేదిక రూపంలో రాష్ట్ర ప్రభుత్వంకు అందజేయడం జరుగుతుంది : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల (బిసి ) రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు డెడికేటెడ్ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర అధ్యాయం నిర్వహిస్తుందని, చైర్మన్ డెడికేటెడ్ కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఐఏఎస్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు బీసీ సంక్షేమ శాఖ వారి ఆధర్వంలో స్థానిక సంస్థలు వెనుకబడిన తరగతులు రిజర్వేషన్ల పై అధ్యయనం, స్వీకరణ సంబంధించి చైర్మన్ డెడికేటెడ్ కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, డిఆర్ఓ నరసింహులు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి భరత్ కుమార్ రెడ్డితో కలిసి సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. చైర్మన్ డెడికేటెడ్ కమిషన్ మాట్లాడుతూ,స్థానిక సంస్థల్లోవెనుకబడిన తరగతుల (బీసీ) రిజర్వేషన్ లకు సంబంధించి సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు డెడికేటెడ్ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర అధ్యయనం నిర్వహిస్తుందని తెలిపారు. కమిషన్ ప్రధాన ఉద్దేశం వెనుకబడిన తరగతుల వారి అభిప్రాయాలు సమస్యలు, సూచనలు మరియు వినతులు స్వీకరించి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర నివేదికను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ విధానాలు అనుసరిస్తుందన్నారు. వాస్తవ ఆధారాలతో కూడిన సమాచార





సేకరించడం అత్యంత ముఖ్యమన్నారు. గడిచిపోయిన పరిస్థితులు ఆధారంగా కాకుండా ప్రస్తుత పరిస్థితులను ప్రతిబింబించే సమాచాత్తాన్ని స్వీకరించేందుకు జిల్లా, మండల, మున్సిపాలిటీ స్థాయిలో విస్తృత పర్యటనలు కమిషన్ నిర్వహిస్తుందని తెలియజేశారు. వివిధ కుల సంఘాలు, సామాజిక వర్గాలతో ప్రత్యేకంగా సమావేశమై వారి సామాజిక, ఆర్థిక సమస్యలు, కుల ధృవీకరణ పత్రాలుకు సంబంధించిన ఇబ్బందులు తదితర అంశాలపై అభిప్రాయాన్ని సేకరిస్తునామాని తెలిపారు. ఈ సమాచారం అంతా కమిషన్ నివేదిక ప్రామాణికం ఆధారంగా ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ, సంక్షేమ శాఖ అధికారులు కమిషనర్లు మరియు ఇతర సంబంధించిన అధికారు లతో కూడా విస్తృతంగా చర్చించి అవసరమైన సమాచా రాన్ని సేకరించడం జరిగింద న్నారు. ఈ సమీక్షలో అందిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీ లించి ప్రభుత్వానికి సమగ్ర నివే దికను అందజేస్తామని కమిషన్ తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన ఇంత సంఘాలు సంస్థలు వారి అభిప్రాయాలు, వినతి పత్రాలను కమిషన్ కు అందజేయవచ్చు అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పబ్లిక్ హియరింగ్ నిర్వహిస్తూ సమాచారంను చైర్మన్ డెడికేటెడ్ కమిషన్ సేకరిస్తుందన్నారు. జిల్లాల వారిగా అందిన వినతులు, సూచనలు, అభిప్రాయాలను సమగ్రంగా పరిశీలించి నివేదికను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని తెలిపారు. బీసీ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ.. వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లపై అధ్యయనం కోసం చైర్మన్ డెడికేటెడ్ కమిషన్ ను నియమించడం గొప్ప అవకాశం అని తెలిపారు. విద్యా, ఉద్యోగ సంఘాల లో అమలవుతున్న రిజర్వేషన్ల లాగ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని తెలిపారు. సాంప్రదాయ కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న నాయి బ్రాహ్మణ వృత్తిదారులు ప్రస్తుతం కార్పొరేట్ సంస్థల పోటీ కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారికి తగిన ప్రత్యేక ప్రోత్సాహకాలు, ఆర్థిక సాయం అందించాలని కమిషన్ కు విజ్ఞప్తి చేయడం జరిగింది. తమ కుల దైవమైన ధన్వంతరి మహర్షి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించి ప్రతి జిల్లాలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నాయి బ్రాహ్మణ సంఘం తరపున చైర్మన్ వినతి పత్రం కమిషన్ కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు నాయకుల నుంచి రాజు రంజన్ మిశ్రా వారి అభిప్రాయాలను సూచనలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీసీ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, తమ అభిప్రాయా లు, సూచనలు తెలిపి వినతిపత్రాలను కమిషన్‌కు అందజేశారు. అందిన వినతులను పరిశీలించి తగిన సిఫార్సులు ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు చైర్మన్ డెడికేటెడ్ కమిషన్ తెలిపారు. ఈ కార్య క్రమంలో జెడ్పి సీఈవో రవికుమార్ నాయుడు, డిపి ఓ సుశీల దేవి,డిఎల్‌డి ఓ గంగా భవాని జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, బీసీ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్--2047 లక్ష్యాల సాధనలో పంచాయతీ అభివృద్ధి అధికారులదే కీలక పాత్ర

## గ్రామాలను గ్రోత్ సెంటర్లుగా తీర్చిదిద్దాలి - ఎంపీడీవో వెంకటరత్నమ్మ

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ వికసిత్ భారత్--2047 లక్ష్యాల సాధనలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి పంచాయతీ అభివృద్ధి అధికారులు కీలక పాత్ర పోషించాలని బి.ఎన్. కండ్రిగ మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి వెంకటరత్నమ్మ అన్నారు శ్రీకాళహస్తి విస్తరణ శిక్షణ కేంద్రంలో ఫౌండేషన్ ట్రైనింగ్‌లో పాల్గొంటున్న రాయలసీమ జిల్లాలైన అనంతపురం, సత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు చెందిన 55 మంది పంచాయతీ అభివృద్ధి అధికారులకు బి.ఎన్. కండ్రిగ మండలంలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటరత్నమ్మ, డిప్యూటీ ఎంపీడీవో చిరంజీవి ఆధ్వర్యంలో అధికారులు గ్రామాల్లో పర్యటించి నీటి భద్రత, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పన, గ్రామాభివృద్ధి ప్రణాళికల అమలుపై అవగాహన పొందారు. డిప్యూటీ ఎంపీడీవో చిరంజీవి పాల్గొన్న అధికారులను నాలుగు బృందాలుగా విభజించి వివిధ అంశాలపై క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టించారు. ఈ సందర్భంగా వెంకటరత్నమ్మ మాట్లాడుతూ 2047 నాటికి ప్రతి గ్రామపంచాయతీ ఆర్థిక, సామాజిక, మౌలిక రంగాల్లో స్వయం సమృద్ధిని సాధించి అభివృద్ధి కేంద్రాలుగా ఎదగాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక లోని తొమ్మిది లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేస్తూ అన్ని శాఖల సమన్వయంతో గ్రామాలను పురోగతి పథంలో నడిపించాల్సిన బాధ్యత పంచాయతీ అభివృద్ధి అధికారులపై ఉందన్నారు. విస్తరణ శిక్షణ కేంద్ర ఫ్యాకల్టీ సభ్యులు ఏ. మధుసూదన్, నాగేశ్వరరావు, జే.కే. రెడ్డి, హనుమంతరావులు లేఔట్ అనుమతులు, డిజిటల్ బిల్డింగ్ అప్రూవల్స్, టీఎల్పీ, ఎఫ్ఎల్పీ, ఎల్డీసీసీ విధానాలపై శిక్షణ ఇచ్చారు. లేఔట్ అనేది కేవలం భూమిని విభజించడం కాదని, భవిష్యత్ తరాలకు మెరుగైన జీవన వాతావరణాన్ని సృష్టించడమే దాని లక్ష్యమని వివరించారు. అదేవిధంగా జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడం, గ్రామాల్లోని నీటి వనరులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వికసిత్ భారత్--2047 లక్ష్యాల సాధనకు గ్రామస్థాయి లో ప్రజల భాగస్వామ్యం అవసరమని, ఆరోగ్యకరమైన, సంతోషకరమైనసమృద్ధి గ్రామాల నిర్మాణమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. శిక్షణలో పాల్గొన్న పంచాయతీ అభివృద్ధి అధికారులు క్షేత్రస్థాయి అవగాహన తమకు ఎంతో ఉపయోగపడిందని తెలిపారు.



# తొండవాడ పంచాయతీలో ఇంటింటి ఓటరు ధృవీకరణ ప్రక్రియ ప్రారంభం

- ప్రజలకు అవగాహన కల్పిస్తున్న టీడీపీ నాయకులు
- ఓటరు జాబితా ప్రక్షాళనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: ఉమాపతి రెడ్డి
- ఓటరు జాబితా ప్రక్షాళనలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలి: పులికంటి మోహన్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధిలిచంద్రగిరి, కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి నియోజకవర్గంలో ఇంటింటి ఓటరు ధృవీకరణ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో చంద్రగిరి మండలం, తొండవాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాను ఎలాంటి తప్పులు లేకుండా, పారదర్శకంగా రూపొందించేందుకు ప్రతి ఓటరు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా తొండవాడ టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు ఉమాపతి రెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ద్వారా బూత్ స్థాయిలో ఓటరు



జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలను నమోదు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇంటింటికీ వెళ్తున్న బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు) ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేస్తున్నారని చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ప్రముఖ నాయకురాలు పులివర్తి సుధారెడ్డి ఆదేశాల మేరకు.. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు, అక్రమాలకు తావులేకుండా ఉండేందుకు బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), బీఎల్ఓలు మరియు పార్టీ కార్యకర్తలు నిరంతరం సమన్వయంతో పనిచేస్తున్నారని వివరించారు. అనంతరం తొండవాడ బూత్ కన్వీనర్, టీడీపీ నాయకుడు పులికంటి మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటర్లు తమకు అందిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి బీఎల్ఓలకు నేరుగా గానీ లేదా బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏలు) ద్వారా గానీ అందజేయవచ్చని సూచించారు. డిజిటల్ పరిజ్ఞానం ఉన్నవారు ఆన్‌లైన్ ద్వారా కూడా తమ వివరాలను సులభంగా సమర్పించవచ్చని వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా, అలాగే జాబితా ప్రక్షాళనలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.లి ఈ అవగాహన కార్యక్రమంలో బీఎల్ఓ హరిత, టీడీపీ గ్రామ కమిటీ జనరల్ సెక్రటరీ రాఘవేంద్ర, మండల పార్టీ కార్యదర్శి కోదండరామిరెడ్డి, మాజీ వైస్ సర్పంచ్ సుబ్రమణ్యం యాదవ్, సీనియర్ నాయకులు శంకరయ్య యాదవ్, బాలకిషోర్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నొస్టిక్ నాచురల్ ఫ్రూట్ ఐస్ క్రీమ్ షాప్ ప్రారంభించిన బొజ్జల రిషితా రెడ్డి




ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్ శ్రీకాళహస్తి పట్టణంలో నూతనంగా నొస్టిక్ నాచురల్ ఫ్రూట్ ఐస్ క్రీమ్ షాప్ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమాని షౌకత్‌కు ఆమె ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. సహజ పండ్లతో తయారైన ఆరోగ్యకరమైన ఐస్‌క్రీమ్‌లను ప్రజలకు అందించాలనే సంకల్పంతో ఈ వ్యాపారాన్ని ప్రారంభించడం అభినందనీయమని బొజ్జల రిషితా రెడ్డి పేర్కొన్నారు. వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించి, ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ సంస్థ మరింత విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, పట్టణ ప్రముఖులు పాల్గొని షాప్ యజమాని షౌకత్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తగా ప్రారంభమైన నొస్టిక్ నాచురల్ ఫ్రూట్ ఐస్ క్రీమ్ షాప్ ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించి మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

# పాలకమండలి సభ్యురాలు కోలా విశాల్ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్ శ్రీకాళహస్తి పట్టణంలోని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ సతీమణి పాలకమండలి సభ్యురాలు కోలా విశాల్ జన్మదిన వేడుకలు పెళ్లి మండపం నందు కోలా అభిమానులు అంగరంగ వైభవంగా కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచినారు. ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో కటికం చందు. రవి. అయ్యప్ప. రమేష్ నాయుడు. శ్రీధర్.నాని.మనోజ్. కుమార్.ఢిల్లీ.కోలా అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# బెటర్ మెంట్ లోనూ బాలాజీయే బెస్ట్

## స్టేట్ ర్యాంక్ లు, పట్టణ ఉత్తమ ఫలితాలతో "బాలాజీ" ప్రభంజనం..

## 467 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన భవ్యశ్రీ




ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రతి ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న బాలాజీ జూనియర్ కళాశాల బెటర్ మెంట్ లోనూ తన సత్తా చాటింది. అన్ని గ్రూపులలో కూడా మొదటి స్థానం కైవసం చేసుకుంది. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో భవ్యశ్రీ 470 కి 467 తో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించింది. అలాగే సుహానా 465, అశ్రీత 464, రచన 462, చంద్రహాసిని 461, అనుశ్రీ 460, మహీన్ 459, మార్కులతో రికార్డు సృష్టించారు. అదేవిధంగా బైపీసీలో అక్షర బలోట్ 455 మార్కులకు గాను 447, అయేషా 432 మార్కులు, అలాగే సీఈసీలో పవన్ 500 మార్కులకు గాను 485 మార్కులు సాధించి బాలాజీ కళాశాలను అగ్రస్థానంలో నిలబెట్టారని కరస్పాండెంట్ చెలికంశంకర్ రెడ్డి, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు రెడ్డి తెలిపారు. అత్యుత్తమ ఫలితాల సాధనకు చిరునామాగా మారిన బాలాజీ జూనియర్ కళాశాల అన్ని వర్గాల విద్యార్థులకు అందుబాటులో విద్యను అందిస్తున్న ఏకైక విద్యా సంస్థ అని శంకర్ రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం తమ కళాశాలలో విద్యనభ్యసించి ఉత్తమ విద్యార్థులుగా పరిపూర్ణత సాధిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలకు వేదికగా బాలాజీ సరికొత్త రికార్డులు సాధిస్తుందన్నారు. కమిట్మెంట్ తో కూడిన శిక్షణ, నిష్ణాతులైన అధ్యాపకులు, క్రమశిక్షణ, కఠోర శ్రమ, అధ్యాపకులు, తల్లిదండ్రుల సహకారం విద్యార్థులను ఉన్నతంగా ఎదిగేందుకు దోహదపడుతున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం కళాశాలలో బెటర్ మెంట్ లో బెస్ట్ రికార్డు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించించింది. భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సొంతం చేసుకోవాలని కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు శివ, భక్తవత్సల రెడ్డి, నీలిమ, భావన, కళ్యాణి, శ్యాం, శ్రీను తదితరులు విద్యార్థులను అభినందించారు.

# పాగాల రామకృష్ణయ్య చేతలు మీదగా విద్యార్థులకు డైరీలు పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

తిరుపతి జిల్లా తొట్టంబేడు మండ లం పెద్ద కనపర్తి ఉన్నత పాఠశాల నందు జులై 19వ తేదీ ఉదయం 10:30 గంటలకు, పదవ తరగతి విద్యార్థులకు డైరీలు , ఇతర సామా గ్రి విశ్రాంత ఉపాధ్యాయుడైన అక్కుర్తి ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ, ముఖ్య అతిధి అయిన పాగాల రామకృష్ణయ్య చేతుల మీదుగా అందించడం జరిగింది. పాగాల రామకృష్ణయ్య మాట్లాడుతూ ఈ డైరీలలో లోపల ఉన్న కాళీ పేజీలలో ఇంటిదగ్గర విద్యార్థులు చేసిన పనులను రాస్తూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు తెలియజేయడానికి ఉపయోగపడుతుందన్నారు అంతేకాకుండా గతంలో ఈ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులను ప్రోత్సహిస్తూ మెరిట్ విద్యార్థులకు బహుమతులు అందించడమే , కాకుండా 2013 డిసెంబర్ 31వ తేదీన అక్కుర్తి ఆనంద రెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఈ పాఠశాల ఆవరణలో 25 వేల రూపాయలను ఖర్చుపెట్టి సరస్వతి విగ్రహాన్ని పెట్టించి ఆ విగ్రహా న్నీ ,రాష్ట్రీయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి గుత్తా మునిరత్నం, మరియు బొజ్జల హరినాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రతిష్టించడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, ఇతర ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, పాఠశాలలోని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# రెండేళ్లు ప్రజా పాలన విజయవంతం

## -ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్ శ్రీకాళహస్తి నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన 'కూటమి విజయోత్సవ సభ' అత్యంత వైభవంగా, ఘనంగా ముగిసింది. ఈ మహాసభకు మన నియోజకవర్గ పరిధిలోని కూటమి శ్రేణులు, వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు మరియు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయడం నిజంగా హర్షణీయం. ఈ విజయోత్సవ సభలో నాతో పాటు తిరుపతి తెలుగుదేశం పార్లమెంట్ అధ్యక్షురాలు మరియు టిటిడి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి , తుడా చైర్మన్ మరియు తిరుపతి పార్లమెంట్ టిడిపి జనరల్ సెక్రటరీ డాలర్స్ దివాకర్ రెడ్డి , యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు రాష్ట్ర, పార్లమెంట్, జిల్లా మరియు నియోజకవర్గ స్థాయి కూటమి ముఖ్య నాయకులు అందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి, ఈ రెండేళ్ల ప్రగతి ప్రస్థానాన్ని కొనియాడారు. మన కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, రాబోయే రోజుల్లో శ్రీకాళహస్తిని మరింత ప్రగతి పథంలోకి తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ సభను ఇంతటి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్. జిల్లా అధ్యక్షురాలు పనబాక లక్ష్మి. రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కోలా ఆనంద్. పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్. మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు. గ్రంథాలయ చైర్మన్ గురువారెడ్డి.తొట్టంబేడు మండల అధ్యక్షులు మునిరాజు నాయుడు. తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప. దశరథ ఆచారి. శ్రీకాళహస్తి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆహ్లాదకరమైన వాతావరణంలో అల్పాహార సేవనం భేష్!

## -బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్ ఉరుకుల పరుగుల జీవితంలో అల్పాహార సేవనం అనేది ఆహ్లాదకరమైన వాతావరణంలో చేయడం చాలా భేషుగ్గా ఉంటుందని శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు శ్రీకాళహస్తి పురపాలక సంఘం నిర్వహిస్తున్న యోగా సాధన కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మరియు ఎన్డీయే కూటమి పార్టీలకు చెందిన పలువురు పాల్గొన్నారు. యోగా సాధన అనంతరం తెలుగు తమ్ముళ్ళ కోరిక మేరకు సుధీర్ రెడ్డి అల్పాహారం సేవించడానికి శ్రీశుకబ్రహ్మాశ్రమం వారి క్యాంటీన్ వద్దకు విచ్చేసి, స్థానికంగా ఎక్కువ మంది ఇష్టపడే సాంప్రదాయిక వంట పదార్థాలైన ఇడ్లీ, మసాలా వడ, బోండా, దోసె మొదలైన వాటిని ఆరగించి, రుచితో పాటు... శుచి, శుభ్రత పరంగా దుకాణ నిర్వాహకుల అద్భుతమైన పనితీరును కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు. తమ టిఫిన్ షాపునకు శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విచ్చేసి, తాము తయారు చేసిన అల్పాహారాలను సేవించడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డా.జి.దశరథాచారి, యం.సుబ్బయ్య, శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెంచయ్య నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మిన్నల్ రవి, గుర్రప్ప శెట్టి, షేక్ ఖాదర్ బాషా, డా.యం.ఉమేష్ రావు, డి.వి.నారాయణ, మునిరాజా యాదవ్, గోపీనాథ్, షాకీర్ అలీ, కుమార్, బుజ్జి, పేట బాలాజీ రెడ్డి, యం.యస్. రెడ్డి, హరి, శ్రీనివాసులు రెడ్డి, ఈశ్వర రెడ్డి, వినయ్, సిద్దులయ్య, అస్మత్, సుజిత్, ప్రకాష్, మణిదీప్, జనసేన నాయకుడు పసుపులేటి నవీన్ పాల్గొన్నారు.

# అమరావతిలో డిజిటల్ మౌలిక సదుపాయాలు

## రాజధానిలో వేగంగా బ్యాంక్ స్ట్రీట్ నిర్మాణ పనులు

## సీఆర్డీఏ అథార్టీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: అమరావతి రాజధానిలో బ్యాంక్ స్ట్రీట్ నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన అనుమతుల విషయంలో జాప్యం చేయవద్దని స్పష్టం చేశారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. రాజధాని ప్రాంతంలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో వివిధ బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణాల అంశంపై చర్చించారు. బ్యాంకు కార్యాలయాల నిర్మాణాలకు సీఆర్డీఏ వైపు నుంచి పూర్తి సహకారాన్ని అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. బ్యాంక్ స్ట్రీట్‌లో కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన 13 బ్యాంకుల్లో 11 సంస్థలు తమ కార్యాలయాల నిర్మాణ బాధ్యతలను సీపీడబ్ల్యూడీకు అప్పగించారని అధికారులు సీఎంకు వివరించారు. పూర్తి సమన్వయంతో త్వరితగతిన ఈ నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూడాలని సీఆర్డీఏ అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాజధానిలో డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఫోన్, కేబుల్, ఇంటర్నెట్ కనెక్టివిటీలకు సంబంధించి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రాజధాని అమరావతి నగరంలో పీపీపీ విధానంలో డిజిటల్ మౌలిక వసతులను ఏర్పాటు చేసేలా చూడాలని ఆదేశించారు. అమరావతిని నివాసయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా.. నివాస వ్యయం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. పైప్డ్ గ్యాస్ కనెక్షన్ తో పాటు , ఇండక్షన్ స్టవ్‌ల వినియోగాన్ని ప్రోత్సహించాలని, డిస్ట్రిక్ట్ కూలింగ్ వంటి వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం చెప్పారు. రాజధాని ప్రాంతంలో సుందరీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. ప్రకాశం బ్యారేజీకి ఎగువన వైకుంఠపురం వరకు ఏడాది పొడవునా నీళ్లు ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి చెప్పారు. పర్యాటక అభివృద్ధికి జల క్రీడలు, స్విమ్మింగ్ తదితర కార్యకలాపాలకు పెద్ద ఎత్తున అవకాశం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. అథారిటీ సమావేశంలో కృష్ణా కరకట్ట నిర్మాణ పనులు, ఉండవల్లి గ్రామంలో ఎల్పీఎస్ లే అవుట్ల అభివృద్ధి, పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, జ్యూడిషియల్ అకాడెమీ నిర్మాణం, పౌల్ట్రీ ఫారంల స్ట్రక్చర్లకు చెల్లించాల్సిన పరిహారం వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ వర్చువల్ గా పాల్గొన్నారు. సమావేశంలో మున్సిపల్, సీఆర్డీఏకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వెదురుకుప్పంలో హాకీ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు రంగం సిద్ధం



ప్రజా భూమి ప్రతినిధి,వెదురుకుప్పం:- ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డా.వి.ఎం. థామస్ గారి ఆదేశాల మేరకు వెదురుకుప్పం మండలంలో హాకీ క్రీడాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రదీకార సంస్థ (సాప్) డైరెక్టర్, అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి,రెండుసార్లు ఒలింపియన్ ఆసియా క్రీడల్లో రజిత పథక విజేత, కామన్వెల్త్ క్రీడల్లో క్యాసం పథక విజేత శ్రీమతి రజిని వెదురుకుప్పంలో పర్యటించారు ఆమెకు వెదురుకుప్పం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మోహన మురళి స్వాగతం పలికి సన్మానించారు అనంతరం వెదురుకుప్పం హైస్కూల్ గ్రౌండ్సు, ఎస్సీ మహిళ హాస్టల్ను సందర్శించారు హాకీ శిక్షణ కేంద్రం స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలు, క్రీడా మైదానాలు,విద్యార్థులు ఆసక్తి తదితర అంశాలను పరిశీలించారు,గ్రామీణ ప్రాంతా విద్యార్థుల్లో హాకీ ప్రతిభను వెలికి తీసే వారికి ఉన్నత స్థాయి శిక్షణ అందించడమే ఈ కేంద్రం లక్ష్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మోహన మురళి మండల విద్యాశాఖ అధికారి దామోదరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శివశంకరయ్య హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ హేమలత సీనియర్ కోచ్ ప్రసన్ కుమార్ రెడ్డి, పి.ఈ.టి లు రమేష్,త్రీలోక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ యోగా దినోత్సవం

## శ్రీకాళహస్తి లో చారిత్రాత్మక గాలిగోపురం చెంత ప్రత్యేక యోగా సాధన



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, మన కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర' కార్యక్రమంలో శ్రీకాళహస్తి చారిత్రాత్మక గాలిగోపురం చెంత నిర్వహించిన ప్రత్యేక యోగా సాధనలో నేను స్వయంగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన కూటమి నాయకులు, కార్యకర్తలు, పురపాలక అధికారులు, యోగా ప్రేమికులు మరియు పట్టణ ప్రజలతో కలిసి యోగాసనాలు వేశాను. మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి యోగా ఎంతో ఉత్తమమైన మార్గం. ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని ఈ సందర్భంగా కోరుకున్నాను. ఎంత ఉత్సాహంగా నాయకులు ప్రజలు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఖరీఫ్ సీజన్‌కు వేరుశనగ విత్తనాల సరఫరాకు త్వరలో చర్యలు

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం -- జిల్లా ఇన్‌చార్జ్, రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు: ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలోని వేరుశనగ రైతులకు అవసరమైన విత్తనాల సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా ఇన్‌చార్జ్, రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ తెలిపారు. శుక్రవారం చిత్తూరులో నిర్వహించిన కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవ కార్యక్రమం అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. భవిష్యత్తులో ఎదురయ్యే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి వాటిని అధిగమించే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ జిల్లాలో వేరుశనగ విత్తనాల సరఫరా అంశాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణిస్తున్నట్లు తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన వేరుశనగ విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. రైతుల పక్షపాతిగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఈ ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ సాగు చేసే రైతులందరికీ అవసరమైన విత్తనాలు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. రాబోయే రెండు నుంచి మూడు రోజుల్లో సంబంధిత శాఖలతో సమన్వయం చేసి విత్తనాల సరఫరా ప్రక్రియను వేగవంతం చేస్తామని వెల్లడించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విధాల సహకారం అందిస్తూ ఖరీఫ్ సాగును విజయవంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.





# రోగుల సేవలో నిర్లక్ష్యానికి చోటు లేదు

## మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. లీలా ప్రసాద్ స్పష్టం

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని, విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లీలా ప్రసాద్ తేల్చిచెప్పారు. మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీల ప్రత్యేక సూచనలు, సహకారంతో ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరుస్తున్నట్లు ఆయన వెల్లడించారు."ఆసుపత్రి అభివృద్ధి, రోగులకు మెరుగైన సౌకర్యాల కల్పన, నిరంతర పరిశుభ్రత నిర్వహణ అంశాలపై మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. వారి మార్గదర్శకత్వంలో ఆసుపత్రి రూపురేఖలను మారుస్తున్నాం."– డా. లీలా ప్రసాద్, ఆసుపత్రి సూపరింటెండెంట్గణాంకాల్లో మచిలీపట్నం జీజీహెచ్ సేవలు:ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య, అందుతున్న సేవల వివరాలను సూపరింటెండెంట్ గణాంకాలతో సహా వివరించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:రోజువారీ అవుట్ పేషెంట్లు (OP)సుమారు 1,200 మందినెలవారీగా వైద్య సేవలు3 0,000 మందికి పైగానెలకు జరిగే మేజర్ సర్జరీలు500 శస్త్రచికిత్సలునెలకు జరిగే మైనర్ సర్జరీలు1,000 నుండి 1,500 వరకుముఖ్యమైన చర్యలు – ప్రత్యేక దృష్టి:మంత్రి, ఎంపీ, కలెక్టర్ల సమన్వయం: ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణ, సూచనల మేరకు ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పరిశుభ్రతకే అగ్రతాంబూలం: ఆసుపత్రిలో సానిటేషన్, పరిశుభ్రత (Sanitation & Cleanliness) మెరుగుదలపై ప్రత్యేక నిఘా పెట్టారు.రోగుల సౌకర్యాలు: దూర ప్రాంతాల నుండి వచ్చే పేషెంట్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన వసతులు కల్పిస్తున్నారు.ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం పెంచేలా, పేద రోగులకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ధ్యేయంగా మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి బృందం శ్రమిస్తోందని సూపరింటెండెంట్ డా. లీలా ప్రసాద్ పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వ పాలన అంటేనే ప్రజల నమ్మకం

## జగ్గయ్యపేటలో అభివృద్ధి, సంక్షేమం విజయోత్సవ సభ లో నెట్టెం రఘురాం ,ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్



జగ్గయ్యపేట , ప్రజా భూమి

ప్రజలు నమ్మకాన్ని నిజం చేస్తూ కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం దిశగా పరుగులుడుతోందని మాజీ మంత్రి కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, జగ్గయ్యపేట శాసనసభ్యులు పొలిటి బ్యూరో సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ లు అన్నారు.జగ్గయ్యపేట పట్టణంలోని ఉక్కు కళా వేదికలో శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్ , ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.భారీ బైక్ ర్యాలీతో విజయోత్సవ సభకు శ్రీకారంవిజయోత్సవ సభకు ముందు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసం వద్ద నుండి యువనాయకులు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త శ్రీరాం ధనుంజయ (చిన్నబాబు) ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందలాది వాహనాలతో ఉత్సాహంగా పాల్గొని పట్టణ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉక్కు కళా వేదికకు చేరుకుని విజయోత్సవ సభను ప్రారంభించారు.రెండేళ్ల విజయోత్సవ సభలో నేతలు మాట్లాడుతూరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చిత్తశుద్ధితో పనిచేస్తూ అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ రాష్ట్రాన్ని పురోగతి దిశగా నడిపిస్తోందని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సామాజిక భద్రతా పింఛన్లను రూ.3,000 నుంచి రూ.4,000కు పెంచడం, దివ్యాంగుల పింఛన్లను రూ.6,000కు పెంచడం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, రైతులకు ఉచిత ఇసుక విధానం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు దిశగా చర్యలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, విద్యా మరియు వైద్య రంగాల బలోపేతం వంటి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని పేర్కొన్నారు.అదేవిధంగా జగ్గయ్యపేట నియోజకవర్గానికి కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అందించిన అభివృద్ధి, సంక్షేమ నిధుల వివరాలను సభలో ప్రజలకు వివరించారు. నియోజకవర్గ పరిధిలో వివిధ శాఖల ద్వారా మొత్తం రూ.313.96 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయబడినట్లు తెలిపారు.ఈ క్రమంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సీసీ రోడ్లు, మురుగు డ్రెయిన్ల నిర్మాణానికి రూ.20 కోట్లు, జిల్లా మైనింగ్ ఫండ్ ద్వారా అభివృద్ధి పనులకు రూ.21 కోట్లు, నాబార్డ్ నిధులతో గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ.2.70 కోట్లు, గ్రామీణ తాగునీటి మరియు సీపీడబ్ల్యూఎస్ పథకాలకు రూ.17.55 కోట్లు, రోడ్లు మరియు భవనాల శాఖ ద్వారా బ్రిడ్జిలు, రోడ్లు, డ్రైనేజీలు, రిటైనింగ్ వాల్స్ మరియు ఇతర పనులకు రూ.26.50 కోట్లు, దేవాదాయ శాఖ ద్వారా ఆలయాల అభివృద్ధికి రూ.1.85 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.అలాగే మున్సిపాలిటీలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం 1,400 రింగు బండ్లు మరియు 146 ఎల్ఈడీ లైట్ల ఏర్పాటుకు రూ.16.70 కోట్లు, సాగునీటి శాఖ ద్వారా ఆనకట్టల అభివృద్ధి, ఫ్లడ్ డ్యామేజ్ రిపేర్లు, చెరువుల అభివృద్ధికి రూ.11.75 కోట్లు, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 194 గోకులాల నిర్మాణానికి రూ.3.88 కోట్లు, రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీకి రూ.0.76 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు.ఇంకా అమృత్ పథకం ద్వారా మున్సిపాలిటీల తాగునీటి సరఫరా అభివృద్ధికి రూ.14.27 కోట్లు, యువజనులకు పట్టణ ప్రాంతాల్లో శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు రూ.77 లక్షలు, అలాగే వివిధ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.100 కోట్లకు పైగా నిధులు మంజూరైనట్లు వివరించారు.నియోజకవర్గ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను కూడా ఎమ్మెల్యే తాతయ్య వివరించారు. సామాజిక భద్రతా పింఛన్ల పెంపుతో వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించిందని, మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందించే కార్యక్రమం ప్రారంభించామని, అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే అల్పాహారం మరియు భోజనం అందిస్తున్నామని తెలిపారు. అలాగే "తల్లికి వందనం" పథకం కింద అర్హులైన విద్యార్థుల తల్లులకు రూ.15,000 చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు గారు, నూకల కుమార్ రాజా, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య, మేక వెంకటేశ్వర్లు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, కట్టా వెంకట నరసింహారావు, వడ్లమూడి రాంబాబు, చింతల సీతారామయ్య, కర్రి చిన్న, కన్నెబోయిన రామలక్ష్మి, ధూళిపాళ్ల లక్ష్మణరావు, వేగినేటి గోపాలకృష్ణ, మన్నె శ్రీనివాసరావు, పొన్నం బాలాజీ, కానూరి కిషోర్, గింజుపల్లి వెంకటరావు, జిల్లేపల్లి సుధీర్ బాబు, నల్లమోలు శివరామకృష్ణ ప్రసాద్, గుమ్మ వెంకటేష్, చిలుకూరి శిరీష, షేక్ అక్బర్, ఇస్లావతు శ్రీను నాయక్, షేక్ మోసిన్, సయ్యద్ అన్వర్, లాహోరి కుసుమలత, కౌన్సిలర్లు గొట్టే నాగరాజు, సంగేపు బుజ్జిబాబు, వేదలాపురి అలేఖ్య, మండల సమైక్య అధ్యక్షులు నాయిని రజిని, కర్ల కోటేశ్వరి, నాగమణి తదితరులు పాల్గొన్నారు. వివిధ హోదాల్లో ఉన్న కూటమి పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయాలను కొనియాడారు.



# ఏపీని ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా మార్చాలనేదే లక్ష్యం

**రెండేళ్ల సుపరిపాలనలో పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల పురోగతిపై విజయవాడ బెర్మ్ పార్క్ లో మీడియాకు వివరాలు వెల్లడించిన మంత్రి దుర్గేష్**

**దేశీయ పర్యాటకంలో 17 శాతం వృద్ధి.. 13వ స్థానానికి చేరిన ఆంధ్రప్రదేశ్**

**సాంస్కృతిక రంగానికి పూర్వవైభవం – 'ఆరెంజ్ ఎకానమీ'తో ఏపీ బ్రాండింగ్**

**2027లో గోదావరి, 2028లో కృష్ణా పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తాం.. జులైలో కర్టెన్ రైజర్ కార్యక్రమం ఉంటుందన్న మంత్రి దుర్గేష్**

పర్యాటక మంత్రి కందుల దుర్గేష్



విజయవాడ ప్రజా భూమి ప్రతినిధి

పర్యాటక రంగాన్ని రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రధాన చోదకశక్తిగా మార్చి భారీ ఎత్తున ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.విజయవాడ భవానీపురంలోని బెర్మ్ పార్క్ లో ఉన్న ధరణి కన్వెన్షన్ హాల్ లో ఈ మేరకు మంత్రి దుర్గేష్ రెండేళ్ల సుపరిపాలనలో పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల పురోగతిపై ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలిసి మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం, నూతన పర్యాటక పాలసీ 2024-29 విడుదల నుంచి 117 ప్రముఖ సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకొని దాదాపు రూ.20,000 కోట్ల భారీ పెట్టుబడుల ఆకర్షణ వరకు, జాతీయ స్థాయి అవార్డుల నుంచి ప్రపంచ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో అమలైతే 1,22, 637 మందికి ప్రత్యక్ష,పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న 4,390 హోటల్ గదులకు అదనంగా మరో 9,042 గదులు అందుబాటులోకి వచ్చేలా 50 కొత్త హోటళ్లకు అనుమతులు ఇచ్చామని తెలిపారు. అందులో భాగంగా నిర్మాణ దశలో ఉన్న 42 హోటళ్ల ద్వారా 48,168 ఉద్యోగాలు లభిస్తాయన్నారు. పీపీపీ విధానంలో పర్యాటకాభివృద్ధి చేస్తున్నామని, అధికారుల సమిష్టి కృషితో ఐదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల గదులు ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ లక్ష్యం నెరవేరితే దేశంలో టాప్-5 పర్యాటక రాష్ట్రాల్లో ఏపీ నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే 8 హోటల్స్ కు అనుమతులు మంజూరు చేశామన్నారు.2019-24 మధ్య పర్యాటక రంగం వెనుకబడిపోయినప్పటికీ, దానిని ప్రత్యేక రంగంగా భావించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితిని పూర్తిగా మార్చామన్నారు. గత రెండేళ్లలో దేశీయ పర్యాటకుల రాక 17 శాతం పెరిగి 37 కోట్ల ఫుట్‌ఫాల్ నమోదైందని, విదేశీ పర్యాటకుల సంఖ్య 2.62 లక్షలకు చేరిందని వెల్లడించారు. ఫలితంగా దేశంలో 16వ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం 13వ స్థానానికి చేరుకుందని తెలిపారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా విశాఖపట్నం, అరకు, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండి కోట, తిరుపతిని యాంకర్ హబ్‌లుగా అభివృద్ధి చేస్తున్నామని, 25 ప్రత్యేక పర్యాటక సర్క్యూట్ల రూపకల్పన జరుగుతోందని వెల్లడించారు. నాడు విశాఖ రుషికొండలో 58 గదులతో ఉన్న హరిత రిసార్ట్ ద్వారా పర్యాటక శాఖకు ఏటా 7.5 కోట్ల ఆదాయం వచ్చేదని, కానీ గత ప్రభుత్వం దాని స్థానంలో రుషికొండ ప్యాలెస్ నిర్మించడం వల్ల తీవ్రంగా నష్టపోయామన్నారు.ఇటీవలే కేబినెట్ సబ్ కమిటీ రుషి కొండను గతంలో మాదిరి రిసార్ట్ గా, ప్రజల సందర్శ నార్థం వినియోగించాలని ప్రాథమి కంగా నిర్ణయించిందన్నారు. ప్రస్తుతం హోటల్స్ అన్నీ ఆపరేషన్ లోకి వస్తే పర్యాటక శాఖకు మరింత ప్రాఫిట్ వస్తుందని,ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది ఉద్యోగాలు వస్తాయన్నారు. టూరిజం సెక్టార్ 12 శాతం జీడీపీ గ్రోత్ సాధించిందన్నారు. టూరిజం హోటల్స్ లో ఆక్యుపెన్సీ పెరిగిందన్నారు. బీచ్ ల్లో, పర్యాటక ప్రాంతాల్లో కనీస సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.పర్యాటకుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ ప్రత్యేక బీచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఏర్పాటు చేశామని మంత్రి దుర్గేష్ తెలిపారు. తీర ప్రాంతాల్లో భద్రతా ప్రమా ణాలు పెంచి పర్యాటకులకు మరింత రక్షణ కల్పిస్తున్నామని చెప్పారు. అలాగే రాష్ట్రవ్యా ప్తంగా 1,855 హోమ్ స్టేలను అనుసం ధానం చేస్తూ ప్రత్యేక హోమ్‌స్టే పోర్టల్‌ను సిద్ధం చేశామని వివరించారు. ఆధ్యాత్మిక పర్యా టకాన్ని ప్రోత్సహించే క్రమంలో రాష్ట్రంలోని 21 ప్రధాన ఆలయాల వద్ద టెంట్ సిటీల ఏర్పాటు ప్రతిపాదనను అమలు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. దేశంలో తొలిసారిగా టూరిజం ల్యాండ్ అలాట్ మెంట్ పాలసీ 2025ను ప్రవేశపెట్టి పారదర్శక పద్ధతిలో భూ కేటాయింపులు చేస్తున్నామన్నారు. ఇన్వెస్టర్లకు రాయితీలు కల్పించడంతో పాటు రాష్ట్రంలో క్యారవాన్ టూరిజం పాలసీ, హోమ్ స్టే, బెడ్ అండ్ బ్రేక్ ఫాస్ట్ తదితర అనుబంధ పాలసీలు ప్రవేశపెట్టి ఆకర్షిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి 8 పర్యాటక ప్రాజెక్టులకు రూ.428 కోట్ల నిధులు మంజూరయ్యాయని అన్నారు. వాటిలో స్వదేశీ దర్శన్ 2.0 క్రింద సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ. 97.52 కోట్లు,బొర్రా గుహలకు రూ. 29.87 కోట్లు,సాస్కి క్రింద అఖండ గోదావరి పునరుద్ధరణకు రూ. 94.44 కోట్లు, గండికోట అభివృద్ధికి రూ. 77.91 కోట్లు, ప్రసాద్ స్కీమ్ కింద అన్నవరం దేవస్థానానికి రూ. 25.32 కోట్లు, సింహాచ లంకు రూ. 54.04 కోట్లు, అదే విధంగా సీబీడీడీ క్రింద అహోబిలం స్పిరిచువల్ ఒడిస్సీకి రూ. 24.96 కోట్లు, నాగార్జున సాగర్ బౌద్ధ సర్క్యూట్‌కు రూ. 25 కోట్లు మంజూరు కాగా ఆయా ప్రాంతాల్లో పనులను 2026 జులైలో పూర్తి చేయడమే లక్ష్యంగా యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇటీవల కేరళలో జరిగిన జాతీయ సదస్సులో ఆంధ్రప్రదేశ్‌కు 'బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్' అవార్డు దక్కిందని తెలిపారు. అరకు వ్యాలీకి 'ఇన్‌స్టాగ్రామబుల్ ల్యాండ్‌స్కేప్' అవార్డు రావడం మరో గర్వకారణమన్నారు. టెంపుల్ టూరిజంతో పాటు ఎకో, బ్యాక్ వాటర్, బీచ్, కల్చరల్, అడ్వెంచర్, హెరిటేజ్, బుద్ధిస్ట్, కల్నరీ, క్రూయిజ్ తదితర టూరిజంలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రైవేట్ ఆపరేటర్ల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 70 ప్రాంతాలను కవర్ చేస్తూ సాహస పర్యాటక కార్యకలాపాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆల్ ఇండియా టూర్ ఆపరేటర్స్ అసోసియేషన్ అంతర్జాతీయ స్థాయి సమావేశాన్ని ఈ ఏడాది సెప్టెంబర్ 11, 12 తేదీల్లో విశాఖలో నిర్వహించనున్నారని, ఇప్పటికే వారితో ఎంఓయూ కుదుర్చుకున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. 2027లో గోదావరి, 2028లో కృష్ణా పుష్కరాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. గోదావరి పుష్కరాలకు ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైందని, జులైలో కర్టెన్ రైజర్ ప్రోగ్రాం నిర్వహిస్తామన్నారు. గోదావరి పుష్కరాలు భద్రతా పరంగా పకడ్బందీగా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం కూడా ఇందుకు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, టూరిజం ఇంచార్జ్ ఎండీ పద్మావతి, ఈడీ శేషగిరి రావు, శిల్పారామం సీఈవో స్వామినాయుడు, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ల మల్లిఖార్జున రావు, ఎఫ్ డీసీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### సాంస్కృతిక రంగానికి పూర్వ వైభవం

సాంస్కృతిక రంగానికి కూటమి ప్రభుత్వం పునర్వైభవం తీసుకొచ్చిందని మంత్రి పేర్కొన్నారు. రెండేళ్లలో రెండు విడతలుగా కళారత్న, ఉగాది పురస్కారాలు ప్రదానం చేశామని అందులో భాగంగా తొలి ఏడాది 86 మందికి కళారత్న, 116 మందికి ఉగాది పురస్కారాలు..రెండో ఏడాది 38 మందికి కళారత్న, 123 మందికి ఉగాది పురస్కారాలు ప్రదానం చేశామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.అల్లూరి సీతారామరాజు, గురజాడ అప్పారావు, ఘంటసాల, గుర్రం జాషువా, టంగుటూరి ప్రకాశం పంతులు, బళ్లారి రాఘవ తదితర తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుల జయంతులు, వర్ధంతులను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.బుద్ధ జయంతి, ఎన్టీఆర్ జయంతి, స్వాతంత్ర్య సమరయోధుడు మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించామన్నారు.గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవం రోజున ప్రముఖ భాషా కోవిదులు, కళాకారులకు ఘన సత్కారం చేశామన్నారు. కళాకారుల పెన్షన్ల పునరుద్ధరణ, కూచిపూడి నృత్య ఉపాధ్యాయుల పథకం పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.బోయి భీమన్న మరియు గుర్రం జాషువా జయంతులలో ప్రముఖులకు విశిష్ట పురస్కారాలు అందించామన్నారు. కొండపల్లి టాయ్స్ ఫెస్టివల్ తో పాటు పిఠాపురం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించామన్నారు. వియత్నాంలో బుద్ధుడి పవిత్ర అవశేషాల ప్రదర్శనలో కేంద్ర మంత్రి కిరణ్ రిజుజుతో కలిసి తాను భాగస్వామిని కావడం గౌరవంగా భావిస్తున్నానన్నారు.రాష్ట్ర పండుగగా కోనసీమ జగ్గన్నతోట ప్రభల తీర్థం ప్రకటించి అద్భుతంగా నిర్వహించామన్నారు. ఇటీవల 51 మంది కవులతో కృష్ణమ్మ అలలపై కదులుతున్న పడవలో కవి సమ్మేళనం చేయడం గొప్పగా అనిపించిందన్నారు. ప్రతి జిల్లాకు ఒక మ్యూజిక్ కాలేజ్ ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. తద్వారా యువతను మంచి మార్గంలో నడిపించాలని భావిస్తున్నామన్నారు. సాంస్కృతిక, పర్యాటక రంగాలను సమన్వయం చేస్తూ ఆరెంజ్ ఎకానమీ అభివృద్ధి చేస్తామన్నారు..తద్వారా రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ ను పెంచుతామన్నారు. 2027 జూన్ లో క్రియేటివ్ ఎకానమీపై ప్రత్యేక వర్క్ షాపు నిర్వహించాలని యోచిస్తున్నామని స్పష్టం చేశారు.

### త్వరలోనే నూతన ఫిల్మ్ పాలసీ.. ఏపీలో 100% షూటింగ్ జరుపుకుంటే భారీ సబ్సిడీ

సినిమా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, ఎఫ్ డీసీ కమిటీ నేతృత్వంలో కొత్త ఫిల్మ్ పాలసీ కి రూపకల్పన జరుగుతుందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. గతంలో ప్రకటించి ప్రదానం చేయని నంది అవార్డులతో పాటు 2025 సంవత్సరం నుంచి మళ్లీ నంది అవార్డులను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ ఏడాది నవంబర్-డిసెంబర్ నెలల్లో నంది నాటకోత్సవాలను తప్పనిసరిగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అలాగే టీవీ, థియేటర్ అవార్డులు కూడా అందిస్తామన్నారు. తెలుగు సినిమా పరిశ్రమకు అవసరమైన స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్ థియేటర్లు, రీరికార్డింగ్ థియేటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. సింగిల్ విండో విధానంలో భూములు కేటాయించి సినీ పరిశ్రమను ఆంధ్రప్రదేశ్‌లో విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రముఖ సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా ఏప్రిల్ 16న తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా నాటక రంగంలో అత్యుత్తమ సేవలు అందించిన వారికి పురస్కారాల ప్రదానం చేశామన్నారు. ఇప్పటికే 100 కోట్ల పైబడి బడ్జెట్ తో నిర్మించే చిత్రాలకు రిలీజ్ అయిన మొదటి 10 రోజుల పాటు టికెట్ రేట్ పెంచుకునే సౌకర్యం కల్పించామని, రాష్ట్రంలో ఫిల్మ్ షూటింగ్స్ కు ఉచితంగా అనుమతులు ఇవ్వడంతో పాటు లో బడ్జెట్ చిత్రాలకు ముందుకు వచ్చే వారికి రిజిస్ట్రేషన్ చేసి త్వరితగతిన ఫ్రీగా షూటింగ్ అనుమతులు ఇస్తున్నామని స్పష్టం చేశారు.

పదే పదే ప్రతి సిని మాకు టికెట్ పెంచుకు నేలా ప్రత్యేక జీవోలు ఇవ్వకుండా త్వరలోనే సమగ్ర జీవో ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో ఫిల్మ్ ఇన్ స్టిట్యూట్ ఏర్పాటుకు సన్నా హాలు చేస్తున్నామన్న మంత్రి దుర్గేష్ 100 శాతం ఏపీలో షూటింగ్ లు జరుపుకునే చిత్రాలను గుర్తించి సంవత్సరానికి 15 చిత్రాలకు 10 లక్షల చొప్పున నగదు సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో చిత్రాలను నిర్మిం చేందుకు అవసరమైన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామన్నారు.. ఇప్పటికే 9 యూనిట్స్ కు ఆమోదం తెలిపామని పేర్కొన్నారు. 24 క్రాఫ్ట్స్ లలో పనిచేసే ఆర్టిస్ట్ ల డేటా బ్యాంక్ సిద్ధం చేస్తున్నామని తద్వారా స్థానిక ప్రతిభకు పెద్దపీట వేస్తామన్నారు. పర్యాటకం, సంస్కృతి, సినిమా రంగాల సమన్వయంతో రాష్ట్రానికి ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్ తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పినట్లుగా "అన్ని ఇజాలు చూశాం.. ఇక మిగిలింది టూరిజమే" అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పర్యాటక పటంలో అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# రైతుల ఆదాయ పెంపునకు ఎఫ్‌పీఓల బలోపేతమే లక్ష్యం

## – జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పీఓలు) గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో, రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధ్యక్షతన ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో అగ్రికల్చర్ ప్రాసెస్డ్ ఫుడ్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఏపీఈడీఏ) కార్యకలాపాలు, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి అవకాశాలు, జాతీయ ఉద్యానవన బోర్డు (ఎన్‌హెచ్‌బీ) పథకాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్‌పీఓలు)పై జిల్లా స్థాయి పర్యవేక్షణ కమి టీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ రైతుల ఉత్పత్తులకు మెరు గైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, ఎగుమతుల ప్రోత్సా హం ద్వారా అధిక ఆదాయం సాధిం చేందుకు ఎఫ్‌పీఓలు కృషి చేయాలని సూచిం చారు. ఎఫ్‌పీఓల ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల అగ్రిగేషన్, నిల్వ, ప్రాసెసింగ్ కార్యకలాపాలను విస్తృతంగా చేపట్టేందుకు మల్టీ పర్పస్ ఫెసిలిటేషన్ సెంటర్ల (ఎంపీఎఫ్‌సీలు)ను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లా యం త్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. వ్యవసాయ యాంత్రీకరణను మరింత ప్రోత్సహించేందుకు అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఏఐఎఫ్) పథకం కింద అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలను ఎఫ్‌పీఓలు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. గిడ్డంగులు, అగ్రిగేషన్ సెంటర్లు, కోల్డ్ స్టోరేజ్‌లు, ప్రాసెసింగ్ యూనిట్లు వంటి మౌలిక వసతుల ఏర్పాటుకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రభుత్వ శాఖలు, ఆర్థిక సంస్థలు, ఎఫ్‌పీఓలు పరస్పర సమన్వయంతో పనిచేస్తే రైతులకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చని కలెక్టర్ తెలిపారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా జిల్లాలోని ఎఫ్‌పీఓలకు అవసరమైన మార్గదర్శకత్వం, సాంకేతిక సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు.సమావేశంలో ఏపీఈడిఏ అసిస్టెంట్ మేనేజర్ సుకేష్ రుగాడా పాల్గొని వ్యవసాయ, ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తుల ఎగుమతి అవకాశాలు, ఏపీఈడిఏ పాత్ర, ఎగుమతిదారుల నమోదు విధానం, సేంద్రీయ ఉత్పత్తుల ఎగుమతులు, విలువ ఆధారి త ఉత్పత్తుల తయారీ, ప్యాకేజింగ్ ప్రమాణాలు, ఏపీఈడిఏ ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయ పథకాల గురించి వివరించారు.

అదేవిధంగా జాతీయ ఉద్యానవన బోర్డు (ఎన్ బి హెచ్) డిప్యూ టీ డైరెక్టర్ ప్రదీప్ కొరిషెట్టర్ వాణిజ్య ఉద్యానవన అభివృద్ధి, పాలీహౌస్‌లు, నెట్ హౌస్‌లు, ప్యాక్ హౌస్‌లు, కోల్డ్ స్టోరేజీలు, మష్రూమ్ యూనిట్లు, నర్సరీల అభివృద్ధి, పంటల అనంతర నిర్వహ ణకు సంబంధించిన ఎన్ బి హెచ్ పథకాలు, సబ్సిడీ అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఉద్యాన శాఖ జిల్లా అధికారి జ్యోతి మాట్లాడుతూ జాతీయ ఉద్యానవన బోర్డు (ఎన్‌హెచ్‌బీ) ద్వారా అమలు చేస్తున్న పథకాల కింద వివిధ మౌలిక సదుపాయాల ఏర్పాటుకు 35 శాతం నుంచి 50 శాతం వరకు రాయితీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా రైతులు పండించిన మొత్తం ఉత్పత్తిలో 50 శాతం స్థానిక మార్కెట్‌లో విక్రయించేందుకు, 25 శాతం విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ (ప్రాసెసింగ్) కోసం వినియోగించేందుకు, మిగిలిన 25 శాతం ఎగుమతుల కోసం సిద్ధం చేసే విధంగా ప్రణాళిక రూపొందిస్తే అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి జ్యోతి రామణి, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి సుధారాణి, మత్స్యశాఖ అధికారి అయ్య నాగరాజా, ఎల్డియం రవీంద్రారెడ్డి, ఎడి మణిధర్, ఉద్యాన అధికారులు జె కీర్తి, ఎన్ రమేష్, సిహెచ్ చందు జోసఫ్, ఈ హరిచంద్, ఎన్ మానస, వివిధ ఎఫ్‌పీఓల డైరెక్టర్లు, సీఈవోలు తదితరులు పాల్గొన్నారు.






Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

# నిబంధనలకు విరుద్ధంగా నల్ల బంగారం కొల్లగొడుతున్నారు.

- భారీ వాహనాలతో మట్టి తరలింపు-రహదారులు ధ్వంసం.
- నేతల ప్రోత్సాహం అధికారులు ఉదాసీనత.
- రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు ఎక్కడ.
- పగలు రాత్రి తేడా లేకుండా ఏధేచ్ఛేయగా తోలకాలు.
- లౌడ్ స్పీకర్లుతో అధిక స్పీడుతో ప్రజల బెంబేలు
- కోట్ల రూపాయలతో నిర్మాణాలు మూడు నాళ్ళ ముచ్చటే.
- నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతోన్న మట్టి రవాణా.



**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు**

రామచంద్రపురం నియోజకవర్గంలో మట్టి మాఫియా ఆగడాలు మునుపెన్నడూ లేని విధంగా తారాస్థాయికి చేరుకున్నాయి .రాత్రి పగలు తేడా తెలియకుండా భారీ వాహనాలతో మట్టిని వివిధ ప్రాంతాలకు తరలించకపోవడంతో కోట్లాది రూపాయలు నిధులతో వెచ్చించిన నిర్మాణాలు చేపట్టిన రహదారులు సైతం పలు ప్రాంతాల్లో ధ్వంసమై ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలా విచ్చలవిడిగా మట్టిని రవాణాచేసేందుకు మట్టి మాఫియాకు అండగా నేతల ప్రోత్సాహం, అధికారులు ఉదాసీనతే ప్రధాన కారణమని నియోజకవర్గంలో ప్రజలు బాహాటంగానే చెప్పుకుంటున్నారు. ఇలా రాత్రి పగలు తేడా లేకుండా మట్టిని కొల్లగొడుతూ భారీ వాహనాలతో తరలించిపోతున్నప్పటికీ రెవిన్యూ ,మైనింగ్ అధికారులు ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడంతో అసలు ఆయా శాఖల అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భారీ వాహనాలు అదికలోడు, లౌడ్ స్పీకర్లతో పగలు రాత్రి అనే తేడా లేకుండా ఏధేచ్ఛేయగా తిరగడంతో గ్రామాల్లో ప్రజలు వీటి వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందని భయభ్రాంతులకు గురౌవుతున్నారు. అంతేకాకుండా కోట్లాది రూపాయలు నిధులతో వెచ్చించిన రహదారులు సైతం ఈ భారీ వాహనాలు విచ్చలవిడిగా తిరగడంతో రహదారులు సైతం ధ్వంసం అయిపోతున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు సైతం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఇలా విచ్చలవిడిగా కొనసాగుతున్న మట్టి రవాణాతో పలు సందర్భాల్లో ప్రమాదాలు సైతం చోటుని పలువురు మృత్యువాత పడుతున్నప్పటికీ ఈ మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేసే అధికారులు కానీ, నేతలు కానీ ముందుకు రాకపోవడంతో నియోజకవర్గంలో ప్రజలు బాహాటంగానే చెప్పుకుంటున్నారు. ముఖ్యంగా కాజులూరు మండలం జగన్నాథగిరి నుండి పెనుమళ్ళవెళ్ళే రహదారి ఈసారీ వాహనాల తాకిడికి తోట త్రిమూర్తులు వారిది వద్ద పూర్తిగా ధ్వంసమై వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందికరంగా తయారైంది . ఇక్కడ రహదారి ధ్వంసం మైన కారణం, బ్రిడ్జి ఎత్తు ప్రదేశం కావడంతో వాహనదారులు ధైర్యంగా వెళ్లలేకపోతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్యవటం, బందనపూడి శలపాక,చేదువాడ,కాజులూరు,శీల, తిప్పరాజు పాలెం,దుగ్గుదుర్రు,కుయ్యేరు, పల్లి పాలెం, కోలంక, తర్లంపూడి మామిడా వెళ్లే తదితరులు రహదారుల్లో మట్టి తోల కాలు విపరీతంగా తహతోలడంతో రహదారులు చింద్రమౌతున్నాయి. అలాగే రామచంద్రపురం మండలంలో వెల్ల, చోడవరం, తాటిపల్లి, ఆదివారపుపేటద్రాక్షారామం వేగాయమ్మపేట, తదితర ప్రాంతాల్లో విచ్చలవిడిగా నిత్యం నియోజకవర్గ వ్యాప్తంగా వందలాది వాహనాలు ఈ మట్టిని వివిధ ప్రాంతాలకు తరలించకుపోతున్నాయి. ముఖ్యంగా ఇటుక బట్టీలకు భారీ వాహనాల లారీలతో అధికలోడు వేసుకుని వెళ్లడంతో రహదారుల ధ్వంసమై ప్రయాణికులకు ఇబ్బందికరంగా తయారవుతున్నాయి.ఇంత జరుగుతున్న అధికారులు ప్రేక్షక పాత్ర వహించటం పట్ల నియోజవర్గ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## అంగన్వాడి బడి పిలుస్తుంది ర్యాలీ నిర్వహించిన సిడిపిఓ.



**ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం**

మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మండల కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపిఒ అధికారిని వి మల్లికా ఆధ్వర్యంలో అంగన్వాడీ పిలుస్తోంది 2026 అనే కార్యక్రమం 01-06-2026 నుండి 20-06-2026 వరకు ప్రతి అంగన్వాడి కేంద్రములలో జరుగుచున్నది. ఈ కార్యక్రమంలో భాగంగాఈరోజు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మండల కేంద్రంలో అంగన్వాడీ పిలుస్తోంది 2026 అనే కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ 1:-3ం వయస్సు గల బాల బాలికలకు ప్రీ ప్రైమరీ 2:-4ం వయస్సు గల బాల బాలికలకు.ప్రతిరోజు రాష్ట్రవ్యాప్తంగా మహిళ శిశు సంక్షేమ శాఖ ద్వారా ఆదర్శల కరికులం ద్వారా విద్యావిధానాలు అమలు.ఎప్పటికప్పుడు పిల్లల సర్వతో ముఖాభివృద్ధి అంచనా వేసి తల్లిదండ్రులకు తెలియజేయడం. దివ్యాంగ పిల్లలకు కూడా అంగనవాడి కేంద్రంలో కేంద్రాలలో విద్యా బోధన మొదలగు అంశాలపై అవగాహన కల్పించడం అయినది. అనంతరం ర్యాలీ నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఏ. నయోమి రాణి,ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ కె. పవన్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

# కార్పోరేట్,ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

- పీ.డీ.ఎస్.యూ, తల్లిదండ్రులు ఆధ్వర్యంలో ధర్నా .
- నిబంధనలు పాటించని విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- గుర్తింపు లేకుండా నడుస్తున్న విద్యా సంస్థలను వెంటనే సీజ్ చేయాలి.
- ఎంఇఓ శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేత.



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.**

కార్పొరేటు,ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడి అరికట్టాలని పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ పేర్కొన్నారు . ఈ మేరకు శుక్రవారం రామచంద్రపురం రామచంద్రపురం ఎంఈఓ కార్యాలయం వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు పిడిఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల్లో అధిక పేజీలు వసూలుపై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దు మాట్లాడుతూ నియోజకవర్గంలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై ఫీజుల భారం మోపుతున్నాయని ఆరోపించారు. ఎల్ కేజీ నుండి పదవ తరగతి వరకు లక్షల రూపాయల ఫీజులు వసూలు చేయడమే కాకుండా, మార్కెట్‌లో రూ.1000 విలువ చేసే పుస్తకాలను రూ.10,000 వరకు విక్రయిస్తున్నారని విమర్శించారు. యూనిఫాంలు, బస్సు ఫీజులు, ప్రత్యేక రుసుములు, ఇతర ఛార్జీల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తూ తల్లిదండ్రులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. విద్యా వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతున్న కూటమి ప్రభుత్వం నోరెత్తడం లేదని అన్నారు.అడ్మిషన్స్ ,హాస్టల్స్, కోచింగ్ పేరుతో లక్షలాది రూపాయలు తల్లిదండ్రుల చెమటని, రక్తాన్ని విద్యాసంస్థలు జుర్రుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యితర కార్యక్రమాల పేరుతో విద్యను వ్యాపారంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా హక్కు చట్టం ను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అనేక ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని పేర్కొన్నారు.ప్రభుత్వ నిబంధనలు పాటించని విద్యా సంస్థలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పీ.డీ.ఎస్.యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.అనంతరం మండల విద్యాశాఖ అధికారి ఎం. శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు. సమస్యలను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకరం, ఉమ్మడి జిల్లా ఐ.ఎఫ్.టీ.యూ నాయకులు చింతా రాజారెడ్డి, తల్లిదండ్రులు బుజ్జి, శివ, రవి, ఉదయ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి

### -కుసంపూడి రామకృష్ణంరాజు

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**



విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తాడిపూడి గ్రామానికి చెందిన మండల నాయకులు కుసంపూడి రామకృష్ణంరాజు (బాబు) పిలుపునిచ్చారు. ఆత్రేయపురం మండలంలోని తాడిపూడి మెయిన్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవా రం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సుమారు రూ.12 వేల విలువైన నోటు పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి, ఇతర విద్యా సామగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధా నోపాధ్యాయులు ఎస్.వి.వి.ఎన్.ఎస్. ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కుసం పూడి రామకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను వివరించారు. విద్యార్థులు విద్యతో పాటు విలువలను అలవర్చుకుని ఉన్న త లక్ష్యాలను సాధించాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి పి.వి. ప్రసాదరావు మా ట్లాడుతూ రామకృష్ణంరాజు చేస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. విద్యాభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు వి. రామకృష్ణారెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పచ్చదనమే లక్ష్యంగా

# ‘నెట్ జీరో హెల్త్ క్యాంపస్’ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్



**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ**

పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తూ, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “నెట్ జీరో హెల్త్ క్యాంపస్” ప్రాజెక్టును జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో జేసి అపూర్వ భరత్.. నెట్ జీరో హెల్త్ క్యాంపస్” ప్రాజెక్టు అమలుపై సాంఘిక సంక్షేమం, డ్వామ ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కల పెంపకం కీలకమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన “మొక్కల పెంపకం” కార్యక్రమాన్ని తక్షణమే అన్ని సంక్షేమ వసతి గృహాల్లో ప్రారంభించాలన్నారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య, విద్యా సంస్థల ప్రాంగణాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. ఇందుక వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జేసీ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యానికి అనుగుణంగా నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని, అధికారులందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ శ్రీమతి ఎం.ఎస్.శోభారాణి, డ్వామా పీడీ ఎస్. మధుసుధన్, గురుకుల పాఠశాల జిల్లా సమన్వయ కర్త రాజకుమారి, వివిధ విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లు, సంబంధిత శాఖల ప్రతినిధులు మరియు ఫారెస్ట్ బై హెల్త్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురంలో ఘనంగా కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవ సభకు

# ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా ఇంచార్జి మంత్రి కింజరాపు అచ్చెన్న నాయుడు



**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి సంక్షేమం నినాదంతో ప్రజాపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో పూర్తి సంతృప్తి ఉందని జిల్లా ఇన్చార్జి మరియు వ్యవసాయ సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు మత్స్య శాఖల మంత్రి అచ్చెన్న నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక కాపు కళ్యాణ మండపం నందు రెండేళ్ల నమ్మకం సంక్షేమం అభివృద్ధి నినాదంతో జిల్లాస్థాయి విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. ఇన్చార్జి మంత్రి ప్రసంగిస్తూ మహిళల హక్కుల రక్షణ పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. కూటమి ప్రభుత్వ అధికారం మన బాధ్యతను పెంచిందని రెండేళ్ల నమ్మకాన్ని రాబోయే మూడేళ్లలో సర్వతోముఖాభివృద్ధిగా మారుదామని ప్రజల మన్ననలే మనకు శ్రీరామరక్షని ప్రజా మద్దతును మరింత కూడగట్టి కూటమిని బలోపేతం చేద్దామన్నారు. ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారంగావించాలన్నారు.కూట మి నాయకత్వంతో పారదర్శక పాలనకు రెండేళ్లు నిండాయన్నారు. కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ విజయోత్సవ సభ ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జరుగుతున్న విజయోత్సవాల్లో భాగంగా అమలాపురంలో నిర్వహించుకోవడం జరిగిందన్నారు. కూటమి లోని ప్రభుత్వ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, ఎంపీలకు, ఎమ్మెల్సీలకు ఆహోరాత్రులు శ్రమించిన కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. దేశంలోనే అత్యంత సమర్ధవంత మైన, దార్శనిక నేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనా దక్షత, పేదవాడి కళ్లల్లో ఆనందం చూడాలని, కూటమి ఏర్పాటుకు వెన్నెముకగా నిలిచిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్యాగం, రాష్ట్ర సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ అశీస్సులతో రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ప్రజా జీవితాల్లో వెలుగులు నింపుతోందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు, దీపం-2 పథకం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి విప్లవాత్మక కార్యక్రమాలతో మహిళల ముఖాల్లో చిరు నవ్వులు చూశామని, సూపర్ సిక్స్ పేరిట ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం సజావుగా అమలు చేయడంతో ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి సంతృప్తి ఉందన్నారు. గోదావరి డెల్టా ఆధునికరణకు ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారని త్వరలో ఆ యొక్క పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఏ రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో24 మాసాలలో 24 లక్షల కోట్లు సంక్షేమానికి వెచ్చించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఆక్వారంగానికి కూడా కేవలం రూపాయి 50 పైసలకే రాయితీపై విద్యుత్ సరఫరా అందించిన ఘనత తమ ప్రభుత్వానికి చెందుతుందన్నారు. మహిళల హక్కులను కాపాడటం కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. కూటమి విజయం వెనుక ఉన్నది కార్యకర్తల చెమట బిందువులని వారి శ్రమకు దక్కిన గౌరవమే ఈ రెండేళ్ల పండగని పేర్కొంటూ కూటమి ప్రభుత్వం సాధించిన రెండేళ్ల ప్రగతిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో వృద్ధులు, వితంతువులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాల్సి ఉందని, పేదలకు ఇళ్ల నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపడతామని తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో సాగు తున్న ఈ సహేతుకమైన పాలనకు ప్రజల మద్దతు మరింత కూడగట్టాలని దిశానిర్దేశం చేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు డీఎస్సీ ద్వారా 16,364 పోస్టులు పారదర్శకంగా నింపడం జరిగిందన్నారు.అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకు వెళుతున్నామని స్పష్టం చేశారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ ప్రసంగిస్తూ రాబోయే మూడేళ్ల కాలంలో రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపు నడిపించేందుకు అందరూ ఐక్యంగా పనిచేసి, కూటమి ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ నాయకత్వంలో అంతర్జాతీయంగా దేశ ప్రతిష్ఠ మరింత పతాక స్థాయికి చేరిందన్నారు. అధికారం మన బాధ్యతను పెంచిందన్నారు. రెండేళ్ల నమ్మకాన్ని రాబోయే మూడేళ్లలో జిల్లాను సువర్ణ జిల్లాగా మారుద్దామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా సుస్థిర స్థానం సాధిస్తోందన్నారు. ప్రజా మద్దతును మరింత కూడగట్టి కూటమిని బలోపేతం చేద్దామని సభాముఖంగా నాయకులకు, కూటమి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు కుటుంబాల భద్రత విషయంలో కూటమి ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు ప్రసంగిస్తూ రైతుల ఆర్థిక భద్రత కోసం అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.

ఈ పథకం ద్వారా ప్రతీ అర్హత కలిగిన రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందుతోందన్నారు. మత్స్యకార సేవలో భాగంగా రూ 20 వేలు వేట విరామ సమయంలో భృతిగా అందిస్తున్నామన్నారు. సభకు అధ్యక్షత వహించిన స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు ప్రసంగిస్తూ చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుస్తోందన్నారు. బకాయిలను కూటమి ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలవడంతో పాటుగా. రైతు శ్రమ దోపిడీకి గురికాకూడదన్న ఉద్దేశంతో ధరల స్థిరీకరణ నిధి ద్వారా అదనపు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సాగుకు అవసరమైన ఎరువుల కొరత లేకుండా చూడటంతో పాటు, రైతులు మోసపోకుండా ఉండేందు కు ప్రత్యేక యాప్ ప్రవేశపె ట్టామన్నారు. గత కొద్ది రోజుల్లోనే లక్షల సంఖ్యలో ఎరువుల బస్తాలను రైతులకు సకాలంలో అందజేశామన్నారు. అన్నదాత కష్టానికి విలువ ఇచ్చేలా తమ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. అంతకుముందు విజయోత్సవ సభా ప్రాంగణానికి విచ్చేసిన ఇంచార్జ్ మంత్రివర్యులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కూటమి పాలనను వివరిస్తూ ఏర్పాటుచేసిన వివిధ ప్రభుత్వ శాఖల స్టాళ్లను సందర్శించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పరిధిలో శ్రీనిధి, బ్యాంకు లింకేజీ, ఉన్నతి స్కీముల కింద రూ. 5,301.4 కోట్ల రూపాయల చెక్కును మంత్రివర్యులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోశీ నైదియాదేవి, శాసనసభ్యులు దేవ వరప్రసాద్, గిడ్డి సత్యనారాయణ, బండారు సత్యానందరావు కూటమి నాయకులు ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పీజీఆర్ఎస్‌కు 23 అర్జీలు

ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ



ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం నిమిత్తం శుక్రవారం సాయంత్రం కాకినాడ కలెక్టరేట్ ప్రజావాణి హాలులో ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ రెవెన్యూ అధికారి, ఈసీ కార్పొరేషన్ ఈడి ఏ శ్రీనివాసరావు.. జీజీచ్ పరిపాన అధికారి ఎన్. శ్రీధర్ తో కలిసి ఉద్యోగుల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో ఉద్యో గులకు సంబంధించిన వివిధ సమస్యలపై 23 అర్జీలు అందాయని ఇన్చార్జ్ డీఆర్వో తెలిపారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ఉద్యోగుల సమస్యల పరిష్కార నిమిత్తం ప్రతినెల 3వ శుక్రవారం ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు మీ ఫోన్‌లోనే ఎరువుల బుకింగ్ .. ఇక లైన్లలో నిలబడే పని లేదు..

–జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్




ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

ఎరువులు పంపిణీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన 'నేషనల్ ఫార్మర్ ఫెర్టిలైజర్' యాప్ వినియోగంపై జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రత్తిపాడు మండలం, ఏలూరు రైతు సేవా కేంద్రాన్ని జేసి.. రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక రైతులతో సమావేశమై ఎరువులు కొనుగోలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నేషనల్ ఫార్మర్ ఫెర్టిలైజర్'యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు మీ ఫోన్‌లోనే ఒక్క క్లిక్‌తో ఎరువులు పొందే సరికొత్త విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. రైతు సోదరులు ఎవరో ఇకనుంచి ఎరువుల కోసం లైన్లలో నిలబడే పని లేదని ఆయన వివరించారు. రైతులు ఎరువుల కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఇకపై ఎరువుల కోసం తిరగాల్సిన పనిలేదు. యాప్‌లో బుక్ చేసుకుని, మీకు వచ్చిన క్యూఆర్ కోడ్ చూపించి నచ్చిన డీలర్ లేదా ఆర్ఎస్కె వద్ద ఎరువులు తీసుకోవచ్చని అని జేసి తెలిపారు. ఈ విధానం వల్ల రైతులకు సమయం ఆదా కావడమే కాకుండా, ఎరువులు ఎప్పుడు, ఎక్కడ అందుబాటులో ఉన్నాయో కూడా తెలుసుకోవచ్చని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు తహసీల్దార్ సూర్యప్రభ, ఎడీఏ శ్రీనివాస్ ప్రతిపాడు మండల వ్యవసాయ అధికారి జోక అమృత, మండల విస్తీర్ణ అధికారి అర్జున్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో విజయవాడ జయప్రదం చేయండి.



ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం

మండలంలోని రైతాంగ సమస్యలపై ఈనెల 30న విజయవాడ ధర్నా చౌక్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి రైతు సోదరులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కందుకూరి స్వర్ణ సిపిఐ డివిజన్ కార్యదర్శి గుజ్జ మోహన్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం కూనవరంలోని పార్టీ కార్యాలయంలో డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము అధ్యక్షతన జరిగిన డివిజన్ కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడారు. గత రెండేళ్లుగా రాష్ట్రంలో రైతాంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని ఎన్నికల ముందు కూటమినేతలు గుప్పించిన రంగురంగుల హామీలు వాగ్దానాలు గద్దెనెక్కిన తర్వాత అటకెక్కాయని విమర్శించారు. పంటలకు కనీస మద్దతు ధర తగ్గడం లేదు, సిండికేట్ మార్కెట్ మాయాజాలంలో చిక్కుకొని రైతులు నష్టపోతున్నారని అప్పుల ఊబిలో కూరుకుపోయి అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఇక కౌలు రైతుల పరిస్థితి అయితే వర్ణనాతీతం వారికి ఏ ఒక్క బ్యాంకు వ్యవసాయ రుణాలు గాని,ఉద్యాన పథకాలు గాని అందడం లేదని అన్నారు. పాలకుల కళ్ళు తెరిపించడానికి రైతుల హక్కులు సాధించుకోవడానికి ఈ నెల 30వ తేదీన విజయవాడలో జరిగే నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ కార్యదర్శి ఎస్.కె రంజాన్, కూనవరం మండల కార్యదర్శి లంబు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు జుట్టుక సూర్యచంద్రరావు, బుడిపిటి వెంకటేశ్వర్లు, వల్లభనేని సత్యనారాయణ, వరదా బ్రహ్మం, ఎడ్ల గణేష్,పుట్టి కృష్ణార్జునరావ్, కామేశ్వరరావు, ఎటపాక మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు, గన్నవరం ఎంపీటీసీ కంటే రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నాట్య మండలి జిల్లా ప్లినరినీ జయప్రదం చేయండి..

ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం




మండలంలోని జెట్టి మారయ్య అధ్యక్షతన ప్రజానాట్యమండలి మండల కమిటీ మండలంలోని కూటూరు గ్రామంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్య దర్శి ఐ.వి. ముఖ్య అతిథిగా పాల్గొని, కళాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈనెల 26వ తేదీన మండలంలో జరిగే జిల్లా స్థాయి ప్లీనరీ సమావేశానికి కళాకారులంతా హాజరు అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల యువత జీవితాలు నాశనం అవుతున్నాయని వీటికి వ్యతిరేకంగా ప్రజానాట్యమండలి నిరంతరం పోరాటాలు చేస్తుందని, కళారూపాలు ప్రదర్శిస్తుందని ఆయన అన్నారు. ప్రజా కళాకారులు సామాజిక చైతన్యానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి కారం కన్నారావు,ప్రజానాట్యమండలి నాయకులు వినోద్,జంపన్న ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు పద్దం రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యులు సతీష్ బాబుని కలిసిన

## బందనపూడి మాజి సర్పంచ్ తిరుమల వేణి

### మెమెంటో అందజేసి అభినందనలు

ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు





రాజ్యసభ సభ్యుడిగా రెండవసారి ఎన్నికైన సానా సతీష్ బాబుని బందనపూడి మాజీ సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి మెమొంటో అందజేసి అభినందనలు తెలియజేశారు. దీంతో తొలుత తిరుమలవేణి రాకను గమనించిన రాజ్యసభ సభ్యులు సతీష్ బాబు సాదరంగా ఆహ్వానించి ఆమెతో కొంతసేపు ముచ్చటించారు. సతీష్ బాబుకి తన తనయుడు డిఎన్ఎఫ్ అధినేత దేగల నాగేంద్రకు గతం నుండి పరిచయం ఉన్న విషయం తెలిసిందే. దీంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన గత రెండేళ్ల కాలంలో నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నడూ లేని స్థాయిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాయని ఈసంధర్బంగా తిరుమలవేణి ఈసంధర్బంగా పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూడా ప్రభుత్వం ముందుకు సాగుతూ అన్ని రంగాల్లో విశేష ప్రగతి సాధిస్తోందని అన్నారు. అలాగే రాబోయే రోజుల్లో సమన్వయం, అంకితభావంతో పనిచేస్తూ కాకినాడ జిల్లాను మరిన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ముందడుగు వేయాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సానా సతీష్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలియజేశారు.

## గుబ్బల మంగమ్మ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం



మండలంలోని కామవరం అటవీ ప్రాంతంలోని గుబ్బల మంగమ్మ అమ్మవారిని శుక్రవారం రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి, కమీషన్ సభ్యులు సందర్శించారు. ముందుగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలు మధ్య ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం వేద ఆశీర్వచనం, అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ముందుగా గిరిజన ప్రజలు, గిరిజన మహిళలు నృత్యాలతో ఎస్టీ కమిషన్ చైర్మన్ కి, సభ్యులకు గిరిజన సంప్రదాయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి మాట్లాడుతూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గుబ్బల మంగమ్మ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని, గిరిజనుల అభ్యున్నతి, రాష్ట్రసమగ్ర అభివృద్ధి కోసం అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాధాన్యం గురించి ఆలయ నిర్వాహకులు తెలియజేయటం ఎంతో సంతృప్తి కలిగిందన్నారు. దేవస్థాన అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యులు కాకి లక్ష్మి, గొర్లె సునీత, ఐటిడిఏ పీవో కె.రాములు నాయక్, ఆలయ అధికారులు, వివిధ శాఖలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం




ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఆగిరిపల్లిలోని ఎం.వి.ఆర్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జూలై 1వ తేదీన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు శిబిర నిర్వాహకుడు ఎం. శ్రీనివాస్ తెలిపారు. హైదరాబాద్‌లోని బసవ తారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి వైద్యుల బృందం శిబిరంలో పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. శిబిరంలో క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ప్రాథమిక నిర్ధారణ పరీక్షలు నిర్వహించబడతాయని, వ్యాధి నిర్ధారణ అయిన అర్హులైన రోగులకు ఉచిత చికిత్స పొందేందుకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శిబిరానికి హాజరుకావాలని కోరారు. శిబిరానికి సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9393766555 నంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

## ఏలూరులో ఘనంగా ప్రారంభమైన ఆంధ్ర మిలటరీ హోటల్

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు



నగరంలోని ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద, డీసీఎంఎస్ కళ్యాణ మండపం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆంధ్ర మిలటరీ హోటల్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హోటల్ అధినేత రఘురాం, టీం సభ్యులు, పలువురు ఆహ్వానితులు, వ్యాపారవేత్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకులు వినయ్ సూరి రెడ్డి,చెరుకూరి సునీల్ కుమార్ మాట్లాడుతూ, ఏలూరు ప్రజలకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో ఆంధ్ర మిలటరీ హోటల్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్యంగా సంప్రదాయ ఆంధ్ర వంటకాలతో పాటు ప్రత్యేక రుచులతో కూడిన వెజ్, నాన్‌వెజ్ వంటకాలను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఫ్యామిలీల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ధాబా వాతావరణంలో సేవలు అందించనున్నట్లు తెలిపారు. అన్ని రకాల బిర్యానీలు, చికెన్, మటన్, చేపల వంటకాలు, వెజిటేరియన్ స్పెషల్స్‌తో పాటు వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా విభిన్న రకాల ఆహార పదార్థాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా హోటల్‌ను సందర్శించిన అతిథులు, స్థానికులు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఏలూరు ప్రజలకు కొత్త రుచులను పరిచయం చేసే ఈ హోటల్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ నూతన హోటల్ ప్రారంభంతో ఫుడ్ లవర్స్‌కు మరో మంచి ఆహార కేంద్రం అందుబాటులోకి వచ్చినట్లైంది.

## గ్యాస్ వంటనూనెల సురక్షిత వినియోగంపై అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు



భారతీయ జనతా పార్టీ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు ఇలపకుర్తి కుసుమ కుమారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టిన తక్కువ నూనె మెరుగైన ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు మహిళలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. గ్యాస్ సిలిండర్ల సురక్షిత వినియోగం వంటనూనెల ఆరోగ్యకరమైన వాడకంపై ఈ సందర్భంగా మహిళలకు నిపుణులు ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి సీనియర్ నాయకురాలు శరణాల మాలతీరాణి,బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కానూరి మాధవి, నూజివీడు మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంపటి అరుణలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంటగదిలో మహిళలు తీసుకునే చిన్న చిన్న జాగ్రత్తలు, కుటుంబ ఆరోగ్యంతో పాటు దేశ ఆర్థిక భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు గ్యాస్ సిలిండర్లను సురక్షితంగా ఎలా వాడుకోవాలి వంట సమయంలో గ్యాస్ వృధా కాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు వంట నూనెలు గ్యాస్ వాడకాన్ని తగ్గించి ఆవిరి మీద ఉడికించడం వంటి ఆరోగ్యకరమైన పద్ధతుల్లో రుచికరమైన వంటలు ఎలా తయారు చేయాలో అవగాహన కల్పించారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన కరెంటు కుక్కర్లను ఉపయోగించుకుని వంటలు వండుకోవాలని తద్వారా గ్యాస్ ఆదా అవుతుంది అని మహిళలకు సూచించారు వంటగది నిర్వహణ ద్వారానే మహిళలు కుటుంబ రక్షణతో పాటు దేశ ప్రగతిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అడపా శోభారాణి బిజెపి జిల్లా వైస్ ప్రెసిడెంట్పివరాజు వసుంధర దేవి బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఓగిరెడ్డి జ్యోతిర్మయి ఉపాధ్యక్షులు పద్మావతి సెక్రటరీ శ్రీదేవి, టీడీపీ మహిళా అధ్యక్షురాలు కొంపల్లి కృష్ణకుమారి, జనసేన నాయకురాలు ఉమామహేశ్వరీ బిజెపి నాయకులు వై. ఎస్. దొరై,మల్లెపూడి రాజశేఖర్, బోను అప్పారావు,మాటూరి రవికాంత్, గోగినేని అప్పారావు నూజివీడు రూరల్, అగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి మండలాల అధ్యక్షులు నక్కా నాగ శివ, సంగా రంగారావు, చార్లెస్, ఓబిళ్లనేని రాజా,మానూరు ప్రసాద్,కుంపటిరంగారావు,జగదీష్, సూర్య ప్రకాష్, మహిళా నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే వివరాల ధృవీకరణకు గ్రామసభలు

ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



సమగ్ర కుటుంబ సర్వేలో నమోదైన వివరాలను ప్రజలు క్షుణ్ణంగా పరిశీలించి, ఏవైనా తప్పులు లేదా మార్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని మండల అభివృద్ధి అధికారి అబ్దుల్ సలాం సూచించారు. సర్వే వివరాలు ఖచ్చితంగా ఉండటం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరుతాయని ఆయన తెలిపారు. ఆగిరిపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా చిన్న ఆగిరిపల్లి గ్రామంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే గ్రామ సభకు ఆయన హాజరై సర్వేలో నమోదైన వివరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామసభలో ప్రజలు తమ వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు సూచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామస్థాయి సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్రిమినల్ కేసుల నేపథ్యంలో గ్రామ కార్యదర్శి తొలగింపు

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో గతంలో గ్రామ కార్యదర్శిగా పనిచేసిన వెంకన్నబాబుకు పలు క్రిమినల్ కేసుల నేపథ్యంలో విధుల నుంచి తొలగించినట్లు ఎంపీడీవో అబ్దుల్ సలాం తెలిపారు. జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. వెంకన్నబాబు స్థానంలో గోపాలకృష్ణను ఇన్‌చార్జి గ్రామ కార్యదర్శిగా నియమించినట్లు ఆయన వెల్లడించారు.

## ఆర్జీయూకేటీ ప్రవేశాలకు ప్రారంభమైన కౌన్సిలింగ్

ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు



2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి నూజివీడు క్యాంపస్ లో ప్రవేశాల ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. మొదటి రోజు ప్రవేశాల నిమిత్తం 500 మందికి కాల్ లెటర్లు పంపించగా 444 మంది రిపోర్టు చేశారు. శాక్ ఆడిటోరియంలో ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి ఈ ప్రక్రియ మొదలయ్యింది అర్హులైన అభ్యర్థుల ధ్రువ పత్రాలను పరిశీలించే నిమిత్తం 30 కౌంటర్లను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ హైస్కూల్లో చదివి అత్యధిక మార్కులు పొంది ఆర్జీయూకేటీ నూజివీడులో సీటు సంపాదించిన దివ్య తేజశ్రీ, కార్తిక, యశ్విత, హర్షిణి సత్య దుర్గ, హర్షిణి, సాద్విక, భాను క్రాంతి, షీమా, దేవిప్రియ, అపర్ణ, షిఫా జువేరియా అనే విద్యార్థినులకు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మద్దాలి లక్ష్మీనారాయణరావు చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ మరియు ప్రవేశాల కన్వీనర్ ఆచార్య సంద్రా అమరేంద్ర కుమార్, ఆర్జీయూకేటీ ప్రవేశాల చైర్మన్ మరియు నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య గోపాలరాజు, పరిపాలనాధికారి డా. లక్ష్మణరావు అకడమిక్ డీన్ డా. చిరంజీవి, ఫైనాన్స్ ఆఫీసర్ డా. శ్రీనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య గోపాలరాజు మాట్లాడుతూ "ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడానికి ఎంతో కష్టపడ్డారని అయితే ఇక్కడి చేరిన తర్వాత కూడా అదే కష్టాన్ని కొనసాగించి ఉత్తీర్ణత సాధించి మంచి ఉద్యోగంతో బయటికి వెళ్లాలని" అన్నారు. అనంతరం ఆర్జీయూకేటీ ప్రవేశాల కన్వీనర్ మరియు రిజిస్ట్రార్ ఆచార్య సంద్ర అమరేంద్ర కుమార్ మాట్లాడుతూ "ఈ సంవత్సరం 80 శాతం మంది విద్యార్థులు నూజివీడు క్యాంపస్'ని ఎంపిక చేసుకున్నారని, తల్లిదండ్రులు కూడా పిల్లలను నిరంతరం పర్యవేక్షించాలని, వారికి అవసరమైన గైడెన్స్ అందించాలని, ఇండియాలోనే అమ్మాయిని ఎక్కువగా ఉన్న క్యాంపస్ ఆర్జీయూకేటీ అని చెప్పడం అతిశయోక్తి కాదని, విద్యార్థులు కష్టపడి చదివి ఇక్కడి నుంచి ఉద్యోగంతో బయటకు వెళ్లాలని, మంచి భవిష్యత్తును కలిగి ఉండాలని" పేర్కొన్నారు. అనంతరం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మద్దాలి లక్ష్మీనారాయణరావు మాట్లాడుతూ అధిక సంఖ్యలో సీటు పొందిన అమ్మాయిలను అభినందించారు పదవ తరగతిలో కష్టపడిన స్ఫూర్తిని ఎక్కడ కూడా కొనసాగించి ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఆర్జీయూకేటీ కల్పించే అవకాశాలను ఉపయోగించుకొని మంచి స్థాయిలో నిలబడాలని సూచించారు. భవిష్యత్తులో సాధించబోయే గొప్ప గొప్ప లక్ష్యాలకు ఇది మొదటి మెట్టని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ ప్రవేశాల ప్రక్రియలో వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.